Prajalakshyam Telugu Daily

# ప్రజాలక్ష్యం

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : గోలి సమ్మిరెడ్డి

సంపుటి: 16 | సంచిక: 315 | కరీంనగర్ | శనివారం 4 ఏప్రిల్ 2026 | పేజీలు: 12 | వెల: 2.00

## సాండ్ మాఫియా చేతుల్లోకి ఇసుక ఆదాయం

**- నిజాలు బయటపెట్టి లెక్కలు చెప్పాలి**

**- బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్,ఏప్రిల్ 3: తెలంగాణ రాష్ట్రంలో ఇసుక తవ్వకాల ఆదాయంపై కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేస్తున్న గణాంకాలు పూర్తిగా తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయని బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో ఇసుక తవ్వకాల ద్వారా వచ్చిన ఆదాయం కేవలం 11లో

## కల్తీ మామిడి పండ్లతో జాగ్రత్త

**- కార్బైడ్ మామిడి పల్లను గుర్తించండి: సజ్జన్నార్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 3 : మామిడిపండ్ల సీజన్ ప్రారంభం అయ్యింది. నగరంలో నోరూరించే పళ్లు కనిపిస్తున్నారు. ఇదే అదనుగా కొందరు వ్యక్తులు కల్తీ మామిడి విక్రయాలకు పాల్పడటం ఆందోళనకు గురిచేసే విషయం. మామిడి పండ్లను కాల్షియం కార్బైడ్ రసాయనాలతో కృత్రిమంగా పండించి విక్రయిస్తున్న వ్యాపారుల పట్ల జాగ్రత్త అవసరం. ఈ కల్తీ పండ్ల వల్ల ఆరోగ్య సమస్యలు రావడమే కాకుండా క్యాన్సర్ ముప్పు 11లో

### రెండో విడత రైతుభరోసాకు

# రంగం సిద్ధం

**- పంపిణీ కోసం సుమారు రూ. 2,650 కోట్లు అవసరం**

**- నిధులు సమకూర్చాలని సిఎం రేవంత్ ఆదేశం**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్,ఏప్రిల్3 : తెలంగాణ రాష్ట్రంలోని సాగునీటి అవసరాలు, పెట్టుబడి కోసం ఎదురు చూస్తున్న రైతులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఊరటనిచ్చే నిర్ణయం తీసుకుంది. యాసంగి సీజన్ పెట్టుబడి సాయం కింద అందించే 'రైతు భరోసా' రెండో విడత నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ముహూర్తం ఖరారైంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఒత్తిడిలో ఉన్నప్పటికీ, రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ అడుగు వేస్తోంది. రెండో విడత పంపిణీ కోసం సుమారు రూ. 2,650 కోట్ల భారీ మొత్తాన్ని సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించినట్లు సమాచారం. ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లు, రుణాల చెల్లింపులు పూర్తయిన వెంటనే.. ఈ నిధులను సేకరించే పనిలో యంత్రాంగం నిమగ్నమైంది. మొత్తం రూ. 9,000 కోట్ల 11లో



# కేరళంలో రేవంత్ అబద్ధాల ప్రచారం

**- ఆరు గ్యారెంటీలపై అబద్ధాలతో మోసం**

**- కెసిఆర్ లాగే అబద్ధాల ప్రచారం అందుకున్న రేవంత్**

**- ఇది క్షమించరాని మహాపరాథం...ప్రజలను మోసం చేసే యత్నం**

**- సిఎం రేవంత్ ప్రచారంపై మండిపడ్డ కిషన్ రెడ్డి**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్,ఏప్రిల్3 : కేరళంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాల ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించారని, ఇది తెలంగాణ ప్రజలను మోసం చేయడమేనని రేవంత్ పర్యటనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేరళం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రేవంత్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలు తెలంగాణలో పూర్తిగా విఫలమయ్యాయని.. ఒక్క పథకం కూడా సమర్ధవంతంగా అమలు కాలేదన్నారు. అమలు చేయని



11లో

### టెక్స్‌టైల్ రంగంలో


# తెలంగాణ అగ్రగామి



**- ఇక్కడ పెట్టుబడులు పెట్టేవారికి ప్రోత్సహిస్తాం**

**- చేనేత, ముత్యాలకు పెట్టింది పేరు తెలంగాణ**

**- ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో సిఎం రేవంత్**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 3 : తెలంగాణ రైజింగ్‌లో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఉత్తమ వస్త్రాల రూపకల్పనలో భారత్‌కు గొప్ప చరిత్ర ఉంది. అనేక రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా కొనసాగుతోంది. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే మా లక్ష్యం. పెట్టుబడిదారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలూ కల్పిస్తాం. టెక్స్‌టైల్స్ కేవలం పరిశ్రమే కాదు.. చేనేతలకు జీవితం. దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతాం. ప్రపంచంలోనే ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారింది. చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తాం. పర్యావరణ పరిరక్షణెలి మా తొలి ప్రాధాన్యం 11లో

## స్కూల్ ఫీజుల నియంత్రణ చట్టం చేయాలి

**- ఆనాడు మాట్లాడిని రేవంత్ ఇప్పుడు మాట్లాడడం లేదు**

**- టిఆర్ఎస్ పేరు ఖాళీగా ఉంది..ఎవరైనా వాడుకోవచ్చు**

**- జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)


హైదరాబాద్,ఏప్రిల్3 : రాష్ట్రంలో స్కూల్ ఫీజుల గొడవ నడుస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 39,640 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. వీటిలో 12,061 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయన్నారు. సీబీఎస్సీ సెంట్రల్ సిలబస్ ఉన్న స్కూల్స్‌లో 25 నుంచి 30 శాతం ఫీజులు పెంచి ఇప్పటినుంచే వసూలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ఉన్నప్పుడు ఫీజు నియంత్రణ చట్టం 11లో



## బిసిలను మోసం చేసిన కాంగ్రెస్

**- వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చని ప్రభుత్వం**

**- మహబూబ్‌నగర్‌లో దొడ్డి కొమురయ్యకు హరీష్ నివాళి**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మహబూబ్ నగర్,ఏప్రిల్ 3 : బీసీలకు,కుర్వ, గొల్ల, కురుమలకు రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలో కొమురయ్య విగ్రహానికి మాజీ మంత్రులు హరీష్ రావు, శ్రీనివాస్ గౌడ్ , లక్ష్మారెడ్డి , ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తదితరులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ బీసీలకు వేల కోట్ల బడ్జెట్ ఇస్తామని కేవలం రూ. 7 కోట్లు మాత్రమే నిధులు ఖర్చు చేసినట్టు అధికారుల లెక్కలు చెబుతున్నాయని తెలిపారు. శాసన సభలో రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీసినట్టు వెల్లడించారు. యాదవులకు గొర్లు ఇస్తామని, నగదు బదిలీ పథకం అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని తెలిపారు. కనీసం మంత్రి వర్గంలో అవకాశం కల్పించలేదని చెప్పారు.దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించాలని శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్ కేసీఆర్‌ను కోరితే వెంటనే అధికారికంగా నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ పచ్చబడాలని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు హరీష్ రావు అహర్నిశలు 11లో

## గ్రూప్-1 నియామకాలపై సుప్రీం తీర్పు

**- ఎక్స్ వేదికగా స్వాగతించిన సిఎం రేవంత్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్3 : తెలంగాణ గ్రూప్-1 నియామకాలపై దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. ఈ తీర్పుపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. తెలంగాణ గ్రూప్-1 ఉద్యోగ నియామకాల విషయంలో భారత అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఇది ఉద్యోగ నియామకాల పట్ల తమ ప్రభుత్వ పారదర్శకతకు, చిత్తశు



ద్ధికి గుర్తింపుగా భావిస్తున్నామన్నారు. కొలువుల కోసం సంవత్సరాల తరబడి కళ్లు కాయలు కాచేలా ఎదురు చూసి, కన్నవారి కష్టంపై ఆధారపడలేక, కొలువు వస్తుందో రాదో అన్న దిగులుతో పదేళ్లు కాలం వెళ్లదీసిన గ్రూప్ -1 ఆశావహులకు ఇది పెద్ద ఊరటగా చెప్పుకొచ్చారు. ప్రజా 11లో

## గిరిజనుల రిజర్వేషన్లు పెంచాం

**- తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చాం**

**- ఫీజు రియంబర్స్‌మెంట్ కూడా ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం**

**- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

నారాయణపేట,ఏప్రిల్3 :గిరిజనులకు ఉన్న 6 శాతం రిజర్వేషన్‌ని 10 శాతానికి పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనతా ఆయనకే దక్కుతుందన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం బావోజీ జాతరకు మాజీ మంత్రులు హరీశ్ రావు, శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..'లోక్ మసంద్ మహారాజ్ 11లో

## బిఆర్ఎస్‌లో ఇంటి గొడవలు

**- బిజెపిలో రాముడి రాజకీయం**

**- ఈ రెండు పార్టీలకు తెలంగాణలో కాలం చెల్లింది**

**- ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే వందసీట్లు సాధిస్తాం**

**- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కమార్ గౌడ్**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మంచిర్యాల,ఏప్రిల్3 : తెలంగాణ రాజకీయాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఉనికి కోల్పోయిందని, బీజేపీకి రాష్ట్రంలో స్థానం లేదని ఆయన అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో కాంగ్రెస్ నేతలతో భేటీ అయిన ఆయన.. ఈ మేరకు ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని రకాల కుట్రలు పన్నినా.. కాంగ్రెస్‌పై ప్రజలకు ఎంతో నమ్మకం ఉంది. అందుకు ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో కొంత కాలంగా అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. కేసీఆర్ కుటుంబంలో విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. కవిత వేరు కుంపటి పెట్టుకోవడంతో బీఆర్ఎస్ పరిస్థితి రోడ్డున పడిందన్నారు. పార్టీలో కేటీఆర్, హరీశ్ రావు మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. మాజీ సీఎం కేసీఆర్ రాజకీయాల కు దూరమై.. కేవలం తన ఫామ్‌హౌస్‌కే 11లో

## కాంగ్రెస్‌పై రెండేళ్లలోనే ప్రజల్లో వ్యతిరేకత

**- రేవంత్ రెడ్డి దిగిపోవాలని కోరుకుంటున్నారు**

**- మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జగిత్యాల,ఏప్రిల్3 : కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ రానున్న రోజుల్లో ఊహించలేని పరిస్థితి ఎదుర్కొంటుందని కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జోస్యం చెప్పారు. తాను ఏ పార్టీలో చేరాలనేది కార్యకర్తల కోరిక మేరకే ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా 11లో







# ఉమ్మడి పౌరస్మృతితో చొరబాటు దారులకు చెక్

## -వారు ఇక్కడ నాలుగేసి పెళ్లిళ్లు చేసుకోకుండా అడ్డుకట్ట- అసోం ఎన్నికల ప్రచారంలో అమిత్ షా

(ప్రజాలక్ష్యం న్యూస్ బ్యూరో)

గువాహటి, ఏప్రిల్3 : చొరబాటుదారులు నాలుగు పెళ్లిళ్లు చేసుకోకుండా ఉమ్మడి పౌరస్మృతి తో అడ్డుకునే వీలుంటుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. అస్సాంలోని గోల్‌పాడాలో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో అమిత్‌షా మాట్లాడుతూ, తిరిగి తాము అధికారంలోకి వస్తే అక్రమ చొరబాట్ల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. గిరిజనాభివృద్ధికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ సమగ్ర మ్యాప్ సిద్ధం చేశారని అమిత్‌షా తెలిపారు. దీనిని ముందుకు తీసుకువెళ్లి, సమర్ధవంతంగా అమలు చేయాలంటే బీజేపీకే ప్రజలు ఓటు వేయాలని కోరారు. మోదీ నాయకత్వంలో తొలిసారి గిరిజన మహిళ దేశ అధ్యక్షురాలు అయిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నడూ ఆదివాసీ మహిళలను రాష్ట్రపతి చేయలేదని, మోదీ వచ్చాక పరిస్థితి మారిందని, ద్రౌపది ముర్ము దేశానికి తొలి పౌరురాలు అయ్యారని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో యూసీసీని బలవంతంగా రుద్దుతున్నారంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారంలో నిజం లేదన్నారు. యూసీసీ నుంచి ఆదివాసీ ప్రాంతాలను మినహాయిస్తామని చెప్పారు. పొరుగున్న ఉన్న మేఘాలయాలో చొరబాటుదారులు ఇటీవల గరో హిల్స్ అటానమస్ జిల్లా కౌన్సిల్‌లో గిరిజన మహిళలను పెళ్లాడి రాజకీయ పలుకుబడిని సంపాదించే ప్రయత్నం చేశారని, ఇది ఉద్రిక్తతలకు దారితీసిందని అమిత్‌షా చెప్పారు. అస్సాంలో తమకు మరో ఐదేళ్లు అధికారం ఇస్తే యూజీసీని అమలు చేయడంతో పాటు చొరబాటుదారుల నుంచి రాష్ట్రానికి విముక్తి కల్పిస్తామని భరోసా ఇచ్చారు. అస్సాంలో శాంతిని బీజేపీ పునరుద్ధరించిందని, కాంగ్రెస్ తిరిగి వచ్చినా, కొన్ని సీట్లలో నెగ్గినా కూడా తిరిగి రాష్ట్రంలో అస్థిరత నెలకొంటుందని హెచ్చరించారు. అస్సాం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.







# గిరిజనుల రిజర్వేషన్లు పెంచాం

## - తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చాం - ఫీజు రియంబర్స్‌మెంట్ కూడా ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం - బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)


నారాయణపేట, ఏప్రిల్ 3 : గిరిజనులకు ఉన్న 6 శాతం రిజర్వేషన్‌ని 10 శాతానికి పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనతా ఆయనకే దక్కుతుందన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం బావోజీ జాతరకు మాజీ మంత్రులు హరీశ్ రావు, శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..'లోక్ మసంద్ మహారాజ్ జాతరకు రావడం సంతోషంగా ఉంది. ఈ ప్రాంతానికి రూ.8 కోట్లతో బ్రిడ్జి వేయించింది మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి. ఈ దేవాలయ అభివృద్ధికి, గిరిజనుల అభివృద్ధికి కేసీఆర్ ఎంతో చేశారు. మా తండాలో మా రాజ్యం అంటే ఎవ్వరూ పట్టించుకోలేదు. తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌ది. అన్ని రంగాల్లో కేసీఆర్ వారికి రిజర్వేషన్లు తెచ్చారు. గిరిజనులకు ఇప్పుడు కాంగ్రెస్ చేసింది గుండు సున్నా. ఎస్సీ, ఎస్టీలకు డిక్లరేషన్ ఇచ్చి వారు చేసిందేమీ లేదు. రూ.2,730 కోట్లు ఎస్టీలకు బ్జడెట్‌లో పెట్టి కేవలం రూ.50 కోట్లే ఖర్చు చేశారు. గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు.. ఒక్కరికీ ఇవ్వలేదు. పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యకు దూరం చేస్తున్నారు.ఎస్టీ కార్పొరేషన్ ద్వారాగత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.వేల కోట్లు ఇచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కానీ, ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు కూడా ఇవ్వడం లేదని ఆక్షేపించారు. సంత్ సేవాలాల్ కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు ప్రకటించి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఎస్టీల ఓట్లు కావాలిగానీ, వాళ్ల సంక్షేమం పట్టించుకోరా?అని ప్రశ్నించారు. కేరళలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. తెలంగాణలో ఆరు గ్యారెంటీలను అమలు చేశామని బడాయి మాటలు చెబుతున్నారని విమర్శించారు. మా లంబాడీలను దగా చేశారు. సీఎం రేవంత్, ఆయన మనుమడు ఫుట్ బాల్ ఆడేందుకు డబ్బులు ఉంటాయి కానీ ఎస్టీలకు ఇచ్చేందుకు లేవా?. లగచర్లలో లంబాడీల భూములు గుంజుకుని సీఎం రేవంత్ రెడ్డి వారిని జైలులో పెట్టారు. ఇక్కడ చేసింది చాలదని కేరళకు పోయి గొప్పలు చెబుతున్నారు. ఇంట్లో ఈగల మోత అంటే కేరళపోయి పల్లకీల మోత అన్నట్లు ఉంది. కొడంగల్ నియోజకవర్గంలో ఏ గ్రామంలో రుణమాఫీ వంద శాతం జరిగిందో రేవంత్ చూపించాలని సవాల్ చేశారు. నేను కొడంగల్ వచ్చినా గ్రామసభల్లో మీ నాయకులను జనం నిలదీస్తున్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని నిర్లక్ష్యం చేశారు. ప్యాకేజ్-3లో కొంత పని మాత్రమే మిగిలి ఉంది. త్వరగా ఆ పని పూర్తి చేస్తే కేసీఆర్‌కు పేరొస్తుందని చేయల్లేదు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని పూర్తిస్థాయిలో చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. మీ నిర్లక్ష్యం వల్ల పాలమూరు ప్రజలకు అన్యాయం జరిగిందని అన్నారు.

# మంచిర్యాలలో ఫేక్ నోట్ల కలకలం - దొంగనోట్లు చలామణి చేస్తున్న ముఠా అరెస్ట్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మంచిర్యాల, ఏప్రిల్ 3 : జిల్లాలో దొంగ నోట్ల వ్యవహారం కలకలం రేపింది. ఫేక్ కరెన్సీని నిర్మూలించాలని ఎన్ని చర్యలు తీసుకుంటున్నా వాటి చలామణి మాత్రం ఆగడం లేదు. కొత్తకొత్త ప్లాన్లు వేస్తూ పోలీసులనే బురిడీ కొట్టించే ప్రయత్నం చేస్తున్నారు కేటుగాళ్లు.. తాజాగా దొంగనోట్లు చెలామణి చేస్తూ అడ్డంగా బుక్కయ్యారు ఓ ముఠా సభ్యులు. వారి గుట్టురట్టు చేసి కటకటాల వెనక్కి పంపారు పోలీసులు. నిందితుల నుంచి లక్షల రూపాయల ఫేక్ నోట్లు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. మంచిర్యాల జిల్లాలో ఫేక్ నోట్లు చెలామణి చేస్తున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఫిబ్రవరి 25న ఓ పెట్రోల్ బంకులో మూడు రూ.500 నోట్లు ఇచ్చారు ముఠా సభ్యులు. నోట్లపై ఒకే సీరియల్ నంబర్ ఉండడంతో అనుమానం వచ్చి పోలీసులకు బంక్ సిబ్బంది ఫిర్యాదు చేశారు. తీగ పట్టుకుని లాగగా డొంక మొత్తం కదిలింది. ప్రధాన సూత్రధారి కానుగంటి క్రాంతి సహా 13 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.5,98,500లు స్వాధీనం చేసుకున్నారు. 12 సెల్ ఫోన్లు, మూడు వాహనాలు సీజ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడలో తెలిసిన పరిచయాల ద్వారా ఫేక్ నోట్లను కేటుగాళ్లు చలామణి చేస్తు?న్నట్లు పోలీసులు గుర్తించారు. ఈజీ మనీ కోసమే ఫేక్ కరెన్సీని చలామణి చేస్తున్నట్లు విచారణలో తేలింది. వారందరినీ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# మరో మూడు రోజులు పార్లమెంట్



## - 16 నుంచి తిరిగి సమావేశాలు ప్రారంభం - మహిళా రిజర్వేషన్ ,ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లులపై చర్చ

(ప్రజాలక్ష్యం న్యూస్ బ్యూరో)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3 : మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లు, ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లు వంటి ముఖ్యమైన బిల్లులను ఆమోదింపజేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలను పొడిగించేందుకు ప్రయత్నిస్తోంది. గురువారం బడ్జెట్ సమావేశాల రెండో దశ ముగిసిన తరువాత పార్లమెంట్ నిరవధికంగా వాయిదా పడుతుందని భావించారు. అయితే, సభా కార్యకలాపాలు ముగిసిన తరువాత, ఈ నెల 16న ఉదయం 11 గంటల వరకు సభ వాయిదా పడుతుందని అధికారిక ప్రకటన వెలువడింది. లోక్‌సభ, శాసనసభలలో సీట్లను పెంచేందుకు, మహిళా రిజర్వేషన్లను అమలు చేసేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లులను ఆమోదించేందుకే సమావేశాలను పొడిగిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. అదే సమయంలో విమర్శలు ఎదుర్కొంటున్న ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లును కూడా ఆమోదించితీరాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లుపై పార్లమెంట్ లోపల, వెలుపల భారీ నిరసనలు వెల్లువెత్తిన సంగతి విదితమే. కేరళం శాసనసభ ఎన్నికల ముందు ఈ బిల్లు ఆమోదం పొందితే బిజెపికి పెద్ద ఎదురుదెబ్బ తగులుతుందని కూడా కేంద్ర ప్రభుత్వం గ్రహించింది. కేరళలో ఎన్నికల తరువాత పార్లమెంట్ తిరిగి సమావేశమవుతుంది. ఈ పరిస్థితుల్లో, ప్రత్యేక సమావేశంలో ఎఫ్‌సిఆర్ఎ బిల్లును కూడా ఆమోదిస్తారన్న ఆందోళన వ్యక్తమవుతోంది. మహిళా రిజర్వేషన్లను అమలు చేయడానికి ఉద్దేశించిన రాజ్యాంగ సవరణలను ఎలా అమలు చేయాలన్న ప్రతిపక్షాల ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం ఇంకా సమాధానం ఇవ్వలేదు. రాజ్యాంగ సవరణను ఆమోదించడానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపక్షాల మద్దతు కూడా అవసరం. అయితే, అఖిలపక్ష సమావేశం నిర్వహించడానికి గానీ, ప్రతిపక్షాల సందేహాలకు వివరణ ఇవ్వడానికి గానీ కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం తన సొంత ప్రయోజనాలకు అనుగుణంగా రిజర్వేషన్లను అమలు చేయడానికి ప్రయత్నిస్తోందన్న అనుమానం వ్యక్తమవుతోంది. లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య పెంపు, మహిళా రిజర్వేషన్ చట్టం సత్వర అమలు వంటి కీలక బిల్లుల కోసం మూడురోజుల పాటు సమావేశాలు కొనసాగే అవకాశాలున్నాయని, ఈ విషయాన్ని విపక్షాలకు ప్రభుత్వం తెలిపిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మహిళా రిజర్వేషన్ కోటా అమలు బిల్లుపై, జనగణనతో నియోజకవర్గాల పునర్విభజనకు ఉన్న లంకెను విడదీయడంపై విపక్షంతో ప్రభుత్వం లోపాయికారీ సంప్రదింపులు జరుపుతోందని తెలుస్తోంది. కేంద్ర సాయుధ పోలీసు దళాల (సీఏపీఎఫ్‌ల)కు ఒకే విధమైన ఉద్యోగ నిబంధనలు ఉండేందుకు ప్రతిపాదించిన బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించింది. రాజ్యసభ ఆమోదించి పంపిన ఈ బిల్లును లోక్‌సభ కూడా మూజువాణి ఓటుతో ఆమోదించింది.

# తమిళనాట 27 మందితో బిజెపి జాబితా

## - అన్నామలైకి దక్కని స్థానం - పార్టీతో దూరం పెరిగిందన్న ప్రచారం

(ప్రజాలక్ష్యం న్యూస్ బ్యూరో)

చెన్నై, ఏప్రిల్ 3 : తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే 27 మంది పార్టీ అభ్యర్థులను బీజేపీ శుక్రవారంనాడు ప్రకటించింది. కీలక నేతలైన పార్టీ రాష్ట్ర విభాగం అధ్యక్షుడు నాగేంద్రన్, కేంద్ర మంత్రి ఎల్ మురుగన్, తమిళిసై సౌందరరాజన్‌కు పార్టీ టిక్కెట్ దక్కినప్పటికీ, పార్టీ మాజీ అధ్యక్షుడు, కీలక నేత కె.అన్నామలైకి ఈ జాబితాలో చోటుదక్కలేదు. అన్నామలై 2021 జూలై నుంచి ఏప్రిల్ 2025 వరకూ బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడుగా ఉన్నారు. అయితే ఈసారి ఎన్నికల్లో పోటీకి ఆయనను పార్టీ అధిష్ఠానం దూరంగా ఉంచింది. దీనిపై నాగేంద్రన్‌ను అడిగినప్పుడు, పార్టీ కేంద్ర నాయకత్వం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. పార్టీ ప్రకటించిన 27 మంది కచ్చితంగా నెగ్గితీరుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో అన్నామలైకు టిక్కెట్ ఇవ్వకపోవడం వెనుక కారణాలపై తాజాగా చర్చజరుగుతోంది. బీజేపీ-అన్నాడీఎంకే మధ్య సీట్ల పంపకాలపై మొదట్నించీ అన్నామలై అసంతృప్తితో ఉన్నారు. దీనితోపాటు, బీజేపీ సునాయాసంగా నెగ్గే సీట్లను అన్నాడీఎంకే కేటాయించ లేదంటూ బీజేపీ అధిష్ఠానానికి ఆయన లేఖ రాశారు. ఈసారి పోటీకి తనను దూరంగా ఉంచాలని కూడా అధిష్ఠానాన్ని ఆయన కోరినట్టు చెబుతున్నారు. అన్నాడీఎంకేతో బీజేపీ పొత్తును అన్నామలై ఏనాడూ సమర్థించలేదు. ఎన్డీయేలోకి అన్నాడీఎంకే తిరిగి రావాలంటే అన్నామలైను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తప్పించాలని పొత్తులకు ముందు బీజేపీ అధిష్ఠానం ముందు ఎడప్పాడి కె పళనిస్వామి షరతు పెట్టినట్టు కూడా అప్పట్లో వార్తలు వచ్చాయి. ఆ తదనంతర క్రమంలో తన తండ్రికి అనారోగ్యంగా ఉందంటూ పార్టీ అధ్యక్ష పదవికి అన్నామలై రాజీనామా చేయడం, నాగేంద్రన్ ఆ పదవిని చేపట్టడం జరిగింది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో అరవకురిచ్చి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అన్నామలై పోటీ చేశారు. డీఎంకే అభ్యర్థి ఆర్.ఇలాంగో చేతిలో 24,000 ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు.





# మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి ఘన స్వాగతం

## అధికారులు, జర్నలిస్టులతో కీలక భేటీ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కరీంనగర్, ఏప్రిల్ 03 : కరీంనగర్ జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి శుక్రవారం రాత్రి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో కరీంనగర్ ఆర్డీవో కే.మహేశ్వర్ సాదర స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందించి శాలువాతో సత్కరించారు. వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) నాయకులు శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి ఆర్డిఓతో పలు అంశాలపై చర్చించారు. మీడియా అకాడమీ చైర్మన్‌ను కలిసిన వారిలో సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి.లక్ష్మణ్ కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఉషారాణి, సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు నగునూరి శేఖర్, వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు (ఐజేయు) గాండ్ల శ్రీనివాస్, జర్నలిస్టు యూనియన్ నాయకులు ఒంటెల కృష్ణ, ఎలగందుల రవీందర్, చంద్రశేఖర్ తదితరులున్నారు.

# మంత్రి జూపల్లిని కలిసిన పర్యాటక ఎండి గౌతమి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



హైదరాబాద్, ఏప్రిల్ 3 : పర్యాటక, సాంస్కృతిక శాఖ స్పెషల్ సీఎస్ గా ఇటీవల నియమితులైన వాణి ప్రసాద్, అలాగే పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పి. గౌతమి శుక్రవారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు.. వారికి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, నూతన ప్రాజెక్టులపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# తెలంగాణలో ఏం చేశారని కేరళం ప్రచారం వెళ్లారు

## సిఎం రేవంత్ రెడ్డిపై కిషన్ రెడ్డి విమర్శలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



హైదరాబాద్, ఏప్రిల్ 3 : కేరళ ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి భాజపాపై తప్పుడు ఆరోపణలు చేశారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఆరు గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. వాటిలో ఎన్ని నెరవేర్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఏం చేశారని, కేరళలో రేవంత్‌రెడ్డి ప్రచారం చేస్తున్నారని ప్రశ్నించారు. గతంలో కేసీఆర్ చేసిన తరహాలోనే రేవంత్‌రెడ్డి కూడా ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. బీసీలకు మేం అన్యాయం చేశామని అంటున్నారు.. బీసీలకు కాంగ్రెస్ ఏం చేసిందో రేవంత్‌రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసగించింది కాంగ్రెస్ పార్టీయేనని దుయ్యబట్టారు. ఆరు గ్యారంటీలు అమలు చేసినట్లు కేరళలో గొప్పలు పలుకుతున్న రేవంత్.. భవిష్యత్‌లో తెలంగాణలోనూ అదే తరహా మాటలు చెప్పే ప్రమాదముందని అన్నారు.

# మేడారంలో తీవ్ర విషాదం

## - రాతి కట్టడం కూలి బాలుడికి గాయాలు - ఆస్పత్రి తీసుకెళ్లగా కాలు తీసేసిన వైద్యులు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ములుగు, ఏప్రిల్ 3 : ప్రముఖ పుణ్యక్షేత్రం మేడారంలో తీవ్ర విషాదం నెలకొంది. ఊహించని రీతిలో జరిగిన ప్రమాదం.. ఒక చిన్నారి జీవితంలో చీకటిని నింపింది. మేడారం పూజారి సిద్ధబోయిన రమేశ్ కుమార్ కొడుకు యువన్‌పై ఒక్కసారిగా రాతి కట్టడం కూలి పడటంతో ఈ దారుణం జరిగింది. వెంటనే తల్లిదండ్రులు చిన్నారిని ఆసుపత్రికి తరలించారు. బాలుడు యువన్ ఆడుకుంటున్న సమయంలో సమీపంలోని ఒక రాతి కట్టడం ఒక్కసారిగా అతడిపై పడింది. ఈ ప్రమాదంలో బాలుడి కాలికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే యువన్ తల్లిదండ్రులు, స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. బాలుడిని తల్లిదండ్రులు హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. గాయం తీవ్రంగా ఉండటంతో ఇన్ఫెక్షన్ సోకకుండా ఉండేందుకు తప్పనిసరి పరిస్థితుల్లో కాలును తొలగించాల్సి వచ్చిందని వైద్యులు తెలిపారు. తమ కళ్ల ముందు ఆడుకోవాల్సిన బిడ్డ.. ఇలా కాలు కోల్పోవడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఆస్పత్రి ప్రాంగణంలో వారి ఆవేదన చూసి స్థానికులు సైతం చలించిపోయారు.

# మంచిర్యాలలో దర్జాగా ప్లాస్టిక్ కవర్ల వినియోగం

## - బైక్‌పై వచ్చి కవర్లు పంపిణీ... అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు

(ప్రజాలక్ష్యం బ్యూరో)



మంచిర్యాల, ఏప్రిల్ 2 : మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిషేధం ఉన్నప్పటికీ ప్లాస్టిక్ కవర్ల వినియోగం యథేచ్ఛగా కొనసాగుతోంది. బహిరంగంగా ప్లాస్టిక్ కవర్ల వినియోగం జరుగుతుండటం స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది. తాజాగా ఓ వ్యక్తి బైక్‌పై వచ్చి కూరగాయల వ్యాపారులకు ప్లాస్టిక్ కవర్లు పంపిణీ చేయడం చర్చనీయాంశమైంది. నిషేధం అమల్లో ఉన్నప్పటికీ ఇలాంటి ఘటనలు జరుగుతుండటం అధికారుల పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ప్రభుత్వం సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై కఠిన నిషేధం విధించినప్పటికీ, నేలస్థాయిలో అమలు కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మార్కెట్ ప్రాంతాల్లో ప్లాస్టిక్ కవర్ల వినియోగం రోజురోజుకూ పెరుగుతుండటం గమనార్హం. పర్యావరణానికి హానికరమైన ప్లాస్టిక్ వినియోగం వల్ల కాలుష్యం పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. డ్రైనేజీ వ్యవస్థలు మూసుకుపోయే పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉం దని పేర్కొంటున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలు ఎక్కడ? పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని తెలిసినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం పట్ల ప్రజలు ఆందోళ చెందుతున్నారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దొడ్డి కొమరయ్య పాత్ర కీలకం

**- మంత్రి దామోదర రాజనర్సింహ - దొడ్డి కొమరయ్య ఆశయాల స్ఫూర్తితో సమాజాభివృద్ధికి కృషి చేయాలి - జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సంగారెడ్డి, ఏప్రిల్ 3 : దొడ్డి కొమరయ్య త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. రైతుల హక్కుల కోసం, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన ఆయన ధైర్యసాహసాలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా శుక్రవారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోతిరెడ్డిపల్లిలోని దొడ్డి కొమరయ్య విగ్రహానికి మంత్రి, కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సామాజిక న్యాయం, సమానత్వం కోసం దొడ్డి కొమరయ్య చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని, ఆయన స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దొడ్డి కొమరయ్య వంటి మహనీయుల ఆశయాలను సాకారం చేయడం ద్వారానే సమాజంలో నిజమైన అభివృద్ధి సాధ్య మవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ ఉద్యమానికి నాంది పలికిన అమరవీరుడు, రైతాంగ గళంగా నిలిచిన గొప్ప నాయకుడు దొడ్డి కొమరయ్య అని కొనియాడారు. యువత ఆయన జీవితం నుంచి ప్రేరణ పొందుతూ సమాజానికి సేవ చేయాలని సూచించారు.





ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం అనే విలువలను పాటిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు చింతా ప్రభాకర్, సంగారెడ్డి, ఇస్నాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ లు కూన వనిత, సుమలత శ్రీకాంత్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీశ్, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం మల్లయ్య, జనరల్ సెక్రటరీ తాటిపల్లి పాండు, బీసీ సంఘం యూత్ ప్రెసిడెంట్ రమేష్ కుమార్, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారు

**- ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి చేరాలి - జిల్లాకు అవసరమైన పరిశ్రమలను తెచ్చుకుందాం - టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**





(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, ఏప్రిల్ 3 : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారని, వచ్చే 15 ఏళ్ళు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉంటుందని టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక రోజ్ గార్డెన్ లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి డిసిసి అధ్యక్షురాలు సుగుణ అధ్యక్షతన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సచిన్ సావత్ తో కలిసి కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి నియామక పత్రాలు అందించి భాధ్యతలు, దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా టిపిసిసి అధ్యక్షుడు మాట్లాడుతూ సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించే విధంగా సభ్యులు కృషి చేయాలని సూచించారు. గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందినప్పుడే దేశము అభివృద్ధి చెందినట్లుగా భావించాలని పేర్కొన్నారు. గడిచిన రెండేళ్ల కాలంలో ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఉన్న వనరులను గుర్తించి వాటికి అవసరమైన పరిశ్రమలను తెచ్చుకొని అన్ని రకాలుగా జిల్లాను అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి ఆదిలాబాద్ కంచుకోట అని, ఆదిలాబాద్ జిల్లాలో నూతన విమానాశ్రయం వస్తుందన్నారు. కాంగ్రెస్‌పార్టీలో సభ్యత్వంఉంటేచాలు ఏస్థాయిలోనైనా రాణించ వచ్చని సభ్యులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి కానీ పార్టీ మాత్రం శాశ్వతమన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను గుర్తించి వారికి పదవులు ఇస్తామని భరోసా కల్పించారు. ఎటువంటి ఆలోచన ప్రణాళిక లేకుండా లక్షల కోట్లు ఖర్చు చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం వదిలేసిన ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేస్తోందని, వాళ్లు చేసిన లక్షల కోట్ల అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు కడుతున్నామని వివరించారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు లేని కుటుంబం ఉండొద్దనే సంకల్పంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను చేపడుతుందని పేర్కొన్నారు. అంతకుముందు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సచిన్ సావత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల పార్టీ అని, ముఖ్యంగా ప్రజా ప్రభుత్వమని, ఇచ్చిన హామీలను దశలవారీగా పూర్తి చేసిందని పేర్కొన్నారు. 2028 ఎన్నికల్లో రాష్ట్రం, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభవం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విటల్, డిసిసి అధ్యక్షురాలు సుగుణ, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి శ్యాం నాయక్ మాట్లాడుతూ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు టిపిసిసి అధ్యక్షుడు మొదటిసారి వచ్చిన నేపథ్యంలో శుభకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు ఏళ్ల లో పలు సంక్షేమ పథకాలను ప్రారంభించిందని, రాబోయే కాలంలో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రారంభించినట్లు తెలిపారు. అందరూ ఏకతటీగా పనిచేసి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని, పార్టీలో బీసీలకు పెద్దపీట వేయాలని, నామినేట్ పోస్టులు ఇవ్వాలని, జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను మెరుగుపరుచుకోవాలని, విద్య రంగాన్ని పటిష్టపరుచుకోవాలని, అదేవిధంగా కార్యకర్తలను అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. అనంతరం సంఘాల వారీగా టీపీసీసీ అధ్యక్షున్ని శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ రావు, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాజేష్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అనిల్, ఆసిఫాబాద్, జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్లు మంగ, విశ్వనాథ్, మాజీ జడ్పీ చైర్మన్ గణపతి తో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుదాం

**- అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలి - చొప్పదండి ఎమ్మెల్యే, జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ మేడిపల్లి సత్యం - జయంతి వేడుకల పోస్టర్ ఆవిష్కరణ**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కరీంనగర్, ఏప్రిల్ 03 : మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం తరఫున జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్ లో కనీవినీ ఎరుగని రీతిలో ఘనంగా జరుపుకుందామని చొప్పదండి ఎమ్మెల్యే, బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈనెల 5న జరగనున్న మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు సంబంధించిన పోస్టర్ ను శుక్రవారం కరీంనగర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, దళిత సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ఈనెల 5న కరీంనగర్ సివిల్ హాస్పిటల్ పక్కన జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నిర్వహించే వేడుకలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు, వివిధ గ్రామాల నుంచి దళితులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఆ మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పించాలని పేర్కొన్నారు. ఈసారి గతంలో కంటే కనీవినీ ఎరగని రీతిలో మును పెన్నడు జరగని విధంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవాలను నిర్వహించుకుందామని తెలిపారు. అలాగే ఈనెల



14న భారతరత్న బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలనుఅంగరంగ వైభవంగా జరుపుకుందామని పేర్కొన్నారు. ఏప్రిల్ మాసం అంటేనే మహనీయుల మాసమని, మహనీయులు పుట్టింది ఏప్రిల్ మాసంలోనేనని తెలిపారు. ఏప్రిల్ మాసానికి అత్యంత ప్రాముఖ్యత ఉందని అన్నారు. గ్రామ గ్రామాన ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, ప్రతినిధులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాళాలు కబ్జాలు చేసి నిర్మాణాలు చేపడితే ఊరుకునేది లేదు

**మేయర్ మహంకాళి స్వామి హెచ్చరిక**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కోల్‌సిటీ (గోదావరిఖని), ఏప్రిల్ 3 : నాలాలు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేస్తే ఊరుకునేది లేదని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి హెచ్చరించారు. హెచ్చరించడమే కాకుండా 35 వ డివిజన్ వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఐ బి కాలనీ లో పర్యటించిన ఆయన ప్రదాన కాలువ కల్వర్ట్ ప్రక్కన అక్రమంగా నిర్మించిన కట్టడాన్ని జె సి బి యంత్రం తో కూల్చివేయించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నాలాలలో పూడిక తీత కార్యక్రమం నిరంతరంగా కొనసాగడానికి బఫర్ జోన్ అవసరమని అన్నారు. బఫర్ జోన్ ఆక్రమించి కట్టుకుంటే కూల్చివేయక తప్పదని అన్నారు. బఫర్ జోన్ లో సానిటేషన్ ట్రాక్టర్ వెళ్ళడానికి వీలుగా సి సి రోడ్డు కూడా నిర్మిస్తామని అన్నారు. గతంలో కాలువల్లో పూడిక తీత అంటే లక్షల రూపాయలు వెచ్చించి టెండర్ పిలిచి తూతూ మంత్రంగా పనులు చేసేవారని ప్రస్తుతం నగర పాలక సంస్థ పై ఆర్థిక భారం పడకుండా మున్సిపల్ యంత్రాలతో, మున్సిపల్ సిబ్బందితోనే పని చేయిస్తున్నామని అన్నారు. కాలువల్లో చెత్త వేయకుండా మునిసిపల్ వాహనానికి ఇవ్వాలని చేతులు జోడించి వేడుకుంటున్నానని అన్నారు. కాలువల్లో చెత్త వేయడం వలన పరిశుభ్రం చేయడానికి డబ్బు వృధా కావడంతో పాటు మురుగు నీరు సాఫీ గా పర్వహించకుండా నిలిచిపోయి దుర్వాసన, దోమలతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ జంగపెల్లి రమాదేవి శ్రీనివాస్‌తో పాటు పలువురు కార్పొరేటర్లు కంకణాల మౌనిక రాజు, వడ్లూరి రవి, దాసరి సాంబమూర్తి, ధూళి కట్ట సతీష్ పలువురు నాయకులు వేగోలపు శ్రీనివాస్, పీచర శ్రీనివాస రావు, కాలనీ వాసులు శ్రమదానం చేశారు. పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి కాలువ ప్రక్కన పెరిగిన పిచ్చి చెట్లు, తుప్పలను తొలగించే పనిలో పాలు పంచుకున్నారు. నగర పాలక సంస్థ అధికారులు కూడా చేయి కలిపారు దీంతో ఐబి కాలనీ కల్వర్ట్ కు ఇరువైపులా పొదలు తొలగి పోయి శుభ్ర పడడంతో పాటు పారిశుద్ధ్య





సిబ్బంది, యంత్రాలు కాలువలో సులువుగా పూడిక తొలగించడానికి అనుకూలంగా మార్గం ఏర్పడింది. శ్రమ దానంలో పంచుకున్న అందరినీ మేయర్ అభినందించారు. ఐ బి కాలనీ ప్రవేశంలో మూలన పేరుకుపోయిన శిధిలాలు చెత్త ను తొలగించారు. నీటి సరఫరా వాల్వ్ కోసం తవ్విన గుంత లపై ప్రమాదాలు జరగకుండా మూతలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎదుటనే చెత్త ఉండడం గమనించి శుభ్రం చేయడానికి చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీస్ అధికారులకు సూచించారు. కాలనీ ప్రవేశం లోనే మూల మలుపు వద్ద వృధా గా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని ఆదేశించారు. మెడికల్ కళాశాల రోడ్డులో చైన్ జె సి బి యంత్రంతో పూడిక తీయడంతో మురుగు నీరు సాఫీగా ప్రవహిస్తున్నది. పూర్తి స్థాయిలో పని పవర్తయ్యేంతవరకు కొనసాగించాలని మేయర్ సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అధికారులు డిఇ షాభాజ్, ఎఇ మీర్, టిపిఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, టిపిబిఓ శ్రావణ్, ఎలెక్ట్రికల్ ఎఇ రాంజీ, సానిటరి ఇన్స్ పెక్టర్ నాగభూషణం, జవాన్ బండారి రవి తదితరులు పాల్గొన్నారు.



# దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కరీంనగర్, ఏప్రిల్ 03: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతిని శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో అధికారికంగా నిర్వహించిన వేడుకల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, అధికారులు, కురుమ సంఘం ప్రతినిధులు నివాళులర్పించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్ తదితరులు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి మార్గదర్శకుడిగా నిలిచారని, ఆయన త్యాగం ప్రజల హక్కుల కోసం జరిగిన గొప్ప పోరాటానికి ప్రేరణగా నిలిచిందని కొనియాడారు. తెలంగాణ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన మహానుభావుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి అనిల్ ప్రకాష్, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్, కురుమ సంఘం ట్రస్ట్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎగుర్ల అశోక్, మహిళా అధ్యక్షురాలు కర్రె పావని, మీస రమాదేవి, బీసీ సంఘం నాయకురాలు గుంటి స్వరూపతో పాటు కురుమ సంఘం నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరంలో అదనపు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు

**అధికార ప్రతినిధి అరవింద రావు**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

గోదావరిఖని టౌన్, ఏప్రిల్ 03 : సింగరేణి ఆర్‌జీ-1 ఏరియా గోదావరిఖని ఆస్పత్రిలో ఈ నెల 5వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించనున్న సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరంలో అదనపు వైద్య సేవలు అందించనున్నట్లు ఆర్జీ-2 అధికార ప్రతినిధి అరవింద రావు (ఏజీఎం పర్సనల్) తెలిపారు. హైదరాబాద్ నిఖిల్ హాస్పిటల్ నుండి కార్డియాలజిస్ట్, న్యూరాలజిస్ట్ నిపుణులు ఇప్పటికే సేవలు అందించేందుకు రానుండగా, చీఫ్ మెడికల్ ఆఫీసర్ చొరవతో డెక్కన్ హాస్పిటల్ నుంచి న్యూరాలజిస్ట్, యూరాలజిస్ట్, నెఫ్రాలాజిస్ట్, గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ సూపర్ స్పెషలిస్టులు కూడా పాల్గొని వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. సంస్థలోని అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, సీపీఆర్ఎంఎస్ మెడికల్ కార్డు కలిగిన వారు ముందస్తుగా పేర్లు నమోదు చేసుకుని ఈ సేవలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు

**సిపిఐ పార్టీ మహబూబాబాద్ ఆధ్వర్యంలో**

# హెల్మెట్ అవగాహన ఫ్లెక్సీల ఏర్పాటు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)




మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 03 : తెలంగాణ పోలీస్ శాఖ సూచనల మేరకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వాహనదారులందరూ హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణం చేసే విధంగా సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో కోర్టు సెంటర్, ధర్మన్న స్ట్రీట్, మూడు కోట్ల సెంటర్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగిందని సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పెరుగు కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఆదేశాలు మేరకు పట్టణంలో హెల్మెట్ అవగాహన ఫ్లెక్సీలను సిపిఐ పట్టణ సమితి తరుపున ఏర్పాటు చేశామని ఆన్నారు. మహబూబాద్లోని 36 వార్డుల్లోని ద్విచక్ర వాహనదారులందరూ హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణం చేయాలన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమా దాలు సంభవించిన ఎటువంటి గాయాలు కాకుండా సురక్షితంగా ఉంటామని, పట్టణంలోని ప్రజలందరూ హెల్మెట్ ధరించి పోలీసు శాఖ ఆదేశాలు పాటించాలని పెరుగు కుమార్ ఈ సందర్భంగా తెలిపారు.




# దొడ్డి కొమురయ్య స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలి

**అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 03 : తెలంగాణ ప్రభుత్వం మరియు కమిషనర్ బి.సి వెల్ఫేర్ సూచనల మెరకు తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జయంతిని శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో హాజరై దొడ్డి కొమరయ్య చిత్రపటంకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో దొడ్డి కొమురయ్య చేసిన త్యాగాలు చిరస్మరణీయమని, ఆయన స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి. శ్రీనివాసరావు, వసతి గృహ సంక్షేమ అధికారులు, జిల్లా అధికారులు, ఐడిఓసి కార్యాలయ సిబ్బంది, జిల్లాలోని వివిధ యాదవ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రుద్రారంలో ఘనంగా శ్రీ ఆంజనేయస్వామి ఆలయ భూమిపూజ కార్యక్రమం

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి - మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 03 : ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రుద్రారం వార్డులో నూతనంగా నిర్మించతలపెట్టిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయ భూమిపూజ కార్య క్రమం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. ఇస్నాపూర్ మున్సిపల్ రుద్రారం వార్డు కౌన్సిలర్ బి.గాయత్రి పాండు ఆధ్వర్యంలో జరిగిన ఈ విశేష కార్యక్రమంలో పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పటాన్‌చెరు మండల ఇంచార్జ్, మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. శాస్త్రోక్తంగా జరిగిన ఆలయ భూమి పూజ శంకుస్థాపన పూజా కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి వారు పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమా న్ని గడీల శ్రీకాంత్ గౌడ్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి ప్రారంభించి భక్తు లకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ సుమలత, రుద్రారం మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. వారితో పాటు కౌన్సి లర్లు మచ్చ కిషోర్ రెడ్డి, ఎల్లకొండ రాహుల్ రెడ్డి, బూరిగారి నరేందర్ రెడ్డి, సుల్తాన్ పూర్ దయాకర్, నవీన్ రెడ్డి, పెలిమెల లత వెంకటేష్, వడ్డే గడ్డ రాజు స్థానిక గ్రామ పెద్దలు, యువ కులు, మహిళలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రజాలక్ష్యం

సంపాదకీయం

# ట్రంప్‌కు జ్ఞానోదయం అయ్యేనా ?

పిల్లికి చెలగాటం... ఎలుకకు ప్రాణ సంకటం అన్న చందంగా ఇప్పుడు అమెరికా, ఇరాన్‌ల యుద్ధం తయారయ్యింది. ప్రపంచం అతలాకుతలం అవుతున్నా..ఇరాన్ కోలుకోలేకుండా చేయడమే లక్ష్యంగా ట్రంప్ మూర్ఖంగా ముందుకు సాగుతున్నారు. ట్రంపం ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదు. ఇంటాబయటా నిరసనలు ఉవ్వెత్తున ఎగిసి పడుతున్నా పట్టించుకోవడం లేదు. ఇకముందు ప్రపంచంలో ఇంధన కొరత తీవ్ర రూపం దాల్చడం ఖాయంగా కనిపిస్తుంది. ఇంధన కొరత అన్ని దేశాలపై తీవ్ర ప్రభావం చూప నుంది. దీనిగురించి ట్రంప్‌కు పెద్దగా బెంగ లేదు. ప్రజలు ఏమయితే ఏమిటన్న ధోరణిలో ఆయన యుద్ధాన్ని ప్రేరేపిం చారు. ప్రపంచంలో ఏ దేశంలో ఏమి జరిగినా అది మన ఇంట్లో పొయ్యిలో పిల్లి లేవాలా వద్దా అన్నంత ప్రభావం చూపుతోంది. ఇప్పటికే మనదేశంలో హోటల్ పరిశ్రమ కుదేలయ్యింది. ఇలాగే యుద్ధం కొనసాగితే దాని ప్రభావం ఎన్నాళ్లు ఉంటుందో చెప్పలేం.ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టి ఇరాన్‌ను దెబ్బతీసినందుకు గాను ఇరాన్ కూడా గట్టిగానే ఎదురిస్తోంది. అంతు చూస్తామని అమెరికాను హెచ్చరి స్తోంది. తమకు నాలుగు వేల కిలోమీటర్ల దూరంలోని డిగో గార్షియా మీద ఇరాన్ చేసిన దాడిని తక్కువగా అంచనా వేయటం తగదని అమెరికా పూర్వ అధ్యక్షుడు బిల్ క్లింటన్ ప్రస్తుత అధ్యక్షుడు ట్రంప్‌కు హితవు పలుకుతున్నాడంటే ఇక పైనైనా ఆచితూచి నిర్ణయం తీసుకోవాల్సిన ఆవశ్యకతను చెప్పడమే! అత్యంత అధునాతన ఎఫ్ 35 యుద్ధ విమానంపై ఇరాన్ దాడి చేసిందన్న వార్త ప్రపంచ దేశాలను ఉలికిపాటుకు గురిచేసింది. యుద్ధ తంత్ర నిపుణులు ఇరాన్ బలిమి లెక్కిం పులో అమెరికా వ్యూహాన్ని తప్పుపట్టారు. తాజా వ్యూహంలో హర్మూజ్ జలసంధి ఇరాన్ పట్టు సడలించేందుకు ట్రంపు నానా యాతన పడుతున్నారు. అది సాధ్యం కావడం లేదు. ఇరాన్ తో సత్సంబంధాలు నెరపుతున్న భారత్ వంటి దేశాల నౌకలకే సేఫ్ ప్యాసేజ్ లభించింది. అయినా ప్రపంచవ్యాప్తం గా ఉన్న చమురు సంక్షోభంలో భారత్ కూడా చిక్కుకోక తప్పడంలేదు. కొన్ని నౌకలు భారతీయ పోర్టులకు చేరినా దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల కొరత బ్లాక్ మార్కెట్, రవాణా వాహనాలు చార్జీలు పెంపు వంటి అంశాల నుంచి ఎప్పటికి సాధారణ స్థాయికి చేరుకుంటుందో చెప్పలేం. హర్మూజ్ జలసంధి ఇరాన్ పట్టు నుంచి తప్పించడానికి వెళ్తున్న యుద్ధ విమానాలకు శ్రీలంక అనుమతి నీయకపోవడంతో అమెరికా ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. హర్మూజ్ పై సైనిక చర్యకు ముందుకు రాని నాటో కూటమి దేశాలతో, తమ భద్రతను తామే ఏర్పాటు చేసుకోవాలని ట్రంప్ చేతులెత్తేశారు. ఆయన నిర్ణయాలకు మిత్ర దేశాల వత్తాసు లభించడం లేదు. ఇరాన్ వార్ కారణంగా ఖతార్ ఎల్ఎన్జి ఎగుమతులకు 5 ఏళ్ల పాటు దారి దొరికే పరిస్థితి లేదని తేలిపోయింది. ఇరాన్, అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం మానవ రహిత కార్యాచరణగా సాగుతోంది. కేవలం ఆయా దేశాల మౌలిక వనరుల విచ్ఛిత్తి పైనే దాడిగా చెప్పుకోవాలి. నెల రోజులుగా జరుగుతున్న యుద్ధాన్ని విశ్లేషిస్తున్న వారెవరైనా ఈ యుద్ధం ఆగేందుకు దారి లేదని, ఆపేందుకు ఎవరూ ముందుకు రావడంలేదని వారి వైఖరులే స్పష్టపరుస్తున్నాయి. తాజాగా ఇరాన్ అమెరికా ఉద్రిక్తతలు హిందూ మహా సముద్రానికి విస్తరించాయి. అమెరికా వ్యూహాత్మక సైనిక స్థావరం డిగో గారియాను ఇరాన్ లక్ష్యం చేసుకోవడంతో అమెరికాలో కలవరం బయలుదేరింది. ఇరాన్ వద్ద ఇలాంటి శక్తివం తమైన బాంబులున్నట్లు అంచనా వేయడంలో అమెరికా దాదాపు విఫలమైనట్లే. ఇప్పుడు అమెరికా ఆత్మరక్షణలో పడిపోయింది. అయినా ట్రంప్ తన అహంకారాన్ని వీడడం లేదు. యురేనియం శుద్ధి చేసే సామర్థ్యం ఇరాన్‌కు లేదని, అలాగే బాలిస్టిక్ క్షిపణులు తయారు చేసే సామర్థ్యం కూడా లేకుండా చేసి తాము విజయం సాధించినట్లేనని ఈ మధ్యనే ఇజ్రాయిల్ ప్రధాని బెంజి మెన్ నెతన్యాహు ఒక సందర్భంలో సంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్‌ను అణ్వస్త్ర తయారీ వరకు వెళ్లకుండా చేయడమే తమ అంతిమ లక్ష్య మని అమెరికా ఇజ్రాయిల్ ప్రకటించుకున్నాయి. అదే నిజమైతే ఇప్పుడు వాళ్ళ ఆ దిశగా విజయం సాధించినట్లే. ఇజ్రాయిల్ లక్ష్యం అదే అయినప్పుడు మరికొంత కాలం యుద్ధాన్ని సాగతీయడం ఉభయులకూ, ఈ ప్రపంచానికీ మంచిది కాదు. టెహ్రాన్‌పై అమెరికా– ఇజ్రాయిల్ సంయుక్తంగా చేపట్టిన యుద్ధం 34వ రోజుకు చేరుకుంది. ఇరుదేశాల పరస్పర దాడుల వల్ల పశ్చి మాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఇస్లామిక్ రిపబ్లిక్‌పై అమెరికా జరిపే ఏ భూతల దాడినైనా ఎదుర్కోవ డానికి సిద్ధంగా ఉన్నామని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహ మ్మద్ బాగేర్ గాలిబాఫ్ ప్రకటించారు. ఇందుకోసం 7 మిలియన్ల ఇరానీయులు సిద్ధంగా ఉన్నారని ప్రకటించారు. అమెరికాతో సంప్రదింపుల భాగస్వామిగా పేరు వినిపిస్తున్న మహమ్మద్ బఘేర్ ఖాలిబాఫ్, యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి అమెరికాకు సవాలు విసురుతూ వరుసగా ఆన్‌లైన్ పోస్టులు పెడుతున్నారు. అమెరికా– ఇజ్రాయిల్ తమపై అకారణంగా దాడులు చేస్తున్నాయని ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడుల కారణంగా దెబ్బతిన్న మౌలిక సదుపాయాలను తిరిగి పునరు ద్ధరించడానికి నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందుకోసం దేశవ్యాప్త కార్యక్రమం చేపట్టాలని నిర్దేశించారు. అమెరికా– ఇజ్రాయిల్ తమ దేశంపై కొనసాగిస్తోన్న నీచమైన, దురాక్రమణ దాడులను మొజ్తాబా తీవ్రంగా ఖండించారు. ఇరాన్ అభివద్ధిని విస్తరించడం, ఉజ్వల భవిష్యత్తుకు ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మొత్తంగా అమెరికాను ఎదిరించే సాహసం ఇరాన్ చేస్తోంది. ఇది అమెరికాకు ముఖ్యంగా ట్రంప్‌కు గుణపాఠం కావాలి.

# రైతులకు అండగా
# జమ్మికుంట "కృషి విజ్ఞాన కేంద్రం"







పట్టణీకరణ, పారిశ్రామికీకరణ శరవేగంగా దూసుకెళ్తున్న ప్రస్తుత తరణంలో కూడా గ్రామీణ భారత మంతా ఇప్పటికి వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత వృత్తులపైనే మను గడను కొనసాగిస్తుందనడంలో ఎలాంటి సందేహంలేదు.

స్వాతంత్ర్యానంతర కాలంలో దేశంలో గ్రామీణ వ్యవస్థ బలంగా రూపొందడానికి కారణం వ్యవసాయ రంగం అనే చెప్పుకోవాలి. అందుకే మహాత్మా గాంధీ లాంటి వారు దేశంలో సమగ్ర గ్రామీణాభివృద్ధి జరిగి,గ్రామ స్వరాజ్యం ఏర్పడాలని తపించారు.

ఈ నేపథ్యంలోనే అనంతర కాలంలో దేశవ్యాప్తంగా కొందరు విద్యావంతులు సామ్యవాద రాజకీయాల పట్ల ఆకర్షితులై తమ ప్రాంతాల్లోని గ్రామీణ సామాజిక,ఆర్థిక,రాజకీయ పరిస్థితులపై అధ్యయనం జరిపి,గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరి చేందుకు స్వచ్ఛంద సేవకు పూనుకుని తమ కార్యాచరణను అమలు చేశారు. ఆ విధంగా కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పాత తాలూకా లోని పోతిరెడ్డి పల్లి(కల్లుపల్లి) గ్రామానికి చెందిన పరిపాటి జనార్ధన్ రెడ్డి ఆలోచనల నుండి ఆవిర్భవించిన గ్రామ నవ నిర్మాణ సమితి అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా జమ్మికుంట కేంద్రంగా ఏర్పడిన"కృషి విజ్ఞాన కేంద్రం(కెవికె) కరీంనగర్ జిల్లాలోని రైతాంగానికి అండగా నిలుస్తూ,ఆధునిక శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయం ముందుకు నడిచేందుకు తమ సంస్థ ద్వారా గత ముప్పై నాలుగేళ్లుగా స్వచ్ఛంద సేవలను అందిస్తుంది. కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న స్వచ్ఛంద సేవలను చర్చించడానికి ముందు,ఈ సంస్థ వ్యవస్థాపకులు పరిపాటి జనార్ధన్ రెడ్డి గురించి కొంత తెలుసుకోవాలి.

ఉన్నత విద్యావంతుడైన పరిపాటి జనార్ధన్ రెడ్డి తన అన్న పరిపాటి ఉమారెడ్డి నుండి సోషలిస్ట్(సామ్యవాద) భావజాల స్ఫూర్తిని పొందాడు. "సమత-సంపన్నత" అన్న సోషలిస్ట్ ప్రధాన ఆశయాన్ని అవగాహన చేసుకున్నాడు.దేశంలో సోషలిస్ట్ నేత జయప్రకాశ నారాయణ ప్రారంభించిన సంపూర్ణ విప్లవ పోరాటానికి ఆకర్షితుడైనాడు.తద్వారా ప్రముఖ సోషలిస్ట్ నాయకుడు జార్జ్ ఫెర్నాండెజ్ కు సన్నిహితునిగా మారి 1975 లో ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా పోరాడి అజ్ఞాత జీవితాన్ని, జైలు జీవితాన్ని గడిపాడు.అంతకు ముందే 1969 తొలి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొని కూడా జైలు జీవితాన్ని గడిపాడు.

అతి చిన్న వయస్సులోనే హుజూరాబాద్ పంచాయతీ సమితి అధ్యక్షునిగా ఎన్నికై చరిత్రను సృష్టించాడు.1972,78 లలో రెండు సార్లు కమలాపూర్ శాసన సభ్యునిగా ఎన్నికైనారు.జీవితాంతం రాజకీ యంగా కాంగ్రెస్‌ను వ్యతిరేకించారు. అనంతర కాలంలో కె.జి.కన్న భీరన్, ప్రొ.కేశవరావు జాదవ్ లాంటి వారితో కలిసి పౌరహక్కుల ఉద్యమంతో పాటు తెలంగాణ ఉద్యమాల్లో కలిసి నడిచాడు.

1964-65 విద్యా సంవత్సరంలో జమ్మికుంట పట్టణంలో ఆదర్శ ప్రైవేట్ డిగ్రీ కళాశాల ఏర్పాటులో జనార్ధన్ రెడ్డి కీలక పాత్ర నిర్వహించారు.జమ్మికుంట పట్టణంలోనే హిందూ కుష్టు నివారణ కేంద్రాన్ని 1968 లోనే స్వచ్ఛంద సంస్థ గా ఏర్పాటు చేసిన జనార్ధన్ రెడ్డి ఎంతో మంది కుష్టు రోగులకు పునరావాసం కల్పించడమే గాకుండా వందలాది మంది యువకులకు ఉపాధిని కల్పించారు. ఈ కేంద్రాన్ని కొంతకాలం వావిలాల గ్రామానికి విస్తరిం చారు. ఇప్పుడు ఇవి రెండు ఆచరణలో లేవు. అలాగే, గ్రామ స్వరా జ్యం లక్ష్యంగా 1974లో హుజూరాబాద్ పట్టణ కేంద్రంగా" గ్రామ నవ నిర్మాణ సమితి" ని ఏర్పాటు చేసి వందలాది మంది యువతీ యువకులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులపై చైతన్యాన్ని కలిగించారు.అనేకే మందిని స్వచ్ఛంద సేవలో భాగస్వాము లను చేశారు,వీరిలో కొందరికి ఉపాధి అవకాశాలను కల్పించారు. పరి పాటి జనార్ధన్ రెడ్డి 2022లో 87 ఏళ్ల వయస్సులో మరణించారు. ఆయన విగ్రహాన్ని కృషివిజ్ఞాన కేంద్ర ప్రాంగణంలో అప్పటి హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆవిష్కరించారు. అలాంటి గ్రామ నవ నిర్మాణ సమితి అన్న స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పరిపాటి జనార్ధన్ రెడ్డి వ్యవస్థాపకుడు గా 1992 లో జమ్మికుంట పట్టణ కేంద్రంగా "కృషి విజ్ఞాన కేంద్రం"ప్రారంభమైంది.

భారత వ్యవసాయ పరిశోధన మండలి, భారత వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖల సహకారంతో వ్యవసాయ పరిశోధన సంస్థలకు,వ్యవసాయ విస్తరణ సంస్థలకు,రైతులకు అనుసంధాన కర్తగా ఈ కృషి విజ్ఞాన కేంద్రం పని చేస్తుంది.

నాబార్డ్ సహకారంతో రైతులకు వ్యవసాయ సాగు పద్ధతులపై ఆధునిక సాంకేతికను అందించడం,భూసార పరీక్షలు నిర్వహించి, సంబధిత భూముల్లో సాగు చేసే పంటల గురించి వివరించడం,రైతు శిక్షణా తరగతులు నిర్వహించడం,రైతులతో చర్చించి ఉత్పత్తి దారుల సంఘాలను ఏర్పాటు చేయడం వంటి వ్యవసాయ సంబధిత విషయాల్లో కృషివిజ్ఞాన్ కేంద్రం పనిచేస్తుంది.అలాగే ఉద్యానవనాల పెంపకం, కూరగాయలు, పండ్లు, పూలు ఉత్పత్తి లాంటి విషయాలపై అవగాహన కలిగించడంతోపాటు మహిళా సాధికారిత కార్యక్రమంలో భాగంగా గ్రామీణ యువతులకు టైలరింగ్, బ్యూటీపార్లర్ లాంటి విషయాల్లో శిక్షణ ఇచ్చి, వారికి ఉపాధి అవకాశాలను అన్వేషించడం, మత్స్య విభాగం కింద చేప పిల్లలు, గిరిరాజ కోడిపిల్లల పెంపకం, వర్మీ కంపోస్ట్ తయారీ లాంటి విష యాలలో అవగాహన కల్పిస్తుంది.

ఇటీవల నేను,సైదాపూర్ మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు పొడిశెట్టి వెంకటరాజం,మాణిక్యాపూర్ గ్రామ సర్పంచ్ రాజయ్య తో కలిసి ఇటీవల జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించి నప్పుడు సీనియర్ వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ నీలం వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ"తమ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వచ్చే మూడేళ్ల కాలపరిమితిలో అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ సహకారంతో 16 గ్రామాల్లోని ఆరు వేల ఎకరాల్లో పదివేల మంది రైతులతో సేంద్రీయ వ్యవసాయ ప్రదర్శన క్షేత్రాలు నిర్వహించనున్నట్లు వివరించారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలను దృష్టిలో పెట్టుకుని పత్తి పంట సాగును తగ్గించి,పప్పు దినుసుల పంటను ప్రోత్సహించే క్రమంలో తమ కేంద్రం పెసర లో పల్లాకు తెగులును తట్టుకునే డబ్ల్యూ జిజి-42 అనే నూతన రకాన్ని 12.25 క్వింటాళ్ళు ఉత్పత్తి చేసి 167 మంది రైతులకు పంపిణీ చేసినట్లుగా ఆయన తెలిపారు. ఈ విధంగా వరి,కంది,పెసర పంటల్లో నూతన రకాలను ఉత్పత్తి చేసి తెలంగాణ,ఆంధ్రప్రదేశ,కర్ణాటక రాష్ట్రాల్లోని రైతులకు తమ కేంద్రం ద్వారా సరఫరా చేయడం జరిగిందని డాక్టర్ వెంకటేశ్వర్ రావు తెలిపారు. అలాగే కూరగాయల నారును పెంచి, మూడు జిల్లాల్లోని 825 మంది రైతులకు సరఫరా చేశారు. భూసార పరీక్షా కేంద్రం, మొబైల్ సాయిల్ టెస్టింగ్ కిట్ ద్వారా 625 మట్టి నమూనా లను పరీక్షించి భూసార పరీక్షా ఫలితాలను రైతులకు అందించా మని ఆయన చెప్పారు. డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ సౌజన్యంతో ఆగ్రో ఫారెస్ట్రీ ప్రాజెక్ట్ ద్వారా 452 మంది రైతులకు చెందిన 982.5 ఎకరాల్లో మామిడి, జామ, బాంబూ, టేకు, మలబారి వేప,తుమ్మ రకాలను నాటించారు. మత్స్య విభాగం కింద ఎనిమిది నూతన వ్యక్తిగత చేపల కేంద్రాలు, ఐదు క్యాప్టివ్ నర్సరీ కేంద్రాలకు రెండు లక్షల ముప్పై ఐదు వేల చేప పిల్లలను, నెల రోజు వయస్సు గల 6800 గిరిరాజ, రాజశ్రీ కోడి పిల్లలతో పాటు 740 క్వింటాళ్ల వర్మీ కంపోస్ట్, 3.75 క్వింటాళ్ల వర్మి కల్చర్ సరఫరా చేశారు,అలాగే అగ్రికల్చర్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆర్థిక సహకారంతో 128 మంది యువకు లకు చేప పిల్లల పెంపకంపై శిక్షణ ఇచ్చారు. షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక ద్వారా సైదాపూర్ మండలం లస్మక్కపల్లి గ్రామానికి చెందిన 23 మంది మహిళలకు కుట్టు మిషన్లు అందించి వారి ఆర్థిక స్వావలంబన కోసం ప్రోత్సహించడం జరిగింది.మహిళల్లో స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు శాయంపేట, మానకొండూర్ గ్రామాల్లో రెండు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రారంభించినట్టుగా విజ్ఞాన కేంద్రం సీనియర్ వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ నీలం వెంకటేశ్వర్ రావు వివరించారు. వ్యవసాయ సాంకేతిక విషయాలను తాము వాట్స్ అప్ మెసేజ్ ద్వారా ఎప్పటికప్పుడు రైతులకు చేరవేస్తుంటామని ఆయన పేర్కొన్నారు.జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో జె.విజయ్ సేద్య విభాగ శాస్త్రవేత్తగా, డి.శ్రీనివాసరెడ్డి, సస్య రక్షణ విభాగ శాస్త్రవేత్తగా, జి. వేణుగోపాల్,ఉద్యాన విభాగ శాస్త్రవేత్తగా, ఎ.ప్రశాంతి,గృహ విజ్ఞాన విభాగ శాస్త్రవేత్తగా, డాక్టర్ ఎల్.మహేష్, వ్యవసాయ విస్తరణ విభాగం శాస్త్రవేత్తగా, జి.ప్రభాకర్,మత్స్య విభాగం శాస్త్రవేత్తగా, కే.సుప్రజ,లాబ్ టెక్నీషియన్‌గా, బి.ఆర్.సింగ్,ఫార్మ్ మేనేజర్‌గా సేవలు అందిస్తున్నారు. రాను న్న రోజుల్లో జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా కరీంన గర్ జిల్లా రైతాం గానికి ఆధునిక సాంకేతిక విష యాల్లో మరిన్ని అభివృద్ధి కర మైన స్వచ్ఛంద సేవలు అందాలని ఆశిద్దాం...





ఆవునూరి సమ్మయ్య
ఫ్రీలాన్స్ జర్నలిస్ట్

# గౌరవప్రదమైన అస్తిత్వం : అవమానకర ఇంటి పేర్ల నుండి విముక్తి ఎప్పుడు?



విశ్వ జంపాల
7793968907


భారతీయ సమాజంలో 'పేరు' అనేది కేవలం ఒక సంబోధన మాత్రమే కాదు, అది ఒక వ్యక్తి యొక్క ఆత్మగౌరవానికి ప్రతిరూపం. కానీ, దురదృష్ట వశాత్తు మన దేశంలో, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో కొన్ని వందల కుటుంబాల ఇంటి పేర్లు వింటుంటే సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయి. కుక్కల, దొంగల, పందుల, లంజ పెల్లి, ముష్టి, వెలి వంటి పేర్లు ధరిం చడం ఆ వ్యక్తుల తప్పు కాదు.. అది ఒకనాటి సామాజిక అణచివేతకు, వివక్షకు నిలువుటద్దం.

## అస్తిత్వ వేదన – పేరులో ఏముంది?

"పేరులో ఏముంది?" అని షేక్స్పియర్ అనవచ్చు కానీ, ప్రతి నిమిషం తన ఇంటి పేరును చెప్పడానికి సిగ్గుపడుతూ, అవమానంతో కుంచించుకుపోయే వ్యక్తిని అడిగితే తెలుస్తుంది ఆ వేదన ఏంటో. పాఠశాలల్లో విద్యార్థులు, ఆఫీసుల్లో ఉద్యోగులు తమ ఇంటి పేరు చెప్పాల్సి వచ్చినప్పుడు ఎదుటివారు నవ్వడం లేదా వెటకారంగా చూడ టం వల్ల తీవ్రమైన మానసిక ఒత్తిడికి (Psychological Trauma), సామాజిక హేళన గురవుతున్నారు. చాకలి, మంగలి, కుమ్మరి, మాల, మాదిగ, పిచ్చకుంట్ల వంటి కులాల పేర్లనే ఇంటి పేర్లుగా మార్చడం వెనుక ఒకప్పుడు ఉన్న వర్ణ వివక్ష స్పష్టంగా కనిపిస్తుంది. ఈ పేర్లు వివక్షకు చిహ్నాలు నేటికీ కొనసాగుతున్నాయి. ఇది రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 21 (గౌరవప్రదమైన జీవన హక్కు) కు భంగం కలిగించడమే.

## చారిత్రక అన్యాయం – ఆధునిక ప్రజాస్వామ్యం

ఒకప్పుడు ఆధిపత్య వర్గాలు కొన్ని వర్గాలను తక్కువ చేసి చూపడానికి, వారిని కించపరచడానికి ఇటువంటి అసభ్యకరమైన పేర్లను స్థిరపరిచాయి. కానీ, మనం ఇప్పుడు 21వ శతాబ్దంలో, ఒక స్వతంత్ర ప్రజాస్వామ్య దేశంలో ఉన్నాం. "అసభ్య పేర్లు, ఇంటిపేర్లు మా వారస త్వం కాదు-శతాబ్దాల అణచివేతకు నిలువుటద్దం!" మేధావులు, విద్యా వంతులు ఆలోచించాల్సింది ఒక్కటే, ఒక వ్యక్తి తన ప్రమేయం లేకుండా సంక్ర మించిన పేరు వల్ల జీవితాంతం ఎందుకు అవ మాన పడాలి? పాత కాలపు ఆచారాలను గౌరవిం చడం వేరు, ఒక మనిషిని పశువులతోనో, అసభ్య పదజాలంతోనో పోల్చే పేర్లను మోయడం వేరు.



"అసభ్య ఇంటిపేర్ల మార్పు అనేది వ్యక్తిగత విషయం కాదు.. అది సామాజిక పునర్నిర్మాణంలో ఒక భాగం."

## ప్రజల డిమాండ్ – చట్టబద్ధమైన పరిష్కారం

కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయాన్ని కేవలం ఒక చిన్న సమస్యగా చూడకుండా, ఒక సామాజిక రుగ్మతగా పరిగణించాలి. ప్రస్తుతం పేరు మార్చుకోవాలంటే గెజిట్ నోటిఫికేషన్, కోర్టు అఫిడవిట్లు వంటి సుదీర్ఘ ప్రక్రియ ఉంది. అసభ్యకరమైన, కుల వివక్షతో కూడిన ఇంటి పేర్లు ఉన్న వారికి 'ఫాస్ట్ ట్రాక్' పద్ధతిలో ఉచితంగా పేరు మార్చుకునే వెసులుబాటు కల్పించాలి. అగౌరవంగా ఉన్న ఇంటి పేర్లను తొలగించి, వారి ఇష్టప్రకారం గౌరవప్రదమైన పేర్లను పెట్టుకునేలా ప్రత్యేక చట్టం తీసుకురావాలి. పాఠశాల రికార్డుల్లోనే ఇటువంటి పేర్లను మార్చుకునే అవకాశం కల్పిస్తూ విద్యార్థులకు భరోసా ఇవ్వాలి. విద్యాసంస్థల్లో విస్తృతమైన అవగాహన కల్పించే కార్యక్రమాలు రూపొందించి అమలు చేయాలి.

## ముగింపు

"శరీరానికి తగిలిన గాయం మానుతుందేమో కానీ, ఇంటిపేరు ద్వారా అనుక్షణం తగిలే అవమానపు గాయం ఆత్మను దహించివేస్తుంది. ఆ గాయానికి మందు.. పేరు మార్పు కాదు, సమాజపు చూపు మార్పు." "ఒక వ్యక్తిని పశువుగానో, బానిసగానో పిలవడం సంప్రదాయం అనిపించుకోదు.. అది వ్యవస్థీకృత నేరం. ఆ నేరాన్ని సరిదిద్దాల్సిన బాధ్యత ఆధునిక ప్రభుత్వంపై ఉంది." "మనం మన పిల్లలకు వందల ఎకరాల ఆస్తి ఇవ్వలేకపోవచ్చు, కానీ ఎక్కడికి వెళ్లినా తలెత్తుకుని చెప్పుకునే ఒక 'గౌరవ ప్రదమైన పేరు'ను ఖచ్చితంగా ఇవ్వాలి." "భాషలో అసభ్యత ఉంటేనే తొలగిస్తాం.. మరి మనిషి అస్తిత్వంలోనే అసభ్యతను నింపిన ఇంటిపేర్లను ఎందుకు భరిస్తున్నాం?" "రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ అంటే కేవలం ఓటు వేయడం కాదు.. తనను తాను గౌరవప్రదంగా పిలుచుకునే స్వేచ్ఛ కూడా!" "అసభ్య ఇంటిపేర్ల మార్పు అనేది వ్యక్తిగత విషయం కాదు.. అది సామాజిక పునర్నిర్మాణంలో ఒక భాగం." "ప్రభుత్వ రికార్డుల్లో పేరు మార్పుకు అయ్యే ఖర్చు కంటే, ఆ పేరు వల్ల ఒక పౌరుడు కోల్పోయే ఆత్మవిశ్వాసం విలువ చాలా పెద్దది." భావి భారత పౌరుడు తన పేరును గర్వంగా చెప్పుకోవాలి కానీ, తలదించుకుని కాదు. "కుక్కల" కాస్త "కుశల" గా, "దొంగల" కాస్త "దొంతి" గా మారడంలో తప్పు లేదు. అసభ్యతను సంప్రదాయంగా మోయాల్సిన అవసరం లేదు. మేధావులు, రాజకీయ నాయకులు, యువత ఏకమై ఈ అదృశ్య వివక్షపై పోరాడాలి. అప్పుడే నిజమైన సామాజిక సమన్యాయం జరుగుతుంది.

వాసకర్త : విశ్వ సమాజం వ్యవస్థాపకులు




## దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శం

**బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పెద్దపల్లి, ఏప్రిల్ 02 : దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శమని బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి తెలిపారు. శుక్రవారం బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య 99వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేలకొరిగిన తొలి అమరుడని, నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని , ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు , జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## పోరాట స్ఫూర్తికి ప్రతీక దొడ్డి కొమురయ్య

**- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**- ఐడీఓసీలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 3 : పోరాట స్ఫూర్తికి ప్రతీక దొడ్డి కొమురయ్య అని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం నిర్వహించగా, అదనపు కలెక్టర్ హాజరై దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి అధికారులతో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తిని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి సౌజన్య, ఉద్యానవన శాఖ జిల్లా అధికారి శరత్, ఎగుట్ల కనకయ్య, నాగం కుమార్, చిమల్ల మల్లేశం, స్తంబ లచ్చయ్య, వేముల నాగ రాజు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పాపన్నపేట మండలంలో నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మెదక్, ఏప్రిల్ 03 : పాపన్నపేట మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నాయకుల కూతురు, కుమారుల,వివాహానికి శుక్రవారం రోజు మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి,మాజీ సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డిలు హాజరై వధూ వరులను ఆశీర్వదించారు. పాపన్నపేట మంజీరా గార్డెన్ లో మిన్పూర్ మాజీ ఎంపీటీసీ బీస గోపాల్ కుమారుడు సంతోష్ కుమార్, సుధారాణిల వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అంతకుముందు ఎనీకేపల్లి గ్రామానికి చెందిన బద్రిలక్ష్మణ్ కూతురు వివాహానికి, అలాగే అబ్లా పూర్ గుండయ్య కుమారుడి వివాహానికి హాజరై ఆశీర్వదించారు. వీరివెంట మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కుమ్మరి జగన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచ్‌లు గురుమూర్తి గౌడ్,లింగా రెడ్డి, శ్రీనాథ్ రావు,మల్లేశం, నాయకులు దుర్గయ్య,ఏసు, కిరణ్,తాడేపు సోములు అనిల్ రెడ్డి,సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శిక్షణ కలెక్టర్ కు ఘనంగా వీడ్కోలు

**-టెన్నిస్ కుటుంబాన్ని ఇచ్చిన వెంకటేశ్వర స్వామికి పాదాభివందనాలు**

**- శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పాల్వంచ, ఏప్రిల్ 3 : భద్రాద్రి–కొత్తగూడెం జిల్లా, పాల్వంచ పట్టణ శ్రీనివాస్ కాలనీ మినీ స్టేడియం టెన్నిస్ క్రీడా మైదానంలో శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మకు గురువారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ మాట్లాడుతూ భగవాన్ వెంకటేశ్వర స్వామి టెన్నిస్ కుటుంబాన్ని అందించి, పని ఒత్తిడిని అధికమించే శక్తిని ఇచ్చారన్నారు. భగవాన్ వెంకటేశ్వర స్వామి పాదాల వద్ద కోచ్ డానియల్ రాంబాబు ఆధీనములో టెన్నిస్ శిక్షణ కూడా పొందే అన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారు డాక్టర్ యుగంధర్ రెడ్డి, జిల్లా యువజన, క్రీడల అధికారి పరంధామ రెడ్డి, సెక్రటరీ భాస్కర్, చీఫ్ కోచ్ అన్నం వెంకటేశ్వర్లు, సీనియర్ క్రీడాకారులు ఆధ్వర్యంలో మెమొంటో అందజేసి శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టెన్నిస్ క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య చరిత్రను భావితరాలకు అందిద్దాం...

**- ఇన్చార్జి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రమాదేవి**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, ఏప్రిల్ 3 : తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వీరుడు, తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రను భావితరాలకు అందించాలని ఇన్చార్జి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రమాదేవి అన్నారు. దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు ఆసిఫాబాద్ మున్సిపల్ వైస్ పర్సన్ మెంబ్రే ఆకాష్, మాజీ ప్రజా ప్రతినిధులు అరిగెల నాగేశ్వరరావు, మల్లికార్జున్, వెనుకబడిన తరగతుల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించారని



తెలిపారు. ఆనాటి భూస్వాముల ఆగడాలను ఎదిరించి పోరాడి ప్రజలలో చైతన్యం తీసుకువచ్చారని, దొడ్డి కొమురయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. మహనీయులు అందించిన సేవలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని, మహనీయుల జయంతి వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈ ఈ సిద్ధిక్, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటాలకు స్ఫూర్తి దొడ్డి కొమ్మురయ్య

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జనగామ, ఏప్రిల్ 3 : దొడ్డి కొమురయ్య... తెలంగాణ తొలి విప్లవ వీరుడు అని... జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయం లో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమరయ్య జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... భూమి, భుక్తి, విముక్తి కోసం ప్రజల్లో స్ఫూర్తి నింపారని అన్నారు. సాయుధ పోరాటంలో కొమురయ్య వీర మరణం పొందడంతో గ్రామల్లోని ప్రజల్లో చైతన్యం కలిగి, తెలంగాణ ఉద్యమాలకు నిజాం పాలనపై పోరాటాలు కొనసాగించడానికి స్ఫూర్తిగా దొడ్డి కొమురయ్య నిలిచారన్నారు.అనంతరం జిల్లాలోని వివిధ బిసి సంఘాల నాయకులు దొడ్డి కొమురమ్య చిత్రపటానికి పూలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిబిజిడిఓ





యం. లక్ష్మీనర్సింహ రావు, ఎబిసీడిఓ రవిందర్, జిల్లాలోని వివిధ కుల సంఘాల నాయకులు డి. మల్లికాంబ, జె.మల్లేష్, కె.రమేష్, యస్.అంజనేయులు, వి. చక్రపాణి, యం.సాంబయ్య, పి.హరీష్, బి.వెంకయ్య మల్లయ్య, యన్. కుమారస్వామి, సిహెచ్. వీరస్వామి, గోప ఫండర్ జిల్లా అధ్యక్షులు కె. పరుశరాములు, మేకల సమ్మయ్య, ఎం కృష్ణమూర్తి ,డి సిద్దయ్య గౌడ్, యం.శ్రీనివాస్, కె. మధుసుధన్, ఎన్.సోమయ్య, బి.సిద్దలు, వివిధ దీజ కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కోసం పనిచేసే నాయకులు మన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

**- ఆరోగ్య భద్రతనిస్తూ మెరుగైన వైద్యాన్ని అందించేది ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసీ,**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్ 3 : అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూస్తున్న ఇద్దరూ లబ్ధిదారులకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించిన ఎల్ఓసీ పత్రాలను ఈరోజు చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన లబ్దిదారులకు అందజేశారు. ఎల్వోసీ పత్రాల అందజేతలో భాగంగా 131 కుత్బుల్లాపూర్ డివిజన్ లబ్ధిదారుడు తోట నాగేశ్వర రావు తండ్రి టీ. రామదాసు కు 1,50,000/- (లక్ష యాభై వేల రూపాయలు) మంజూరు కాగా మరొక లబ్ధిదారుడు 127 - రంగారెడ్డి నగర్ డివిజన్ కు చెందిన ఎం. నర్సింగ్ రావు తండ్రి ఎం.ఆనంద్ రావుకు 2.00 లక్షలు (రెండు లక్షల రూపాయలు) మంజూరైన ఎల్వోసీ పత్రాలను ఆయా డివిజన్లకు



చెందిన నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సుధాకర్, కిషోర్ చారి, నార్లకంటి బాలయ్య, జల్ద లక్ష్మీ నారాయణ, ఎర్వ సాయి కిరణ్ (బంటి), ఎండీ. నసీరుద్దీన్, ఆంజనేయులు, రమణా రెడ్డి, కొత్త నర్సింహా రెడ్డి, కళ్లెం శ్రీనివాస్, రహీం, అల్లావుద్దీన్, డీజే.రమేష్, తిమ్మయ్య, రాంచందర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.





# మానవ సేవయే మాధవ సేవగా చలివేంద్రాల ఏర్పాటు జరగాలి

**బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్ 3 : గాజుల రామారం డివిజన్ హెచ్ఏఎల్ కాలనీలో లలితా భక్త మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివెంద్రాన్ని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో చలివేంద్రాల ఏర్పాటు ద్వారా దాహార్తిని తీర్చడం మాధవ సేవతో సమానమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగన్, లలితా భక్త మండలి సభ్యులు ప్రమీలా, లక్ష్మీ సామ్రాజ్యం, విజయలక్ష్మి, కళ్యాణి, అనిత, ధనలక్ష్మి, సంధ్య, సుమతి, అరుణ, భారతి, కాలనీవాసులు ఆంజనేయులు, వీరయ్య చౌదరి, పానకాలు, సుమన్, మహేష్, మధుసూదన్ రావు, మూర్తి, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, సుంకరి చందు, చెట్ల వెంకటేష్, బోయిని మహేష్, చిన్న చౌదరి, రాములు గౌడ్, చంద్ర శేఖర్ గౌడ్, నవీన్ దండుగుల, మల్లేష్, సంగమేష్, ప్రసాద్, శివా నాయక్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికి ఆదర్శ ప్రాయం



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్ 3 : దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆర్.ఎస్. చంద్రావతి, జిల్లా రెవిన్యూ అధికారి జ్యోతి ప్రజ్వలన చేసి దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టి ఝాన్సీ రాణి, మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య రైతుల హక్కుల కోసం పోరాడరని, 1946లో జరిగిన తెలంగాణ రైతాంగ పోరాటంలో ఆయన కీలక పాత్ర పోషించారు. అన్యాయానికి వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం మనందరికీ స్ఫూర్తిదా యకం అని తెలిపారు. ఈ కార్యక్రమములో శ్రీ గొంగల్ల తిరుపతి వెంకటేష్ , ప్రధాన కార్యదర్శి, కురుమ సంఘం, మేడ్చల్–మల్కాజ్గిరి జిల్లా, దయ్యాల గట్టయ్య , ఉపా ధ్యక్షులు కురుమ సంఘం, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయ సిబ్బంది వెనుకబడిన తరగతుల వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# సుందిళ్ల లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న తాసిల్దార్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రామగుండం, ఏప్రిల్ 3 : సుందిళ్ల లక్ష్మీ నరసింహ స్వామిని అంతర్గాం నూకాంబిక అమ్మవారిని శుక్రవారం అంతర్గం తాసిల్దార్ తూం రవీందర్ పటేల్ ఉమాదేవి దంపతులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నామని తాసిల్దార్ తూం రవీందర్ పటేల్ ఉమాదేవి దంపతులు అన్నారు. ఈ సందర్భంగా కందుల సంతోష- కుమార్ దంపతులకు పెల్లిరోజు శుభాకాంక్షలు తెలుపుతూ తాసిల్దార్ రవీందర్ పటేల్ దంపతులు ఆశీర్వదించారు .







## భద్రాద్రి కలెక్టరేట్ లో దొడ్డి కొమరయ్య జయంతి

**- పాల్గొన్న కలెక్టర్ అంకిత్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి–కొత్తగూడెం, ఏప్రిల్ 3: వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారి పి.విజయలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం భద్రాద్రి కలెక్టరేట్ ఐడిఓసి కార్యాలయంలో దొడ్డి కొమరయ్య జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి జిల్లా కలెక్టర్ అంకిత్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు లు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్నారు. దొడ్డి కొమరయ్య జీవిత చరిత్ర భావితరాల వారికి ఆదర్శమని, ఆయన చేసిన పోరాటం, చూపించిన చొరవ నేటి తరం వారికి వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దూడల బుచ్చయ్య, కంచర్ల లింగయ్య,బైరి రవికుమార్, సాయికుమార్, దూడల కిరణ్, జిల్లా అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. బీసీ సంఘం నాయకులు కూడా మాట్లాడారు.

## టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శిక్షణ కలెక్టర్ కు ఘనంగా వీడ్కోలు

**- టెన్నిస్ కుటుంబాన్ని ఇచ్చిన వెంకటేశ్వర స్వామికి పాదాభివందనాలు. - శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పాల్వంచ, ఏప్రిల్ 3 : భద్రాద్రి–కొత్తగూడెం జిల్లా, పాల్వంచ పట్టణ శ్రీనివాస్ కాలనీ మినీ స్టేడియం టెన్నిస్ క్రీడా మైదానంలో శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మకు గురువారం ఘనంగా



వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ మాట్లాడుతూ భగవాన్ వెంకటేశ్వర స్వామి టెన్నిస్ కుటుంబాన్ని అందించి, పని ఒత్తిడిని అధికమించే శక్తిని ఇచ్చారన్నారు. భగవాన్ వెంకటేశ్వర స్వామి పాదాల వద్ద కోచ్ డానియల్ రాంబాబు ఆధీనములో టెన్నిస్ శిక్షణ కూడా పొందే అన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారు డాక్టర్ యుగంధర్ రెడ్డి, జిల్లా యువజన, క్రీడల అధికారి పరంధామ రెడ్డి, సెక్రటరీ భాస్కర్, చీఫ్ కోచ్ అన్నం వెంకటేశ్వర్లు, సీనియర్ క్రీడాకారులు ఆధ్వర్యంలో మెమొంటో అందజేసి శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టెన్నిస్ క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## కొండగట్టు హనుమాన్ జయంతి ఉత్సవాలను సందర్శించిన కలెక్టర్, ఎస్పీ

(ప్రజాలక్ష్యం బ్యూరో)

జగిత్యాల, ఏప్రిల్ 03 : జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఎప్పటికప్పుడు సమగ్ర ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ గురువారం రాత్రి కొండగట్టులో చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలను జిల్లా కలెక్టర్, ఎస్పీ అశోక్ కుమార్‌తో కలిసి పరిశీలించి, స్వాములకు భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణపై అధికారులకు సూచనలు చేశారు. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్, క్యూ లైన్లు, వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని పోలీస్ బృందం సీసీ కెమెరాలు ఫుటేజ్ లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల అదనపు (స్థానిక సంస్థల) కలెక్టర్ బి. రాజ గౌడ్, ఆలయ ఈవో అంజనా రెడ్డి, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ డిపిఓ మదన్మోహన్, తదితరులు పాల్గొన్నారు.



## కాశీ విశ్వేశ్వర అన్నపూర్ణ దేవాలయంలో సిపి దంపతుల పూజలు

(ప్రజాలక్ష్యం బ్యూరో)

రామగుండం, ఏప్రిల్ 3 : ఆబాది రామగుండంలోని స్వయంభు కాశీ విశ్వేశ్వర స్వామి అన్నపూర్ణాదేవి దేవాలయాన్ని సందర్శించి శుక్రవారం రామగుండం సిపి అంబర్ కిషోర్ దంపతులు అభిషేకం పూజలు నిర్వహించారు ఆలయ పోషకులు ఎస్ఆర్ఎం కన్స్ట్రక్షన్ అధినేత మాచిడి మహేందర్ గౌడ్ సిపి అంబర్ కిషోర్ దంపతులను పట్టు శాలువాలతో సన్మానించి స్వామివారి చిత్రపటాన్ని అందించారు ఈ పూజా కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు గొల్లపల్లి విజయచార్యులు కుసుమకుమారి మంగిలాల్ ఏ బి సి రెడ్డి ఆలయ నిర్వహకులు కొంక సాయికుమార్ నరేష్ ప్రదీప్ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టిపిసి, ఆర్ఇడి (దక్షిణ)గా అదనపు బాధ్యతలు స్వీకరించిన అజయ్ శర్మ

## కీలక రాష్ట్ర అధికారులతో సమావేశం



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)
కోల్ సిటి (గోదావరిఖని), ఏప్రిల్ 3: ఎన్‌టిపిసి దక్షిణ ప్రాంతంలో ఒక ముఖ్యమైన నాయకత్వ మార్పు చోటుచేసుకుంది. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఇంజనీరింగ్, క్వాలిటీ అండ్ ఇన్స్ పె క్షన్) అయిన అజయ్ శర్మ తక్షణమే రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (దక్షిణ)గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఎన్‌టిపిసిలో మూడు దశాబ్దాలకు పైగా అనుభవం ఉన్న అనుభవజ్ఞుడైన శర్మ, 1989లో ఎగ్జిక్యూటివ్ ట్రైనీగా తన వృత్తిని ప్రారంభించారు. అలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాలయం నుండి మెకానికల్ ఇంజనీరింగ్‌లో పట్టభద్రులై, ఫైనాన్స్‌లో ఎంబిఏ చేసిన ఆయన, దాద్రి అండ్ ఎన్‌టిపిసి ఓఎస్ బాయిలర్ హెడ్‌గా సిసి-ఇఓసి వంటి ప్రధాన ఎన్‌టిపిసి స్టేషన్లలో కార్యకలాపాలు, నిర్వహణ అండ్ ప్రాజెక్ట్ నాయకత్వంలో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఇటీవల ఆయన కహల్‌గావ్ ప్రాజెక్ట్ హెడ్‌గా పనిచేశారు. కాగా బాధ్యతలు స్వీకరించిన అనంతరంశర్మ తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఇంధన శాఖ) నవీన్ మిట్టల్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా శర్మ, ఫ్లెక్సిబుల్ ఆపరేషన్ అండ్ బాయిలర్ ట్యూబ్ వైఫల్యాలకు సంబంధించిన సాంకేతిక సమస్యలను పరిష్కరించడంలో ఎన్‌టిపిసి పూర్తి మద్దతుసహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలోని కీలక భాగస్వాములతో తన ప్రాథమిక సంప్రదింపులలో భాగంగా, ఆయన అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (పర్సనల్) దేవేంద్ర సింగ్ చౌహాన్, ని కూడా కలిశారు.

# 11వ వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే మురళి నాయక్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)
మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 03 : మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోనీ భవాని నగర్ 11వ వార్డులో మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్య మురళి నాయక్ ఉదయం విస్తృతంగా పర్యటించి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యముగా తాగునీటి సరఫరా,వీధి దీపాల ఏర్పాటు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు,సిసి రోడ్లు,డ్రైనేజీల నిర్మాణం పనులను పరిశీలించారు. స్థానిక ప్రజల అవసరాల మేరకు మౌలిక వసతులను కల్పించి ప్రజా సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వేసవికాలంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యన్ని ప్రదర్శిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. వార్డుల్లో ఎలాంటి సమస్యలు ఉన్న తక్షణమే పరిష్కరించే విధంగా చొరవ చూపాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన 99 రోజుల ప్రత్యేక కార్యచరణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కు అరులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. గ్రామ సభల్లో ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు ప్రజలకు సహకరిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ యొక్క వేసవి కాలంలో మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని తాగునీటి సమస్యలు ఉండకూడదని పట్టణ ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తిన అధికారులు వెంటనే ఆ యొక్క సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు అధికారులు ఎవరైనా సరే ప్రజలతో దూర్చుగా ప్రవర్తించిన దురుసుగా మాట్లాడిన వారి పైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ గూగుల్ జ్యోతి రమేష్ నాయక్, 11వ వార్డు కౌన్సిలర్ బోడ రవి నాయక్, మున్సిపల్ కమిషనర్ ,ఏ ఈ ,డి ఈ ,మున్సిపల్ సంబంధిత శాఖల అధికారులు,పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు,పలు వార్డుల కౌన్సిలర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల ముఖాల్లో చిరునవ్వులు నింపుతున్న "ఇందిరమ్మ రాజ్యం

## - పెద్దమందడిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
## - పెద్దమందడి సర్పంచ్ సూర్య గంగా రవి



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)
కరీంనగర్, ఏప్రిల్ 3 : వనపర్తి, ఏప్రిల్, 3 : కష్టాల్లో ఉన్న వారికి కాంగ్రెస్ ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తోంది. పెద్దమందడి మండల కేంద్రంలో ఆరోగ్యపరమైన ఇబ్బందులతో ఆర్థికంగా చితికిపోయిన పలు నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను నాయకులు ఘనంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పనితీరుపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమయ్యాయి. అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందాలనే లక్ష్యంతో, దరఖాస్తు చేసుకున్న వెంటనే స్పందించి, చెక్కులు మంజూరయ్యేలా ఎమ్మెల్యే చేస్తున్న కృషిని నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుని పరిష్కరించే మేఘా రెడ్డి నాయకత్వం నియోజకవర్గానికి గర్వకారణమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఐ. సత్య రెడ్డి(వనపర్తి జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ) కొమ్ము వెంకటస్వామి (మాజీ జడ్పీటీసీ) సూర్య రవి బోయిని ఉషన్న యాదవ్ (ఉప సర్పంచ్) సీనియర్ నాయకులు పల్లె సత్యనారాయణ, వాకిటి నరేష్, ఐ. ప్రవీణ్ కుమార్ రెడ్డి, రాఘవేంద్ర టిఎంఆర్ నాయకులు గట్టు రాజశేఖర్, జంగం శివ, కురుమన్న, అశోక్, దర్శన్, వెంకటన్న, శ్రీను, దస్తగిరి తదితరులు. ప్రభుత్వానికి జేజేలు పలుకుతున్న లబ్ధిదారులు ఆపదలో ఆదుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం మా పాలిట దైవం" అని లబ్ధిదారులు ఈ సందర్భంగా భావోద్వేగానికి లోనయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో పేదలకు భరోసా దొరుకుతుందని, ఎమ్మెల్యే మేఘా రెడ్డి చొరవతో తమకు ఆర్థిక వెసులుబాటు కలిగిందని వారు హర్షం వ్యక్తం చేశారు. "మాట ఇస్తే తప్పని ప్రభుత్వం.. పేదవాడి సొంత ప్రభుత్వం.. కాంగ్రెస్ ప్రభుత్వం!" అని స్పష్టం చేసారు.

# రాసిమెట్ట ఆశ్రమోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

## విద్య బోధన సౌకర్యాలపై ఆరా



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)
ఆసిఫాబాద్, ఏప్రిల్ 3 : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె హరిత శుక్రవారం జైనూర్ మండలంలోని రాసిమెట్ట బాలికల ఆశ్రమోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ మొదట ఆశ్రమోన్నత పాఠశాలలోని కూరగాయలస్టోర్ రూమ్, మరుగుదొడ్లు,బాత్ రూమ్ లను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో నీటి వసతి, మెను ప్రకారంగా భోజన వసతి కల్పిస్తున్న రాలేదా అని విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. విద్య బోధన సరిగా జరుగుతుందా ఉపాధ్యాయులు సమయ వేళలు పాటిస్తున్నరా, లేదా అనే విషయాలపై విద్యార్థులతో ఉపాధ్యాయులతో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని 100% ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ కె హరిత కోరారు. విద్యార్థుల ఆరోగ్య విషయాల పట్ల శ్రద్ధ చూపాలని, ఉపాధ్యాయులు సమయవేలల పాటించాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ చేసే సమయంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు అనిత లేకపోవడంతో హెచ్ఎం ఎటు వెళ్లారని కలెక్టర్ ఉపాధ్యాయులకు అడగగా హెచ్ఎం కుమార్ కి జ్వరం రావడంతో ఇప్పుడే ఆసుపత్రికి వెళ్లిందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్య బోధన సక్రమంగా బోధిస్తున్నారని కలెక్టర్ విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కష్టపడి ఇష్టపడి ఒక లక్ష్యంతో చదువుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు కోరారు. కలెక్టర్ ఆకస్మిక తనిఖీతో పాఠశాల ఉపాధ్యాయులు హ డలెత్తిపోయారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వర్కర్లు విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 5 నుండి వెంకటాపురం అంకమ్మ అమ్మవారి తిరునాళ్ళ మహోత్సవములు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)
సత్తుపల్లి, ఏప్రిల్ 3 : ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గంలోని వేంసూర్ మండలం వెంకటాపురం గ్రామంలోని అంకమ్మ అమ్మవారి తిరునాళ్ళ మహోత్సవాలు ఈ నెల 5 నుండి 9 వరకు మండల పరిధిలోని వెన్నచేడు వెంకటాపురం గ్రామంలో జరుగుతాయని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఆదివారం నుండి గురువారం వరకు ఈ మహోత్సవాలు జరుగుతాయని తెలిపారు. ఆదివారం మధ్యాహ్నము రెండు గంటలకు మైలపట్నం, సాయంత్రం ఐదు గంటలకు పుట్టఆనకట్టుట, ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటలకు పుట్టబంగారం, సోమవారం ఉదయం 10 గంటలకు జల బిందెలు, రాత్రి 9 గంటలకు పూల కప్పెర, రెడ కప్పేర, మంగళవారం ఉదయం 10 గంటలకు మద్దిరావమ్మ సేవ, రాత్రి పది గంటలకు తిరుపతమ్మ బండి ప్రభ, ఊరేగింపు, ఈ సందర్భంగా సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించబడతాయని అంకమ్మ తల్లిని భక్తులందరూ దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీక రించాలని, కానుకలు సమర్పించుకోవాలని ఆలయ కమిటీ కోరింది. సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించేందుకు చుట్టుప్రక్కల గ్రామాల నుండి తరలివచ్చే భక్తుల కోసం కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈనెల 9న గురువారం ఉదయం 9 గంటలకు గొర్రె ఉత్సవం,10 గంటలకు నారాయణ సేవ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని కమిటీ బాధ్యులు తెలిపారు.

# దొడ్డి కొమురయ్యకు కెసిఆర్ నివాళి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ 3 : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా వారికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఘన నివాళి అర్పించారు. ప్రజా వ్యతిరేక పాలన మీద తెలంగాణ ప్రజల తిరుగుబాటుకు సంకేతంగా నిలిచిన కొమరయ్య గారి అమరత్వం, నాటి రాచరిక పాలకుల నుంచి నేటి ప్రజా వ్యతిరేక పాలకుల మీద సాగుతున్న ప్రజా పోరాటలకు స్ఫూర్తిగా నిలిచిందని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపించి, రాష్ట్రాన్ని సాధించి, అనంతరం పదేండ్లపాటు బాలారిష్టాలను అధిగమించి, స్వయం పాలనను దేశానికే ఆదర్శంగా నిలబెట్టుకోవడంలో అమరుల త్యాగాల స్ఫూర్తి ఇమిడి ఉన్నదని కేసీఆర్ అన్నారు. తమ ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం, రాజకీయ హక్కుల కోసం తెలంగాణ సబ్బండ కులాల పోరాటాన్ని పాలక ప్రభుత్వాలు గుర్తించి, రాజ్యాంగ పరమైన హక్కులను అందించగలిగిన నాడే, దొడ్డి కొమరయ్య వంటి ఎందరో తెలంగాణ అమరులు, త్యాగధనులకు నిజమైన ఘన నివాళి అర్పించినట్లవుతుందని కేసీఆర్ స్పష్టం చేశారు.


# దొడ్డి కొమురయ్యకు కెసిఆర్ నివాళి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ 3 : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా వారికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఘన నివాళి అర్పించారు. ప్రజా వ్యతిరేక పాలన మీద తెలంగాణ ప్రజల తిరుగుబాటుకు సంకేతంగా నిలిచిన కొమరయ్య గారి అమరత్వం, నాటి రాచరిక పాలకుల నుంచి నేటి ప్రజా వ్యతిరేక పాలకుల మీద సాగుతున్న ప్రజా పోరాటలకు స్ఫూర్తిగా నిలిచిందని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపించి, రాష్ట్రాన్ని సాధించి, అనంతరం పదేండ్లపాటు బాలారిష్టాలను అధిగమించి, స్వయం పాలనను దేశానికే ఆదర్శంగా నిలబెట్టుకోవడంలో అమరుల త్యాగాల స్ఫూర్తి ఇమిడి ఉన్నదని కేసీఆర్ అన్నారు. తమ ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం, రాజకీయ హక్కుల కోసం తెలంగాణ సబ్బండ కులాల పోరాటాన్ని పాలక ప్రభుత్వాలు గుర్తించి, రాజ్యాంగ పరమైన హక్కులను అందించగలిగిన నాడే, దొడ్డి కొమరయ్య వంటి ఎందరో తెలంగాణ అమరులు, త్యాగధనులకు నిజమైన ఘన నివాళి అర్పించినట్లవుతుందని కేసీఆర్ స్పష్టం చేశారు.





# ముగిసిన ఎస్ఆర్ఎస్ఎం 2025-26 క్రీడపోటీలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)
కోల్ సిటి (గోదావరిఖని), ఏప్రిల్ 3: దక్షిణ ప్రాంత క్రీడాస్ఫూర్తి (ఎస్ఆర్ఎస్ఎం) 2025-26, ఎన్‌టిపిసి లో గురువారం ముగిసాయి ఈ ముగింపు వేడుకకు ఎన్టీపీసి (ఈ.డి) చందన్ కుమార్ సమంత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీనియర్ అధికారులు, ప్రముఖులు వివిధ స్టేషన్ల నుండి ఉత్సాహభరితమైన క్రీడాకారిణులతో కలిసి కార్యక్రమాన్ని అలంకరించారు. ఈ బహుళ-రోజుల క్రీడా కార్యక్రమంలో ఎస్ఆర్ఎచ్ క్యూ , సింహాద్రి, ఎన్‌టిఇసిఎల్ వల్లూరు, కుడ్గి, రామగుండం తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తున్న జట్లు వాలీబాల్ (పురుషులు), బాస్కెట్‌బాల్ (మహిళలు),స్విమ్మింగ్ (పురుషులు, మహిళలు) విభాగాలలో చురుకుగా పాల్గొన్నాయి. ఈ కార్యక్రమం దక్షిణ ప్రాంత వ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల మధ్య స్నేహభావం, జట్టుకృషి మరియు ఆరోగ్యకరమైన పోటీ వాతావరణాన్ని నెలకొల్పింది . ఈ ముగింపు వేడుకలో, విజేతలు, పరాజితు లకు వారి అద్భుతమైన ప్రదర్శన అంకితభావాన్ని గుర్తిస్తూ ట్రోఫీలు, పతకాలు,అవార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సజావుగా జరగడానికి సహకరించిన పాల్గొన్నవారందరినీ,నిర్వాహకులను మ అభినందించారు.

# తబిత ఆశ్రమంలో లైయి శెట్టి రవి దంపతుల పెళ్లి వేడుకలు

## పిల్లలకు రైస్ పండ్ల పంపిణీ




(ప్రజాలక్ష్యం ప్రతినిధి)
రామగుండం, ఏప్రిల్ 3 : అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామానికి చెందిన లైయిశెట్టి రవి లావణ్య దంపతుల 18వ పెళ్లి వేడుకలను తబిత ఆశ్రమ పిల్లల మధ్య జరుపుకున్నారు. ఆశ్రమ పిల్లలు రవి లావణ్య దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలకు పండపు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు కోల లక్ష్మణ్ గౌడ్, పెద్దంపేట్ పంచాయతీ వార్డు సభ్యులు ఆడెపు ప్రేమ వాణి, శేఖర్ గ్రామ నాయకులు మెరుగు సతీష్ గౌడ్, ఆశ్రమ నిర్వాహకులు వీరేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ మాతృ శక్తి రాష్ట్ర అధ్యక్షురాలిగా మద్దెల భవాని నియామకం



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)
మంచిర్యాల, ఏప్రిల్ 3 : మాదిగ శక్తి సంక్షేమ సంఘం అనుబంధ సంస్థ అయిన మాదిగ మాతృ శక్తి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలిగా మంచిర్యాల జిల్లా, శ్రీరాంపూర్ (ఆర్ కె-8 కాలనీ)కు చెందిన శ్రీమతి మద్దెల భవాని ని నియమించారు. ఈ సందర్భంగా మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్ని ఆమెకు సభ్యత్వ పత్రం, నియామక పత్రం, సంస్థ లక్ష్యాల బ్రోచర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన సురేందర్ సన్ని , "బోధించు-సమీకరించు-పోరాడు" అనే నినాదాలతో అట్టడుగున ఉన్న నిరుపేద మాదిగ మహిళలను ఆర్థిక, సామాజిక రంగాల్లో అభివృద్ధి పరచడం మాదిగ శక్తి ప్రధాన లక్ష్యమని తెలిపారు. అన్ని కులాలు, మతాల ప్రజలతో సమన్వయం సాధిస్తూ సమాజంలో సమానత్వం నెలకొల్పడమే తమ ధ్యేయమని పేర్కొన్నారు. అలాగే, మాన్యవర్ కాన్సిరామ్ ఆలోచనల మేరకు, ఏ రాజకీయ పార్టీలో ఉన్నా మన సమాజానికి చెందిన వారికి అవకాశాలు వచ్చినప్పుడు వారికి పూర్తి మద్దతు ఇచ్చి గెలిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు. రాజ్యాధికారంలో మాదిగలకు రావలసిన హక్కులు సాధించేందుకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వాల నుండి అందాల్సిన సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేయడం మాదిగ శక్తి, అనుబంధ సంఘాల బాధ్యతగా పేర్కొన్నారు. ఇదే సందర్భంగా, సావిత్రిబాయి పూలే, మాత రమాబాయి అంబేద్కర్ వంటి మహనీయుల ఆదర్శాలను అనుసరించి మహిళల సాధికారత కోసం నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.




# ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

## - జాతీయ బిసి పోరాట హక్కుల సమితి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)
మంచిర్యాల, ఏప్రిల్ 3 : మంచిర్యాల పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల అమరవీరుల స్తూపం వద్ద దొడ్డి కొమరయ్య జయంతిని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరుడిగా కొమురయ్య చేసిన సేవలను స్మరించారు. నిజాం పాలనలో భూస్వాములు, రజాకార్ల దోపిడీకి వ్యతిరేకంగా రైతులను సంఘటితం చేసి ఉద్యమాలకు నాయకత్వం వహించిన యోధుడిగా ఆయనను కొనియాడారు. కొమురయ్యకు తగిన గుర్తింపుగా హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై విగ్రహం ఏర్పాటు చేయాలని, అలాగే మంచిర్యాల జిల్లా కేంద్రంలో కూడా విగ్రహం ప్రతిష్ఠించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ సహా పలు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆగివున్న లారీని ఢీకొన్న కారు - ఇద్దరు అక్కడిక్కడే మృతి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)
కరీంనగర్, ఏప్రిల్ 3 : జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కరీంనగర్ -పెద్దపల్లి బైపాస్‌లో బొమ్మకల్ ఫ్లై ఓవవర్ వద్ద ఆగివున్న లారీని ఓ కారు పక్క నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. క్షతగాత్రులను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. కాగా ఈ ప్రమాదంలో కారు ఒకవైపు భాగం మొత్తం నుజ్జునుజ్జ అయ్యింది. ఘటనాస్థలిని పరిశీలించిన పోలీసులు.. మృతులను సయ్యద్ అబ్దుల్ రెహమాన్ (19), సయ్యద్ అతియాబ్ హుస్సేన్ (21)గా గుర్తించారు. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని ఎండీ అదునాన్ తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. ఇక ఎండీ అబ్రార్ కారులో నుంచి దూకడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డాడని పేర్కొన్నారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు.

# ఆరోగ్యం

## వేసవి కాలంలో ఇవి తింటే ఫుల్ ఎనర్జీ వస్తుంది

వేసవి కాలం వచ్చేసింది. ఎండలు మార్చి నెల మొదలుకాకముందే ఎండలు దంచికొడుతున్నాయి. ఇలాంటి ఎండలో శరీరాన్ని హైడ్రేటెడ్‌గా, చల్లగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. అలాగే ఈ కాలంలో ఏది పడితే అది తింటే ఆరోగ్యం కూడా దెబ్బ తింటుంది. హెవీ ఉష్ణోగ్రత, సూర్య క్రాంతి వల్ల శరీరానికి తగిన ఆహారం అవసరం. మనం తీసుకునే ఆహారాలు శరీర ఉష్ణోగ్రతను క్రమంలో ఉంచడంలో, ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో దోహదం చేస్తాయి. వేసవిలో జీర్ణవ్యవస్థ బలహీనంగా మారే అవకాశం ఉంటుంది. అలాగే శరీరంలో నీటి కొరత కూడా ఏర్పడుతుంది. ఇలాంటి సమయంలో కొన్ని ఆహార పదార్థాలు ఈ లోపాన్ని పరిష్కరించడంలో సహాయపడతాయి. ఇప్పుడు, వేసవిలో మన ఆరోగ్యానికి అనుకూలమైన ఆహారాల గురించి తెలుసుకుందాం.

పుచ్చకాయ: వేసవిలో తినడానికి పుచ్చకాయ అనువైన పండు. ఇందులో దాదాపు 92% నీరు ఉండడం వల్ల ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. పుచ్చకాయలో విటమిన్ %జ, ూ%, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి చర్మానికి మెరుపు ఇస్తాయి. అలాగే, శరీర బలహీనతను తగ్గించి, శరీరాన్ని చల్లగా ఉంచుతాయి.

దోసకాయ:

వేసవిలో తినడానికి దోసకాయ కూడా చాలా మంచి ఆహారం. ఇందులో కూడా వాటర్ కంటెంట్ కొంచెం ఎక్కువ మొత్తంలో ఉంటుంది. కాబట్టి ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. దోసకాయలో యాంటీ ఆక్సిడెంట్లు మరియు ఫైబర్ పుష్కలంగా ఉంటాయి, ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి.



ఈ పండులోని తక్కువ కేలరీలు, ఉండడం వలన దీనిని తింటే బరువు కూడా పెరగరు. పెరుగు: వేసవి కాలంలో పెరుగును ఆహారంలో భాగం చేసుకోవడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అలాగే రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పెరుగు శరీరాన్ని చల్లగా ఉంచుతుంది, అలాగే తాజాదనాన్ని కాపాడుతుంది. స్మూతీ, రైతా లేదా సలాడ్‌లో కూడా పెరుగు ఉపయోగించవచ్చు.

కొబ్బరి నీళ్లు: వేసవి అంటే మనకు గుర్తొచ్చేది కొబ్బరి నీళ్లు. ఇది సహజంగా శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. కొబ్బరి నీళ్లలో ఉన్న పొటాషియం, సోడియం, ఖనిజాలు శరీరాన్ని చల్లగా ఉంచటంతో పాటు నిర్జలీకరణాన్ని నివారించడంలో సహాయపడతాయి.

పుదీనా: పుదీనా వేసవిలో శరీరాన్ని చల్లబరచడంలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పుదీనా శరీరంలోని జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పుదీనా టీ లేదా షర్బత్ తాగడం వల్ల కండరాలను రిలాక్స్ అవుతాయి. అలాగే ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు సహాయపడతాయి.

## గుజరాత్,మహారాష్ట్ర స్పెషల్ రెసిపి..

పెరుగుతో తయారు చేసే సంప్రదాయ భారతీయ డెజర్ట్ శ్రీఖండ్ ఎప్పుడైనా తిన్నారా? గుజరాత్, మహారాష్ట్రలో ఇది బాగా ప్రాచుర్యం పొందింది..పండుగలు,ప్రత్యేక సందర్భాలలో గుజరాత్, మహారాష్ట్రలో దీనిని ఇళ్లల్లో తయారుచేస్తుంటారు. శ్రీఖండ్ రుచికరమైనదమేకాకుండా ఆరోగ్యకరమైనది కూడా. ఇది కాల్షియం, ప్రోటీన్ ల గొప్ప మూలం. జీర్ణక్రియకు, రోగనిరోధక శక్తి పెంచడానికి,చర్మాన్ని మృదువుగా తేమగా ఉంచడానికి ఆరోగ్యానికి, జుట్టుకు ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుంది. ఆరోగ్యానికి ఎంతో మేలుచేసే టేస్టీ శ్రీఖండ్ ని ఇంట్లో చాలా ఈజీగా తయారుచేసుకోవచ్చు. దీనిని తయారుచేయడానికి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.

శ్రీఖండ్ తయారుచేయడానికి కావాల్సిన పదార్థాలు పెరుగు – 1 లీటరు చక్కెర – 1 కప్పు యాలకుల పొడి – 1 టీస్పూన్ కుంకుమపువ్వు – కొన్ని పలుకులు బాదం, పిస్తా, జీడిపప్పు – గార్నిష్ కోసం

శ్రీఖండ్ తయారీ విధానం –శ్రీఖండ్ తయారీ కోసం ముందుగా పెరుగును ఒక పలుచని గుడ్డలో వేసి దానిని రాత్రంతా వేలాడదీయాలి. దీని వలన పెరుగులోని నీరు మొత్తం పోయి చిక్కటి పెరుగు మిగులుతుంది. –ఇప్పుడు ఈ చిక్కటి పెరుగును ఒక గిన్నెలో వేసి ఇందులోనే చక్కెర, యాలకుల పొడిని వేసి కలపాలి. –చక్కెర పూర్తిగా కరిగే వరకు ఈ మిశ్రమాన్ని కలుపుతూ



ఉండాలి.

–కుంకుమపువ్వును కొద్దిగా వేడి పాలలో కలిపి ఆ మొత్తాన్ని ఈ మిశ్రమంలో కలపాలి. –ఇప్పుడు ఈ శ్రీఖండ్ మిశ్రమాన్ని ఫ్రిజ్‌లో 2–3 గంటలు చల్లబర్చాలి. –చివరగా బాదం, పిస్తా, జీడిపప్పులతో గార్నిష్ చేయండి. అంతే టేస్టీ శ్రీఖండ్ రెడీ. దీనిని చల్లగా తింటుంటే ఆహా ఏమి రుచిరా అని




తీరాల్సిందే. –మీరు మీ రుచికి అనుగుణంగా వివిధ రకాల శ్రీఖండ్‌లను తయారు చేయవచ్చు. మామిడి పండ్ల గుజ్జుతో లేదా స్ట్రాబెర్రీ పండ్ల గుజ్జుతో, గులాబీ రేకులతో అయినా శ్రీఖండ్ తయారుచేసుకోవచ్చు.

## మనిషన్న వాడు ఉదయాన్నే తినాల్సిన బ్రేక్‌ఫాస్ట్



రోజులు మారుతున్నాయి, కొత్త కొత్త టెక్నాలజీ బయట పడుతుంది. అయినప్పటికీ మనుషులు ఆహరం విషయం మళ్ళీ వెనక్కి వెళ్తున్నారు. పాత కాలం నాటి ఆహారమే తీసుకోవడానికి ఇష్టపడుతున్నారు. చాలా మంది మళ్ళీ మిల్లెట్స్ భోజనం తినేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. అలాంటి మిల్లెట్స్‌తో ఉదయాన్నే ఉప్మా చేసుకుంటే ఆరోగ్యానికి ఆరోగ్యంతో పాటు రుచికరమైన భోజనం తిన్న ఫీలింగ్ కలుగుతుంది. కానీ చాలా మందికి ఈ అరికెలతో ఉప్మా ఎలా చేసుకోవాలి అనేది తెలియదు. అందుకే ఈ స్టోరీలో అరికెలతో ఉప్మా ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది వివరించాము. స్టోరీని పూర్తిగా చదివి, మీరు ట్రై చేయండి.

అరికెలతో ఉప్మా తయారీకి కావాల్సిన పదార్థాలు

1 కప్పు అరికెలు 1 ఉల్లిపాయ 2 పచ్చిమిర్చి 1/4 టీస్పూన్ పసుపు పొడి 1/2 టీస్పూన్ ఆవాలు 1 టీస్పూన్ మినపప్పు 1/2 టీస్పూన్ శనగపప్పు 1 టేబుల్ స్పూన్ వేరుశనగ 1 ఎండు మిర్చి 1/4 టీస్పూన్ జీలకర్ర

1 రెమ్మ కరివేపాకు 2 టీస్పూన్ నూనె రుచికి తగినంత ఉప్పు తాజా కొత్తిమీర

**తయారీ విధానం:** ముందుగా అరికెలను కడిగి పక్కన పెట్టండి(నానబెట్టవద్దు) ఆపై ఉల్లిపాయలు, ఎండుమిర్చి, కూరగాయలు తరిగి సిద్ధంగా పెట్టుకోండి. ఇప్పుడు బాణాలిలో నూనె వేడి చేసి, వేడయ్యాక ఆవాలు, జీలకర్ర, ఎండు మిరపకాయలు వేసి చిటపటలాడనివ్వాలి. ఆపైన మినపపప్పు, శనగపప్పు వేసి కొద్దిగా రంగు మారే వరకు దోరగా వేయించాలి. పప్పులు రంగు మారాక అందులో కరివేపాకు, తరిగిన ఉల్లిపాయలు, మిరపకాయలు, కూరగాయలు వేసి వేయించాలి. కూరగాయలు ఉడికిన తర్వాత అరికెలు, రుచికి సరిపడా ఉప్పు వేసి మృదువుగా కలపండి. కొన్ని నిమిషాలు ఉడికించి, మంటను ఆపివేసి, కొత్తిమీర చల్లండి. అంతే ఎంతో రుచికరమైన ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే అరికెల ఉప్మా సిద్ధమైనట్లే.

## తెలుగింటి అసలైన రోటి పచ్చడి ఇదే గురూ, రుచి మాత్రం వేరే లెవెల్‌లో ఉంటుంది, ఎలా చేసుకోవాలో తెలుసా?




మన రెండు తెలుగు రాష్ట్రాలతో ఉలవలతో చాలా ప్రత్యేకమైన వంటలు చేసుకుంటూ ఉంటారు. వాటిలో ఉలవ పచ్చడి చాలా ఫేమస్. చాలా ప్రాంతాల్లో దీనిని ఎంతో ఇష్టంగా చేసుకొని తింటుంటారు. ఈ ఉలవ పచ్చడి తినడం వలన ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. అలాగే ఇది చాలా అంటే చాలా రుచికరంగా ఉంటుంది. పాతకాలం మనుషులు దీనిని ఎంతో పర్ఫెక్ట్‌గా చేస్తారు. కానీ ఈ కాలం మనుషులకు అది సాధ్యం కాదని చెప్పుకోవచ్చు. అయితే ఈ స్టోరీలో పాతకాలం పద్ధతిలో ఉలవ పచ్చడి ఎలా చేసుకోవాలి దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది తెలుసుకుందాం.

ఉలవ పచ్చడి తయారీకి కావాల్సిన పదార్థాలు ఉలవలు – 1 కప్పు ఎండు మిరపకాయలు – 5–6 చింతపండు – చిన్న నిమ్మకాయ సైజు అంత వెల్లుల్లి రెబ్బలు – 4–5 జీలకర్ర – 1/2 టీస్పూన్ ఆవాలు – 1/2 టీస్పూన్ కరివేపాకు – 1 రెమ్మ ఉప్పు – రుచికి తగినంత నూనె – 2 టేబుల్ స్పూన్లు.

ఉలవలు పచ్చడి తయారీ విధానం: ముందుగా ఉలవలను శుభ్రంగా కడిగి, నీటిలో 2–3 గంటలు నానబెట్టాలి. నానిన ఉలవలను కుక్కర్లో వేసి, కొద్దిగా నీరు పోసి 2–3 విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. ఉడికించిన ఉలవలను చల్లారనివ్వాలి. ఇప్పుడు మిక్సీ జార్లో ఎండు మిరపకాయలు, చింతపండు, వెల్లుల్లి, జీలకర్ర, ఉప్పు వేసి మెత్తగా రుబ్బుకోవాలి. రుబ్బిన మిశ్రమాన్ని ఉడికించిన ఉలవలకు కలపాలి. బాణాలిలో నూనె వేడి చేసి, ఆవాలు, కరివేపాకు వేసి తాళింపు చేసి పచ్చడిలో కలపాలి. అంతే, ఉలవల పచ్చడి రెడీ! దీనిని వేడి వేడి అన్నంలో కలుపుకొని తింటే ఆ రుచి అద్భుతంగా ఉంటుంది. ఒక్కసారి తింటే ఇంకోసారి జన్మలో దీనిని వదలరు.

# సినిమా న్యూస్



## ముహూర్తం కుదిరింది.. సేతుపతి- సాయి పల్లవి మూవీ సెట్ పైకి వచ్చేది ఆరోజే!





సినీ ప్రేమికులకు ఇది నిజంగానే అదిరిపోయే గుడ్ న్యూస్. విలక్షణ నటుడు విజయ్ సేతుపతి, నేచురల్ బ్యూటీ సాయి పల్లవి జంటగా లెజెండరీ డైరెక్టర్ మణిరత్నం తెరకెక్కించబోయే క్రేజీ ప్రాజెక్ట్ షూటింగ్ డేట్ ఫిక్స్ అయిపోయింది. ఎప్పుడెప్పుడు ఈ కాంబినేషన్ సెట్స్ పైకి వెళ్తుందా అని ఎదురుచూస్తున్న అభిమానులకు జూన్ నెలలో తీపి కబురు అందబోతోంది. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమాపై ఇండస్ట్రీలో ఇప్పుడే భారీ అంచనాలు మొదలయ్యాయి. మణిరత్నం దర్శకత్వంలో విజయ్ సేతుపతి, సాయి పల్లవి నటిస్తున్న ఈ కొత్త సినిమా జూన్ నెల నుంచి రెగ్యులర్ షూటింగ్‌కు వెళ్లనుంది. మద్రాస్ టాకీస్, లైకా ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని చాలా పక్కా ప్లానింగ్‌తో పూర్తి చేయాలని మణిరత్నం భావిస్తున్నారు. కేవలం 40 నుంచి 50 రోజుల్లోనే మొత్తం షూటింగ్ పార్ట్ కంప్లీట్ చేసేలా షెడ్యూల్స్ డిజైన్ చేశారట. ఉగాది పర్వదినం సందర్భంగా అనౌన్స్ చేసిన ఈ ప్రాజెక్ట్ గురించి మరిన్ని అప్‌డేట్స్ త్వరలోనే రానున్నాయి. ప్రస్తుతం సాయి పల్లవి చేతిలో భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. బాలీవుడ్ అమీర్ ఖాన్ కొడుకు జునైద్ ఖాన్‌తో కలిసి ఆమె నటించిన 'ఏక్ దిన్' సినిమా మే 1న రిలీజ్ కాబోతోంది. దీంతో పాటు నితీష్ తివారీ దర్శకత్వంలో వస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణం'లో సీతగా నటిస్తోంది. రణబీర్ కపూర్ రాముడిగా, యష్ రావణుడిగా నటిస్తున్న ఈ సినిమాపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఈ బిజీ షెడ్యూల్స్ మధ్యలోనే మణిరత్నం సినిమా కోసం డేట్స్ అడ్జస్ట్ చేసింది ఈ టాలెంటెడ్ బ్యూటీ. సాయి పల్లవి కేవలం మణిరత్నం సినిమాకే పరిమితం కాకుండా, ధనుష్ సరసన 'ఇ55' చిత్రంలో కూడా నటిస్తోంది. రాజ్ కుమార్ పెరియసామి దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమా షూటింగ్ కూడా శరవేగంగా సాగుతోంది. ఇక విజయ్ సేతుపతితో ఆమె మొదటిసారి నటిస్తుండటం విశేషం. ఇక వీరిద్దరూ అద్భుతమైన పెర్ఫార్మర్స్ కావడంతో, తెరపై వీరి కెమిస్ట్రీ ఎలా ఉండబోతుందోనని ఫ్యాన్స్ ఇప్పుడే చర్చించుకుంటున్నారు. మణిరత్నం లాంటి దర్శకుడు వీరిని ఎలా చూపిస్తారో అన్నది ఆసక్తికరంగా మారింది. మొత్తానికి 2026 సంవత్సరం సాయి పల్లవి ఫ్యాన్స్‌కు పండగే అని చెప్పాలి. మే నెలలో 'ఏక్ దిన్' రిలీజ్, జూన్‌లో మణిరత్నం సినిమా షూటింగ్ ప్రారంభం.. ఇలా వరుస అప్‌డేట్స్‌తో ఆమె వార్తల్లో నిలుస్తోంది. మ్యూజిక్ మాంత్రికుడు ఏఆర్ రెహమాన్ ఈ సినిమాకు స్వరాలు అందిస్తుండటంతో పాటలు కూడా క్లాసిక్‌గా ఉంటాయని ఆశించవచ్చు. మరి ఇక విజయ్ సేతుపతి–సాయి పల్లవి కాంబో బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రికార్డులు క్రియేట్ చేస్తుందో చూడాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే!



## ముగ్గుర య్యామన్న రష్మిక.. అసలు విషయమిదేనా?

స్టార్ హీరోయిన్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న చేసిన తాజా సోషల్ మీడియా పోస్ట్ నెట్టింట పెద్ద చర్చకు దారితీసింది. ఆమె షేర్ చేసిన ఒక చిన్న యానిమేషన్ వీడియోతో అభిమానులు గందరగోళానికి గురయ్యారు. ముఖ్యంగా ఇప్పుడు మేము ముగ్గురం అయ్యామంటూ ఇచ్చిన క్యాప్షన్ చుట్టూ రకరకాల ఊహాగానాలు మొదలయ్యాయి. ఇటీవల హీరో విజయ్ దేవరకొండను వివాహం చేసుకున్న రష్మిక.. పెళ్లి తర్వాత కూడా సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ అభిమానులతో టచ్ లో ఉన్నారు. పెళ్లి ఫోటోలు, వీడియోలు ఇప్పటికీ ట్రెండ్ అవుతుండగా, ఈ కొత్త పోస్ట్ మాత్రం మరింత ఆసక్తిని రేకెత్తించింది. యానిమేషన్ వీడియోలో రష్మిక, విజయ్ కార్టూన్ రూపంలో కనిపిస్తారు. వీరి మధ్యలో ఒక చిన్న పొద్దుతిరుగుడు పువ్వు (సన్ ఫ్లవర్) ఉండటం ప్రత్యేకంగా కనిపించింది. ఆ వీడియో చూసిన వెంటనే అభిమానులు తమదైన అర్థాలు చేసుకోవడం ప్రారంభించారు. కొందరు ఇది గుడ్ న్యూస్ కు సిగ్నలా? రష్మిక ప్రెగ్నెంటా? అంటూ సందేహాలు వ్యక్తం చేస్తే, మరికొందరు క్యూట్ కాన్సెప్ట్ అంటూ ప్రశంసించారు. అయితే, అసలు విషయం మాత్రం వేరేలా ఉంది. ఆ పోస్ట్ కు ప్రెగ్నెన్సీతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టమవుతోంది. రష్మిక చాలా కాలంగా రూ అనే పొద్దుతిరుగుడు పువ్వు క్యారెక్టర్ తో ఒక ప్రత్యేక యానిమేషన్ ప్రపంచాన్ని నిర్మిస్తున్నారని చెప్పాలి. ఆ క్యారెక్టర్ ఆమె వ్యక్తిత్వంలోని పాజిటివిటీ, ఉత్సాహాన్ని రిఫ్లెక్ట్ చేస్తోంది. ఆ యానిమేటెడ్ ప్రాజెక్ట్ ను ప్రముఖ కంటెంట్ ప్లాట్ ఫామ్ టెర్రబిలీ టైనీ టైల్స్ సహకారంతో రూపొందించారు. రష్మిక ఉ రూ పేరుతో ఈ యానిమేషన్ సిరీస్ సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ అందుకుంటోంది. ఇందులో రష్మిక, రూ మధ్య ఉన్న అనుబంధాన్ని క్యూట్ స్టోరీల రూపంలో చూపిస్తున్నారు. ఇప్పుడు ఆ యానిమేషన్ ప్రపంచంలోకి విజయ్ ను కూడా తీసుకొచ్చారు. అంటే రష్మిక, రూ తోపాటు ఇప్పుడు విజయ్ కూడా డిజిటల్ ఫ్యామిలీ లో భాగమయ్యారు. క్యాప్షన్ కూడా దీనికి సంకేతం. అంటే, ఇది ఒక క్రియేటివ్ అనౌన్స్మెంట్ మాత్రమే కానీ, వ్యక్తిగత జీవితానికి సంబంధించిన గుడ్ న్యూస్ కాదని స్పష్టమవుతోంది. అదే సమయంలో వీడియోలో కనిపించిన గుడ్డు బొమ్మ, సన్ ఫ్లవర్ వంటి ఎలిమెంట్లు కూడా కేవలం యానిమేషన్ లో భాగమే. వీటిని వాస్తవ జీవితంతో లింక్ చేయాల్సిన అవసరం లేదని తెలుస్తోంది. అయితే ఆ చిన్న క్లిప్ మాత్రం అభిమానుల్లో పెద్ద చర్చలు రేపింది. మొత్తంగా, రష్మిక చేసిన పోస్ట్ ఒక క్రియేటివ్ అప్డేట్ మాత్రమే. అయితే అభిమానుల ఊహాగానాలతో అది పెద్ద సెన్సేషన్ గా మారింది. సోషల్ మీడియాలో ఒక చిన్న పోస్ట్ కూడా ఎంత పెద్ద చర్చకు దారి తీస్తుందో మరోసారి స్పష్టమైంది. దీనిపై రష్మిక మళ్లీ స్పందిస్తారేమో వేచి చూడాలి.





## చీరకట్టులో క్యూట్ స్టెప్స్ తో అదరహో అనిపించిన కయాదు లోహర్.. వీడియో వైరల్!

మలయాళ ముద్దుగుమ్మ కయాదు లోహర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారింది. టొవినో థామస్ సరసన ఆమె నటించిన పీరియాడిక్ మూవీ 'పళ్లి చట్టంబి' త్వరలో విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా చీరకట్టులో మెరిసిన ఈ బ్యూటీ, స్టేజీపై వేసిన క్యూట్ స్టెప్స్ నెటిజన్లను ఫిదా చేస్తున్నాయి. ప్రస్తుతం ఈ డ్యాన్స్ వీడియో నెట్టింట వైరల్ అవుతుండటం తో, సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగి పోయాయి. ఆ విశేషాలు చూద్దాం.. మలయాళ స్టార్ హీరో టొవినో థామస్ నటిస్తున్న లేటెస్ట్ పీరియాడిక్ మూవీ 'పళ్లి చట్టంబి'. ఈ సినిమాలో కయాదు లోహర్ కథానాయికగా నటిస్తోంది. సినిమా ప్రమోషన్స్ కోసం చిత్ర యూనిట్ ఏర్పాటు చేసిన ఒక ఈవెంట్‌లో కయాదు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇక అందమైన చీరకట్టులో స్టేజీపైకి వచ్చిన ఆమె, సాంగ్స్ కి తగ్గట్టుగా చాలా క్యూట్‌గా స్టెప్స్ వేశారు. ఆమె ఎనర్జీ, ఎక్స్‌ప్రెషన్స్ చూసి ఫ్యాన్స్ 'వావ్' అంటున్నారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ (ట్విట్టర్)లో తెగ చక్కర్లు కొడుతోంది. డీజో జోస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా భారీ బడ్జెట్‌తో పీరియాడిక్ డ్రామాగా రూపొందుతోంది. కేరళ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ కథలో కయాదు పాత్ర చాలా కీలకంగా ఉండబోతోంది. గతంలో 'ఫంకీ', 'డ్రాగన్' వంటి సినిమాలతో తన టాలెంట్ నిరూపించుకున్న ఈ అమ్మడు, ఇప్పుడు ఈ సినిమాతో సౌత్ ఇండియా మొత్తం ఫేమస్ అవ్వాలని చూస్తోంది. ముఖ్యంగా ఈ నెల 9వ తేదీన ఈ చిత్రం మలయాళంతో పాటు తెలుగులో కూడా గ్రాండ్‌గా విడుదల కాబోతుండటం విశేషం. టొవినో థామస్ ఇప్పటికే పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయనతో కయాదు జోడీ కట్టడం సినిమాకు పెద్ద ప్లస్ పాయింట్‌గా మారింది. ప్రమోషన్స్‌లో వీరిద్దరి మధ్య ఉన్న కెమిస్ట్రీ చూస్తుంటే స్క్రీన్ మీద కూడా బాగా పండుతుందనిపిస్తోంది. ఒక పక్క పీరియాడిక్ యాక్షన్ సీక్వెన్స్, మరోపక్క అందమైన లవ్ స్టోరీతో ఈ సినిమా ఆడియన్స్‌ను అలరించడానికి సిద్ధమైంది. ఇక సినిమా రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో చిత్ర యూనిట్ ప్రమోషన్లను మరింత జోరుగా నిర్వహిస్తోంది. మొత్తానికి కయాదు లోహర్ తన అందం, అభినయంతోనే కాకుండా డ్యాన్స్‌తో కూడా కుర్రకారు మనసు దోచేస్తోంది. ఒకవైపు గ్లామర్, మరోవైపు పెర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ పాత్రలు చేస్తూ కెరీర్‌లో దూసుకుపోతున్న ఆమెకు 'పళ్లి చట్టంబి' ఎలాంటి హిట్ ఇస్తుందో చూడాలి. ఇక ఈ నెల 9న థియేటర్లలో రిలీజ్ కానున్న ఈ సినిమా కోసం టొవినో ఫ్యాన్స్ కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరి ఈ వీకెండ్‌లో కయాదు లోహర్ మ్యాజిక్ బాక్సాఫీస్ వద్ద ఎలా పనిచేస్తుందో వేచి చూడాల్సిందే!

## జాబ్‌కే పరిమితం అవ్వొద్దంటున్న బాలీవుడ్ నటి



తన టాలెంట్ తో బాలీవుడ్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి ఫాతిమా సనా షేక్ మరోసారి తన అభిప్రాయాలతో వార్తల్లో నిలిచారు. దంగల్ మూవీలో గీతా ఫోగట్ పాత్రతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఆమె, ప్రస్తుతం తన కెరీర్ ఎంపికల విషయంలో స్పష్టమైన దృక్పథంతో ముందుకు సాగుతున్నారు. తాజాగా ఆమె మాట్లాడుతూ, తనను నిజంగా ఆకట్టుకునేది ఛాలెంజింగ్ రోల్స్ మాత్రమేనని, నటిగా ఎదగాలంటే సవాళ్లతో కూడిన కథలే అవసరమన చెప్పారు. కమర్షియల్ ఫార్ములాకు మాత్రమే పరిమితం కాకుండా, కంటెంట్ ఆధారిత పాత్రలపై ఫాతిమా చూపుతున్న ఆసక్తి ఆమె కెరీర్ దిశను స్పష్టంగా తెలియజేస్తోంది. నటనలో వైవిధ్యం సాధించాలనే తపన ఆమె మాటల్లో స్పష్టంగా కనిపిస్తోంది. కేవలం కెరీర్ గురించే కాకుండా, జీవితం గురించి కూడా ఆమె తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఎవరైనా కేవలం తమ ఉద్యోగానికి మాత్రమే పరిమితం కాకూడదని, మన గురించి మనం తెలుసుకోవడం కూడా చాలా ముఖ్యమేనని చెప్పారు. ఈ వ్యాఖ్యలు యూత్‌కు ఒక స్పష్టమైన మెసేజ్‌ను ఇస్తున్నాయి. వ్యక్తిగత అభివృద్ధి, కొత్త విషయాలు నేర్చుకోవడం ఎంత ముఖ్యమో ఆమె ఈ సందర్భంగా వెల్లడించారు. ఇదిలా ఉంటే, నటిగా మాత్రమే కాకుండా మల్టీ టాలెంటెడ్ వ్యక్తిగా కూడా ఫాతిమా తనను తాను తీర్చిదిద్దుకుంటున్నారు. ఫోటోగ్రఫీపై తనకు ఉన్న ఆసక్తిని వెల్లడిస్తూ, కెమెరా ముందు నటించడం ఎంత ఇష్టమో, కెమెరా వెనుక ఉండటం కూడా అంతే ఇష్టమని చెప్పారు. షూటింగ్ గ్యాప్‌ల్లో ఫోటోగ్రఫీ చేస్తూ తన క్రియేటివిటీని పెంచుకుంటున్నానని ఫాతిమా తెలిపారు. నటిని మాత్రమే కాదు.. మంచి కూతురు, స్నేహితురాలిని కూడా! అలాగే తన వ్యక్తిత్వంలోని హ్యూమన్ సైడ్‌ను కూడా ఆమె షేర్ చేసుకున్నారు. ప్రజలు తనను నటి ఫాతిమా సనా షేక్‌గా చూస్తారని, కానీ తాను ఒక మంచి కూతురు, మంచి స్నేహితురాలిని అని చెప్పిన ఆమె మాటలు అభిమానులకు మరింత దగ్గరయ్యేలా చేశాయి. స్టార్‌డమ్ ఉన్నప్పటికీ సాధారణ మనిషిగా ఉండాలనే ఆమె ఆలోచన అందరినీ ఆకట్టుకుంటోంది.

# అభివృద్ధి పనులు సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - ఏప్రిల్ నెలాఖరు నాటికి అయ్యగారి చెరువు రీ-మోడలింగ్ పనుల్లో 50 శాతం పూర్తి చేయాలి - దర్యాపూర్ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి కావాలి - ముత్తారం, మంథని ప్రాంతంలో పర్యటించిన జిల్లా కలెక్టర్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పెద్దపల్లి (ముత్తారం, మంథని), ఏప్రిల్ 03: మంథని ముత్తారం ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి పనులు సమయానికి నాణ్యతతో పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలంలోని దర్యాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో కోటి రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను, మంథని పట్టణం లోని అయ్యగారి చెరువు రీ మోడలింగ్ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లాలో అభివృద్ధి పనులు సమయానికి, నాణ్యతతో పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ముత్తారం మండలంలోని దర్యాపూర్ మోడల్ స్కూల్ లో ప్రభుత్వం మంజూరు చేసిన రూ.1 కోటి నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతి పై సమగ్రంగా ఆరా తీసి, ఇప్పటికే ఆమోదించిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదనపు పనుల కోసం మరిన్ని నిధులు అవసరమైతే వెంటనే అంచనాలు సిద్ధం చేసి సమర్పించాలని, అంచనాలు



అందిన వెంటనే అవసరమైన అదనపు నిధులను మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం మంథని మున్సిపాలిటీ పరిధిలోని అయ్యగారి చెరువు రీ-మోడలింగ్ పనులను కలెక్టర్ పరిశీలించారు. చెరువు పునర్నిర్మాణ పనులను వచ్చే సోమవారం నుంచి ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి ప్రతిపాదిత పనుల్లో కనీసం 50 శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పనులు వేగవంతంగా, నాణ్యతతో కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్ సర్వీసులకు శ్రీకారం చుట్టిన భూపాలపల్లి ఎమ్మెల్యే

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



జయశంకర్-భూపాలపల్లి, ఏప్రిల్ 3 : ప్రజల రవాణా సౌకర్యాలను మెరుగుపరచే దిశగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పలు కొత్త ఆర్టీసీ బస్ సర్వీసులను ప్రారంభించారు. శుక్రవారం టేకుమట్ల మండల కేంద్రం, చిట్యాల మండలం చింతకుంట రామయ్యపల్లి గ్రామం, రేగొండ మండల కేంద్రాల్లో పరకాల డిపోకు చెందిన బస్సులను ఆయన ఆర్టీసీ డిపో మేనేజర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా కొంతదూరం బస్సులో ప్రయాణించి సేవలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ టేకుమట్ల నుండి పరకాలకు అంకుశాపూర్, సుబ్బక్కపల్లి, మొగుళ్లపల్లి మార్గంగా బస్సు నడుస్తుందని తెలిపారు. అలాగే చింతకుంట రామయ్యపల్లి నుండి పరకాలకు చిట్యాల, చల్లగరిగే, రేగొండ మార్గంగా సర్వీస్ అందుబాటులో ఉంటుందని చెప్పారు. రేగొండ నుండి ములుగు వరకు జగ్గయ్యపేట, గోరికొత్తపల్లి, అబ్బాపూర్ మార్గంగా మరో బస్సు సర్వీస్‌ను ప్రారంభించినట్లు వెల్లడించారు. ఈ బస్సు సర్వీసులు ప్రజలు, వ్యాపారులు, విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొంటూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం టేకుమట్ల మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు. రైతులు తమ పంటను దళారులపై ఆధారపడకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమాల్లో ఆర్టీసీ అధికారులు, ఆయా మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, ప్రయాణికులు పాల్గొన్నారు.

# బహుజన ఆత్మగౌరవ ప్రతీక దొడ్డి కొమురయ్య



## - బిఆర్ఎస్ హయంలోనే జయంతి, వర్ధంతి వేడుకలు - తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్


(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జగిత్యాల, ఏప్రిల్ 03 : బహుజన ఆత్మగౌరవ ప్రతీక దొడ్డి కొమురయ్య అని, బిఆర్ఎస్ హయంలోనే ఆయన జయంతి, వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించామని జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా పట్టణంలోని విజయపురి కాలనీలోనీ దొడ్డి కొమురయ్య విగ్రహానికి జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ శుక్రవారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..బహుజన ఆత్మగౌరవ ప్రతీక, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. బానిస సంకెళ్లను తెంచుతూ, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రాణత్యాగం చేసిన వీరుడు మన దొడ్డి కొమురయ్య అని, ఆయన స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమం ప్రారంభించి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. బిఆర్ఎస్ హయంలో కేసీఆర్ దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు అనుగుణంగా పని చేసిందని బిఆర్ఎస్ హయంలో దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించారని అన్నారు. కులవృత్తులు కోల్పోవద్దని కెసిఆర్ గొల్ల కురుమలకు గొర్లు పంపిణీ చేసి, వారిని ఆర్థికంగా ఆదుకున్నాడని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో దొడ్డి కొమురయ్య ఆశయాలకు తూట్లు పొడిచే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టారని, ఏ ఒక్క వర్గానికి సరైన నిధులు కేటాయించక దొడ్డు కొమురయ్య ఆశయాలను నీరుగార్చే విధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అయిల్నేని వెంకటేశ్వర్ రావు, కౌన్సిలర్లు చెట్టె గంగాధర్, కోరుకంటి రాము, తోట హరీష్, చల్గల్ సర్పంచ్ జున్ను రాజేందర్, నాయకులు దయాల మల్లారెడ్డి, చందా రాధా కిషన్, గంగాధర్, చిగుర్ల భగవాన్ రాజ్, మధుకర్, వంశీ బాబు, ఆరుముల్ల మానస శివకుమార్, బొల్లరపు కళ్యాణి నవీన్, కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్‌తో తాటి చెట్టు ఎక్కిన గీత కార్మికుడు

## - భద్రతపై ప్రత్యేక సందేశం ఇచ్చిన గండి కమలాకర్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 03 : నర్సింహులపేట మండలం కౌసల్యాదేవిపల్లి గ్రామంలో భద్రతపై చైతన్యం కలిగించే ఒక విశేష ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. గండి కమలాకర్ అనే గీత కార్మికుడు తాటి చెట్టు ఎక్కేటప్పుడు హెల్మెట్ ధరించి అందరికీ ఆదర్శంగా నిలిచారు.సాధారణంగా తాటి చెట్లు ఎక్కడం ప్రమాదకరమైన పని కావడంతో, తన భద్రత కోసం ఆయన హెల్మెట్ ఉపయోగించడం స్థానికుల దృష్టిని ఆకర్షించింది.ద్విచక్ర వాహనంపై ప్రయాణించే సమయంలో కొందరు హెల్మెట్ ధరించడం భారంగా భావించి నిర్లక్ష్యం చేస్తుంటారు. అయితే గండి కమలాకర్ మాత్రం తన ప్రాణ భద్రత కోసం తాటి చెట్టు ఎక్కేటప్పుడు కూడా హెల్మెట్ ధరించడం ద్వారా, భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదనే సందేశాన్ని ప్రజలకు అందిస్తున్నారు.ఈ ఘటనను చూసిన గ్రామస్థులు కమలాకర్‌ను అభినందిస్తూ, ఆయన చూపించిన జాగ్రత్త ప్రతి ఒక్కరూ అనుసరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ప్రమాదాలు ఎప్పుడు,ఎక్కడ జరుగుతాయో తెలియదు కాబట్టి చిన్న జాగ్రత్త కూడా ప్రాణాలను కాపాడగలదని ఈ ఘటన స్పష్టం చేస్తోంది.ప్రజలు తమ భద్రత కోసం హెల్మెట్ వంటి రక్షణ పరికరాలను తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి




## - తెలంగాణలో ఫసల్ భీమా యోజన అమలు చేయాలి - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జగిత్యాల, ఏప్రిల్ 03 : గత రెండు రోజుల క్రితం కురిసిన అకాల వర్షానికి జిల్లాలోని మామిడి రైతులు మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారని, పంట నష్టాన్ని వెంటనే అంచనా వేసి రైతులను ఆదుకోవాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెగడపెల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు, ఈదురుగాళ్లకు నష్టపోయిన పంటలను అధికారులు వెంటనే పరిశీలించాలని డిమాండ్ చేశారు. కోటి ఆశలతో పంటలను సాగుచేసిన రైతుల పట్ల ప్రకృతి కన్నెర్ర చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన పథకం అందుబాటులో లేనందున రాష్ట్ర ప్రభుత్వమే రైతులకు ఎకరాకు 50 వేల రూపాయల చొప్పున నష్టపరిహారంగా ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు ఆకర్షణీయ పథకాలతో రెండు లక్షలు రుణమాఫీ, ఎకరాకు 15,000 రైతు భరోసా కౌలు రైతులకు కూడా రైతు భరోసా 500 రూపా యల బోనస్ కూడ ఇస్తామం టూ బోగస్ మాటలు చెప్పి రైతుల ఓట్లు వేయించుకొని రైతే రాజు అని [illegible] ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికల ముందు ఇదిగో రైతు భరోసా.. అదిగో రైతు భరోసా అంటూ ప్రభుత్వం ఇంతవరకు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో ఎకరానికి మాత్రమే వేసి చేతులు దులుపుకుందని మిగతా నిధులు జమ చేయలేదని అన్నారు. రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాకుండ ఉన్న సమయంలో అకాల వర్షాలు కురవడం మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందాన ఉందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి రైతు భరోసా నిధులు విడుదల చేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు గంగుల కొమురెల్లి, ప్రధాన కార్యదర్శులు తోడేటి గట్టయ్య, మండల నాయకులు కడారి జనార్దన్, కోట మల్లేష్, జక్కుల హరీష్, తడగొండ శ్రీనివాస్, పెద్ది బీరయ్య, రాజిరెడ్డి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# జనాభా లెక్కల ఏర్పాట్లును పరిశీలించిన డైరెక్టర్

## - ప్రత్యేక పోర్టల్ తో జనాభా గణన - క్షేత్రస్థాయిలో అధికారులు పక్కాగా సర్వే నిర్వహించలి - భారతి హోలికేరి



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 03 : జిల్లాలో జరుగుతున్న జనాభా లెక్కల ఏర్పాట్లును డైరెక్టర్ జనాభా లెక్కల అధికారి హైదరాబాద్ భారతి హోలికేరి పరిశీలించారు. శుక్ర వారం జిల్లాలో మండల స్థాయి మాస్టర్ శిక్షణ అధికారుల సమావేశానికి హాజరు అయి శిక్షణ పొందుతున్న అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా డైరెక్టర్ జనాభా లెక్కల అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన విధముగా నిబంధన ప్రకారం క్షేత్రస్థాయిలో అధికారులు పక్కాగా సర్వే నిర్వహించి జనాభా గణన చేయాలని, ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు, ప్రణాళికలు రూపొందించడానికి జనాభా గణాంకాలు కీలకంగా ఉంటాయన్నారు. ఈ గణన దేశంలో మొదటిసారిగా డిజిటల్ విధానం ద్వారా మొబైల్ యాప్, వెబ్ పోర్టల్ల ను ఉపయోగించి ఈ సర్వేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక పోర్టల్ ను జనాభా గణన ప్రారంభానికి ముందు అందుబాటులో కి తీసుకువస్తామని తెలిపారు.జనాభా లెక్కల గణనలో మండల స్థాయి శిక్షణ ఆదికారులకు తగిన సూచనలు చేసి,శిక్షణను సద్వినియోగం చేసుకొని తిరిగి వారు మండలలోని ఎన్యుమరేటర్లు మరియు సూపర్ వైజర్లకు శిక్షణ ఇచ్చి జనాభా లెక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శం

## - తెలంగాణ భగత్ సింగ్ దొడ్డి కొమురయ్య - ఎమ్మెల్యే సంజయ్ కుమార్, అదనపు కలెక్టర్ బిఎస్ లత

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



జగిత్యాల, ఏప్రిల్ 03 : దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శం అని, తెలంగాణ భగత్ సింగ్ దొడ్డి కొమురయ్య అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన దొడ్డి కొమురయ్య 99,వ జయంతి కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లతతో కలిసి దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ..దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహానుభావుడని తెలిపారు. అణచివేతలకు వ్యతిరేకంగా ప్రజల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన తొలి అమరుడిగా ఆయన చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. కొమురయ్య చూపిన ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు. ప్రజల హక్కులు, సమానత్వం కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినవారమవుతామని తెలిపారు. సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత మాట్లాడుతూ..దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో నేలరాలిన తొలి అమరుడిగా నిలిచారని పేర్కొన్నారు. నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా స్వేచ్ఛ కోసం, ఆత్మగౌరవం కోసం ప్రాణాలు పణంగా పెట్టిన మహా యోధుడని కొనియాడారు. ఆయన చూపిన ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. మహనీయులను కులం, వర్గం అనే పరిమితుల్లో చూడకుండా వారి ఆశయాలను అందరూ ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీ.సీ సంక్షేమ అధికారి సునీత, మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, బీ.సీ సంఘాల ప్రతినిధులు, వివిధ స్థాయిల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దొడ్డి కొమరయ్య త్యాగాలు పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్ భూపాలపల్లి, ఏప్రిల్ 3: తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమరయ్య త్యాగాలు, పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. శుక్రవారం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు భూపాలపల్లి ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ముఖ్య అతిథిలుగా హాజరై దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, దొడ్డి కొమరయ్య చూపిన ధైర్యం, అంకిత భావం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. సమాజంలో సమానత్వం, న్యాయం కోసం పోరాడిన మహనీయుల మార్గంలోనే మనదరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం బిసి సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు దొడ్డి కొమురయ్య సేవలను స్మరించుకొని ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర, సహాయ వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి క్రాంతి కిరణ్, కౌన్సిలర్ అప్పం కిషన్, యాదవ సంఘ జిల్లా అధ్యక్షులు మేకల సంపత్, సదానందం, సతీష్, యాదవ కురుమ సంఘ నాయకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు సూపర్ స్పెషలిస్ట్ వైద్య సేవలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కొత్తగూడెం, ఏప్రిల్ 3 : సింగరేణి కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులకు మరింత మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే ఉద్దేశంతో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కీలక నిర్ణయం తీసుకుంది. సంస్థ పరిధిలోని అన్ని ఏరియా ఆసుపత్రుల్లో ప్రతి నెల ఒక ఆదివారం ప్రముఖ ప్రైవేట్ ఎంప్యానెల్డ్ ఆసుపత్రులకు చెందిన సూపర్ స్పెషలిస్ట్ వైద్యులతో ప్రత్యేక కన్సల్టేషన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చీఫ్ మెడికల్ ఆఫీసర్ తెలిపారు. ఇప్పటికే ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు యాజమాన్యం ఏర్పాట్లు పూర్తి చేయగా, ఏప్రిల్, మే నెలలకు సంబంధించిన వైద్యుల సందర్శన షెడ్యూల్‌ను అధికారికంగా విడుదల చేసింది. కార్మికులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, తమ ప్రాంతంలోనే ఉన్న ఏరియా ఆసుపత్రుల్లో అత్యున్నత స్థాయి వైద్య సేవలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. కొత్తగూడెం ఏరియాలో ఏప్రిల్, 12తో పాటు మే, 10న కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్‌లో ప్రముఖ శ్రీకర ఆసుపత్రికి చెందిన కార్డియాలజీ, న్యూరాలజీ, యూరాలజీ, నెఫ్రాలజీ,గ్యాస్ట్రోఎంటరాలజీ నిపుణులు రోగులకు సేవలందించనున్నారు. అలాగే రామగుండం ఏరియా ఆసుపత్రిలో ఏప్రిల్ 5న నిఖిల్ ఆసుపత్రి వైద్యులు కార్డియాలజీ, న్యూరాలజీ విభాగాల్లో సేవలందించగా, మే 3న డెక్కన్ ఆసుపత్రి నిపుణులు యూరాలజీ, నెఫ్రాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగాల్లో రోగులను పరిశీలించనున్నారు. రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో ఏప్రిల్ 19, మే 17న కరీంనగర్‌కు చెందిన సన్‌రైజ్ ఆసుపత్రి సూపర్ స్పెషలిస్ట్ వైద్యులు అన్ని ప్రధాన వైద్య విభాగాల్లో సేవలందించనున్నారు. భూపాలపల్లి ఏరియా ఆసుపత్రిలో ఏప్రిల్ 26, మే 24లలో హైదరాబాద్‌కు చెందిన విరించి ఆసుపత్రి సూపర్ స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులో ఉంటారు. ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా గుండె సంబంధిత వ్యాధులు, నరాల సమస్యలు, మూత్రపిండాల సమస్యలు, గ్యాస్ట్రిక్ సమస్యలు వంటి కీలక వ్యాధులతో బాధపడుతున్న కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులు నిపుణుల సలహాలు పొందే అవకాశం కలుగనుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నిర్ణీత తేదీల్లో తమ సమీప ఏరియా ఆసుపత్రులను సందర్శించి వైద్య సేవలు పొందాలని అధికారులు సూచించారు. సూపర్ స్పెషలిస్ట్ సేవలు కేవలం నిర్ణయించిన ఆదివారాల్లో మాత్రమే అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా కార్మికుల ఆరోగ్య భద్రతను మరింత బలోపేతం చేయడంతో పాటు, సంస్థ సంక్షేమానికి సింగరేణి యాజమాన్యం కట్టుబడి ఉందని అధికారులు పేర్కొన్నారు.

# భద్రాద్రి జిల్లాలో జనగణన పనులు సమగ్రంగా చేపట్టాలి

## భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి–కొత్తగూడెం, ఏప్రిల్ 3 : భద్రాద్రి జిల్లాలో జాతీయ జనగణన కార్యక్రమాన్ని సమగ్రంగా, పకడ్బందీగా నిర్వహించాలని భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. జనగణన ప్రక్రియలో ప్రతి ఇంటిని కవర్ చేస్తూ, ఎలాంటి లోపాలు లేకుండా ఖచ్చితమైన డేటా సేకరణ జరగాలని ఆయన అన్నారు . జాతీయ జనగణన కార్యక్రమం భాగంగా ఏప్రిల్ 1 నుండి 3 వరకు జిల్లా ఐడీఓసీ కలెక్టరేట్ కార్యాలయంలో ఫీల్డ్ ట్రైనర్స్‌కు మూడు రోజులపాటు శిక్షణా తరగతులు నిర్వహించబడినట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించబడగా, ఫీల్డ్ స్థాయిలో పని చేసే సిబ్బందికి అవసరమైన అన్ని అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో మాస్టర్ ట్రైనర్స్‌గా ఎన్. శివరామకృష్ణ, డాక్టర్ పి. సుస్మిత రజిని పాల్గొని, మొత్తం 34 మంది ఫీల్డ్ ట్రైనీస్‌కు జనగణన నిర్వహణ విధానం, హౌస్ సెన్సెస్, డేటా సేకరణలో పాటించాల్సిన జాగ్రత్తలు, డిజిటల్ పద్ధతుల వినియోగం తదితర అంశాలపై విపులంగా శిక్షణ అందించారు. శిక్షణలో భాగంగా మూడవ రోజు పాలకోయ తండా ప్రాంతంలో ప్రాక్టికల్ డెమో నిర్వహించారు. ఫీల్డ్ ట్రైనీస్‌ను అవుట్ ఫీల్డ్‌కు తీసుకెళ్లి, ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరించే విధానాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మొదటి ఇంటిలో హౌస్ సెన్సెస్ కార్యక్రమాన్ని కలెక్టర్ అంకిత్ సమక్షంలో నిర్వహించారు. ఈ డెమో ద్వారా ఫీల్డ్ ట్రైనీస్‌కు ప్రత్యక్ష అనుభవం లభించింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనగణనలో సేకరించే సమాచారం ప్రభుత్వ విధానాల రూపకల్పనకు ఎంతో కీలకమని అన్నారు . అందువల్ల ప్రతి వివరాన్ని శ్రద్ధగా నమోదు చేయాలని, ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా బాధ్యతతో విధులునిర్వర్తించాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారికి అవసరమైన సమాచారం అందిస్తూ డేటా సేకరణ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సెన్సెస్ జిల్లా అధికార సిబ్బంది, సి.పి.ఓ. సంజీవరావు , ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అనంతరం శిక్షణా కార్యక్రమం కొనసాగింది.

# ఖమ్మం ప్రెస్ క్లబ్ వార్షిక శ్వేత పత్రం విడుదల




## జర్నలిస్టుల హర్షం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)


ఖమ్మం, ఏప్రిల్ 3 : ఖమ్మం ప్రెస్ క్లబ్ పాలక మండలి వార్షిక ఆదాయ–వ్యయాల శ్వేత పత్రాన్ని శుక్రవారం విడుదల చేసింది. ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) అధ్యక్షుడు గుద్దేటి రమేష్ బాబు, టీయూడబ్ల్యూజే (ఐజేయు) అధ్యక్షుడు నామ పురుషోత్తం ఈ వివరాలను వెల్లడించారు. ఏప్రిల్ 2025 నుండి మార్చి 2026 వరకు గల 12 నెలల కాలంలో మొత్తం 74 ప్రెస్ మీట్ల ద్వారా రూ. 1,06,500 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఇందులో వర్కర్ జీతాలు, విద్యుత్ బిల్లులు, నీటి బిల్లులు, మైక్ సెట్లు, విద్యుత్ పరికరాలు, స్టేషనరీ తదితర అవసరాలపై రూ. 75,756 ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. అన్ని ఖర్చులు మినహాయించిన తర్వాత రూ. 30,744 మిగులు బడ్జెట్‌గా నిలిచినట్లు వెల్లడించారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధికి ప్రతి జర్నలిస్ట్ తమవంతు సహకారం అందించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ప్రెస్ క్లబ్ కమిటీ పారదర్శకంగా శ్వేత పత్రాన్ని విడుదల చేయడంపై జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) కార్యదర్శి శీలం శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఉపా ధ్యక్షులు పి. పానకాలరావు, రేపాక యాదగిరి, పులి శ్రీను, ప్రచార కార్యదర్శి కూరపాటి నరేష్, కమిటీ సభ్యులు మురళి, ఉల్లోజు రమేష్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, శంకర్, ఐజేయు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి

## విగ్రహానికి నివాళులు... నాయకుల సందేశాలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఖమ్మం, ఏప్రిల్ 3: తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు, అమరవీరుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. నగరంలోని లకారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న కొమరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖమర్ తదితరులు మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య తెలంగాణ రైతాంగ పోరాటానికి ప్రాణం పెట్టిన మహానుభావుడని కొనియాడారు. నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి రైతుల హక్కుల కోసం తన ప్రాణాలను అర్పించిన గొప్ప యోధుడని అన్నారు. తెలంగాణలో రైతులు, కార్మికులు, పేద ప్రజల సంక్షేమం కోసం పోరాడిన కొమరయ్య ఆశయాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడాలని యువతకు పిలుపునిచ్చారు. అదే సమయంలో రాష్ట్రంలో ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులు, నిరుద్యోగులు, పేద ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రజల పక్షాన బీఆర్ఎస్ ఎప్పటికప్పుడు నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాద జేఏసీ నాయకులు బిచ్చాల తిరుమల, ఖమ్మం నగర



బీసీ సెల్ అధ్యక్షుడు మేకల సుగుణరావు, మాటూరు లక్ష్మీనారాయణ, నగర ప్రచార కార్యదర్శి షకీన, బోజెడ్ల రాంమోహన్, బీఆర్‌టీయూ నాయకులు ఎండీవై పాషా, చిన్న మల్లేశం, కురువ ఆరంపుల వీరభద్రం, సత్తార్ మియా, ఉస్మాన్, నెమలి కిషోర్, కుదురుపాక నర్సయ్య, రఫీ, ఆసిఫ్, మోటే కుమార్, ఫణికృష్ణ, పిడతల రామ్మూర్తి, తోడేటి లింగరాజు, చిత్తారు హిందుమతి, మాధవి, పోలే పొంగు వెంకట్, పిట్టల తిరుమ తదితరులు పాల్గొన్నారు.



# టి-10 టెన్నిస్ బాల్ క్రికెట్ లీగ్ ప్రారంభం

## - ప్రారంభించిన టిఆర్పి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్–భూపాలపల్లి, ఏప్రిల్ 3 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపూర్ మండలం బుర్రకాయలగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న టి–10 టెన్నిస్ బాల్ క్రికెట్ లీగ్‌ను తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పి) జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నిర్వాహకులు ఆయనను ఆహ్వానించగా, ప్రారంభోత్సవంలో పాల్గొని మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక దృఢత్వానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఘనపూర్ మండల యువత తనపై చూపుతున్న అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర టి–10 టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తన నియామకం గర్వకారణమని పేర్కొన్నారు. భూపాలపల్లి జిల్లాలోని యువ క్రికెట్ క్రీడాకారులను జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. క్రీడాకారులు క్రమశిక్షణతో, సమయస్ఫూర్తితో ఆడుతూ భవిష్యత్తులో మంచి అవకాశాలు సాధించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇనుగాల ప్రణయ్ రాజ్, సింగరేణి కార్మిక విభాగం అధ్యక్షుడు అనంతుల సంపత్ బొట్టు, క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు గండు కరుణాకర్, జిల్లా నాయకుడు వైద్య లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి కోసం సిలువ మోసిన ఏసుప్రభువు

## - బిషప్ డా.సగిలి ప్రకాష్ - ఖమ్మంలో గుడ్ ఫ్రైడే సిలువ యాత్రలో పాల్గొన్న వేలాది మంది భక్తులు




(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఖమ్మం, ఏప్రిల్ 3 : ప్రపంచమంతటా శాంతి నెలకొని, సర్వ మానవాళిలో 'వసుధైక కుటుంబం' భావన వికసించాలని ఆర్‌సిఎం బిషప్ డా. సగిలి ప్రకాష్ పేర్కొన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా ఖమ్మం నగరంలో నిర్వహించిన సిలువ యాత్రను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. వైరా రోడ్డులోని నార్త్ ప్యారిస్ సెయింట్ ముజ్జకొని చర్చ్ నుంచి ప్రారంభమైన ఈ సిలువ యాత్రలో పాల్గొన్న భక్తులను ఉద్దేశించి బిషప్ మాట్లాడుతూ, మానవాళిని పాపాల నుంచి రక్షించేందుకు ఏసుప్రభువు సిలువ మోసి ఎన్నో కష్టాలు అనుభవించారని తెలిపారు. దైవ కుమారుడైనప్పటికీ క్రీస్తు ప్రభువు బాధలు భరించి, క్షమాభావంతో మానవాళి కోసం ప్రాణత్యాగం చేశారని వివరించారు. బడుగు బలహీన వర్గాలకు వెలుగునిచ్చిన లోకరక్షకుడిగా ఆయన నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిలువ యాత్రలో ప్రత్యేక వాహనంపై క్రీస్తు సిలువధారణ సన్నివేశాలను ప్రదర్శించారు. 40 రోజుల ఉపవాస దీక్ష చేసిన యువకుడు నవీన్ ఏసుప్రభు వేషధారణలో సిలువపై కనిపించగా, భటులు కొట్టే సన్నివేశాలు భావోద్వేగాన్ని రేకెత్తించాయి. మహిళా భక్తులు ఆవేదనతో కన్నీళ్లు పెట్టుకున్నారు. దాదాపు 5,000 మంది భక్తులు ఎనిమిది కిలోమీటర్ల మేర ఆధ్యాత్మిక గీతాలు, ప్రార్థనలతో నార్త్ ప్యారిస్ చర్చి నుంచి బయలుదేరి అంబేద్కర్ సెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్, ఎన్టీఆర్ సర్కిల్, కొత్త బస్టాండ్ రోడ్డు, రాపర్తి నగర్, ఓవర్ బ్రిడ్జి మార్గంగా కరుణగిరి పుణ్యక్షేత్రానికి చేరుకున్నారు. అక్కడ గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ సూరేపల్లి ఐజక్, ఫాదర్ విజయ్ కుమార్, ఫాదర్ జి. సురేష్, ఫాదర్ జ్ఞానేష్, ఫాదర్ జయరాజు, ఫాదర్ గోవా శౌరయ్య, ఫాదర్ ఏసురాజు, ఫాదర్ జోసెఫ్, ఫాదర్ రాజు, ఫాదర్ టి. ఆంటోనీతో పాటు పలువురు మతగురువులు, బ్రదర్స్, సిస్టర్స్, ఆర్‌సిఎం చర్చిల సంఘస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# పాల్వంచలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేటీఆర్, హరీష్ రావు దిష్టిబొమ్మ దహనం

## - మంత్రి పొంగులేటిపై విమర్శలు చేయడంపై ఆగ్రహం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పాల్వంచ, ఏప్రిల్ 3 : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై బీఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్, హరీష్ రావు దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్‌లో శుక్రవారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్రంలో అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడని పేర్కొన్నారు. ప్రజాసేవను ధ్యేయంగా తీసుకుని అభివృద్ధి పట్ల అంకితభావంతో పనిచేస్తున్నారని ప్రశంసించారు. రెవెన్యూ శాఖలో ఆయన అమలు చేస్తున్న సంస్కరణలు, భూసంబంధిత సమస్యల పరిష్కారంలో చూపుతున్న చొరవ అభినందనీయమని అన్నారు. ఈ ప్రజాహిత కార్యక్రమాలే కొందరిలో అసహనానికి దారితీస్తూ తప్పుడు ఆరోపణలకు కారణమవుతున్నాయని విమర్శించారు. ప్రతిపక్షాలు అభివృద్ధిని అడ్డుకోవాలనే ఉద్దేశంతో దుష్ప్రచారాలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. రాజకీయ మనుగడ కోసమే కేటీఆర్, హరీష్ రావు, బీఆర్ఎస్ నేతలు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కాల్వ భాస్కరరావు, డాక్టర్ బీ.ఎస్.రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోండం వెంకన్న గౌడ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, చింతా నాగరాజు, ఆవుల మధు, భట్టు మురళి, భట్టు లక్ష్మణ్, రాము నాయక్, కాపా శ్రీను, గుండు రవి, గిరి ప్రసాద్, కటుకూరి శేఖర్ బాబు, బ్యాంకు చారి, మస్నా శ్రీను, అశోక్, గల్లా శోభన్ బాబు, బాలూ, కట్టప్ప పాల్గొన్నారు.

# టిఎస్‌జెయు ఆదిలాబాద్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆదిలాబాద్ ఏప్రిల్ 2 : బ్యూరో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆదిలాబాద్ జిల్లా నూతన కార్యవర్గాన్ని శుక్రవారం జిల్లా కేంద్రంలో ఎన్నుకున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక టీఎన్జీవోస్ సెంట్రల్ గార్డెన్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నూతన జిల్లా కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా నియమించారు. ఇందులో యూనియన్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడిగా రాగం సుభాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గా మేడపట్ల సాయన్న, ఉపాధ్యక్షుడుగా పసుపుల స్వామి, కోశాధికారిగా అమృత్, ప్రచార కార్యదర్శి మిలింద్, గౌరవ అధ్యక్షుడిగా కదం నరేష్,సహాయ కార్యదర్శి గా అర్క సంతోష్ లను ఆయన నియమించారు. సందర్భంగా నూతన అధ్యక్ష కార్యవర్గ సభ్యులను ఆయన శాలువా పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టులు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ప్రస్తుతం ఎన్నో సంఘాలు ఉన్న జర్నలిస్టుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే టీఎస్ జె యు అందుకు భిన్నంగా ముందుకు వెళ్లిందుకే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాల నూతన కార్యవర్గాలను నియమించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా జర్నలిస్టులకు ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాకుండా ప్రైవేట్ ఆసుపత్రులలోనూ చికిత్స చేసుకునేందుకు చెల్లుబాటయే హెల్త్ కార్డులు, అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వడంతోపాటు ఇల్లు ఇల్లు స్థలాలు ఇవ్వాలని




ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఇది ప్రధాన సమస్యలుగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలియజేశారు. నూతన కార్యవర్గ సభ్యులకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు.. నూతనంగా నియమించబడిన తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షులకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. అయితే జర్నలిస్టులో ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని సానుకూలంగా స్పందించారు. ఇందులో యూనియన్ కోశాధికారి అమృత్, గౌరవ అధ్యక్షులు కదం నరేష్, సభ్యులు ఏ మురళి వార్ దీపక్, అనిల్ పవర్, శంకర్, ఏ మోహన్, చిట్యాల రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు సువర్ణవకాశం

## గిరిజన సంక్షేమాధికారి నీలిమ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)


మెదక్, ఏప్రిల్ 03 : గిరిజన నిరుద్యోగ యువతకు సువర్ణవకాశం కల్పించబడిందని గిరిజన యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ తోపాటు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ,భారత ప్రభుత్వం,న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం అమలు చేయడం జరిగిందని గిరిజన సంక్షేమ అధికారి నీలిమ తెలిపారు. గిరిజన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు శిక్షణపై గిరిజన సంక్షేమ అధికారి నీలిమ మాట్లాడుతూ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వారి సమన్వయం, కేరళ రాష్ట్రంలోని కోచి నందు గల నైపుణ్య శిక్షణాభివృద్ధి సంస్థలో మే 2026 లో ప్రారంభమయ్యే తదుపరి బ్యాచ్ కోసం తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన యువతకు 25 సీట్లు కేటాయించబడినవని, తెలంగాణ రాష్ట్రానికి చెందిన అర్హులైన గిరిజన నిరుద్యోగ యువతీ యువకుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని మెదక్ జిల్లాలోని ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను పూర్తి చేసి ఏప్రిల్ 10, 2026 లోపు సమర్పించాలన్నారు. కోర్సులకు సంబంధించిన వివరాలను వివరిస్తూ 1. ఇండస్ట్రియల్ ఎలక్ట్రిషియన్ (ఆయిల్ అండ్ గ్యాస్), 2.ఇండస్ట్రియల్ వెల్డర్ (ఆయిల్ అండ్ గ్యాస్), 3. ప్రాసెస్ ఇన్‌స్ట్రుమెంటేషన్ టెక్నీషియన్ 4. ఫిట్టర్ ఫ్యాబ్రికేషన్, 5.టెక్నీషి యన్ ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ కోర్సులుంటాయని తెలిపారు. అలాగే కోర్సు వ్యవధి 6 నెలలు (రెసిడెన్షియల్ శిక్షణ) వంటుందన్నారు. టెక్నికల్ డిప్లొమా పూర్తిచేసినవారు లేదా ఫైనల్ ఇయర్ విద్యార్థులు, ఐటిఐ ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని తెలిపారు. 25 సంవత్సరాల వయస్సు (ఎస్టీ అభ్యర్థులకు 2 సంవత్సరాల సడలింపు) వుండాలన్నారు. అలాగే ఉచిత వసతి, భోజనం, లెర్నింగ్ మెటీరియల్స్, యూనిఫామ్, సేఫ్టీ షూస్ వంటి సదుపాయాలుంటాయని తెలిపారు. శిక్షణ అనంతరం నేషనల్ కౌన్సిల్ ఫర్ వొకేషనల్ మరియు టెక్నికల్ ఎడ్యుకేషన్ ద్వారా సర్టిఫికేట్ ప్రదానం చేసి ఉపాధి అవకాశం కల్పించబడుతుందన్నారు. గిరిజన యువత ఈ సువర్ణావకాశాన్ని వినియోగించుకొని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. అభ్యర్థనలు సమర్పించేందుకు చివరి ఈ నెల 10 వరకు ఉందని, దరఖాస్తు చేసుకునుటకు ఆన్లైన్ లింక్: http://dsapponline.com/sds/form/register.php సంప్రదించాలన్నారు.



# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తా

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా
## - వినతి పత్రాన్ని అందజేసిన టీ.ఎస్.జె.యు
## - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల్ అనిల్ కుమార్ జిల్లా నాయకులు
## - అదిలాబాద్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



అదిలాబాద్ ఏప్రిల్ 2 : తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీ.ఎస్.జె.యు) జిల్లా నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సమావేశ కార్యాలయంలో కలెక్టర్ రాజర్షి షాని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్నీ అంద జేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నూతనంగా ఎన్నుకొబడిన జిల్లా అధ్యక్షుడు రాగం సుభాష్ ,ప్రధాన కార్యదర్శి మేడపట్ల సాయన్న, ఉపాధ్యక్షులు పసుపుల స్వామి లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు జర్నలిస్టు లు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఇందులో ప్రధానంగా అర్హులైన జర్నలిస్టుల అందరికీ అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయడం తోపాటు హెల్త్ కార్డులు అన్ని ప్రైవేటు ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యేవిధంగా చూడాలని, అర్హులైన జర్నలిస్టుల అందరికీ ఇల్లు,ఇంటి స్థలాలు ఇవ్వవలసిందిగా కోరారు. దీనిలో భాగంగా జర్నలిస్టులపై దాడులు జరుగుతున్న సందర్భంలో అటాక్స్ కమిటీని జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసి రక్షణ కల్పించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామని వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తాను అని బరోసా ఇచ్చారు.

# వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ

## – ఇద్దరు సబ్‌రిజిస్ట్రార్ల నుంచి అక్రమాలపై ఆరా
## – భారీగా నగదు, నగలు, అనేక డాక్యుమెంట్లు స్వాధీనం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

వరంగల్,ఏప్రిల్3 : వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా నగదు, డాక్యుమెంట్లు ఇద్దరు సబ్ రిజిస్ట్రార్ల నుంచి స్వాధీనం చేసుకున్నారు. సబ్ రిజిస్ట్రార్-1 జమాలపురం రామనరసింహరావు, రిజిస్ట్రార్-2 దేవులూరి ఆనంద్ ఫోన్లను స్వాధీనం చేసుకుని పరిశీలించారు. ఇద్దరు అధికారులు డాక్యుమెంట్ రైటర్లతో జరిపిన ఫోన్ పే పరిశీలించగా సుమారు రూ.42 లక్షలు లావాదేవీలు జరిపినట్లు గుర్తించారు. వీరి వద్ద నుంచి 70 రిజిస్ట్రేషన్ కాని డాక్యుమెంట్లను పరిశీలించారు. అదే విధంగా ఇద్దరు ఇళ్ల నుంచి రూ.24.61 లక్షల నగదును, 819.500 గ్రాముల బంగారు ఆభరణాలను, 2.600 కిలో గ్రాముల వెండి ఆభరణాలను, రూ.30 లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్లను గుర్తించారు. ఆదాయానికి మించి ఆస్తులున్నట్లు గుర్తించి ప్రభుత్వానికి పంపనున్నట్లు వెల్లడించారు. వరంగల్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అవినీతి అక్రమాలపై అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదులు అందడంతో మెరుపు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సబ్ రిజిస్ట్రార్ల అక్రమ లావాదేవీలు, అనధికారిక వ్యక్తులతో వారు సాగిస్తున్న చీకటి ఒప్పందాలు వెలుగులోకి వచ్చాయి. సబ్ రిజిస్ట్రార్లయిన జమాల్పూర్ రామ్ నర్సింహారావు, దేవులూరి ఆనంద్ తమ కార్యాలయంలో ఇద్దరు వ్యక్తులను అనధికారికంగా డాక్యుమెంట్ రైటర్లుగా నియమించుకున్నట్లు ఏసీబీ గుర్తించింది. వీరిద్దరూ డాక్యుమెంట్ రైటర్లతో కలిసి రిజిస్ట్రేషన్ల పేరుతో భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారు. కేవలం ఈ అనధికారిక రైటర్లు పంపిన పత్రాలను మాత్రమే వీరిద్దరు ప్రాధాన్యత ఇచ్చి రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు తేలింది. కార్యాలయంలో పూర్తి కాని సుమారు 70 డాక్యుమెంట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సబ్ రిజిస్ట్రార్లు, డాక్యుమెంట్ రైటర్ల మధ్య జరిగిన ఆర్థిక లావాదేవీలు వాట్సాప్ చాట్ ద్వారా బట్టబయల య్యాయి. గత ఏడాది కాలంలోనే డాక్యుమెంట్ రైటర్ల ద్వారా ఈ ఇద్దరు అధికారులు సుమారు రూ. 42 లక్షలను లంచంగా తీసుకున్నట్లు ఏసీబీ ఆధారాలు సేకరించింది. కార్యాలయంలో సోదాల అనంతరం ఏసీబీ బృందాలు ఇద్దరి నివాసాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టాయి. వీరి ఇళ్లలో లక్షలాది రూపాయల నగదుతో పాటు భారీగా అక్రమ ఆస్తులకు సంబంధించిన పత్రాలను అధికారులు కనుగొన్నారు. ఇక్కడ ఓ షాకింగ్ అంశం వెలుగులోకి వచ్చింది. ఓ అధికారి ఇంట్లో రిజిస్ట్రేషన్ చేయని 254 ప్రభుత్వ పత్రాలు లభించడం అధికారులను సైతం విస్మయానికి గురిచేసింది. ప్రభుత్వ కార్యాలయంలో ఉండాల్సిన పత్రాలు అధికారుల ఇళ్లలో ఎందుకు ఉన్నాయనే కోణంలో ఏసీబీ దర్యాప్తు చేస్తోంది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఈ ఇద్దరు అధికారులపై ఏసీబీ కేసులు నమోదు చేసింది. ప్రస్తుతం స్వాధీనం చేసుకున్న నగదు, డాక్యుమెంట్లు, డిజిటల్ ఆధారాలను పరిశీలిస్తున్నారు.

## రెండో విడత రైతుభరోసాకు రంగం సిద్ధం

మొదటిపేజీ తరువాయి

అవసరం ఉన్న ఈ పథకాన్ని, నిధుల లభ్యతను బట్టి ప్రభుత్వం మూడు విడతల్లో పూర్తి చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే ఎకరం లోపు ఉన్న రైతులకు మొదటి విడత నిధులు అందగా, ఇప్పుడు ఒకటి నుంచి ఐదు ఎకరాల వరకు సాగు భూమి ఉన్న రైతులకు ఈ నెల రెండో వారంలో నగదు జమ కానుంది. ఐదు ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న రైతులకు ఈ నెలాఖరు కల్లా వారి వాటా నిధులు అందుతాయి. ప్రస్తుతం అమలులో ఉన్న విధానం ప్రకారం, ప్రతి ఎకరాకు సాగు ఖర్చుల కోసం ప్రభుత్వం రూ. 6,000 ఆర్థిక సాయం అందిస్తోంది. నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకే ఈ నగదు బదిలీ కానుండటంతో ఎక్కడా జాప్యం లేకుండా రైతులకు మేలు జరుగుతుంది.

## బిసిలను మోసం చేసిన కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి

కృషి చేశారని తెలిపారు. గతంలో 14 రోజులకు ఒకసారి నీళ్లు రాగా బీఆర్ఎస్ హయాంలో ప్రతి రోజు నీళ్లు ఇచ్చామని వివరించారు. రోడ్లను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేమని, సాగు నీరు అందించేందుకు పూర్తి ప్రయత్నాలు చేసామని తెలిపారు. పాలమూరు ప్రాజెక్ట్ 90 శాతం పూర్తి చేశామని వెల్లడించారు. రాజకీయంగా బీసీలకు సమాన అవకాశాలు కల్పించాలని, బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ లు ఇస్తామని మోసం చేశారని తెలిపారు .విద్య,ఉద్యోగాల్లో కూడా రిసర్వేషన్ ఇవ్వడం లేదని ఆరోపించారు.

## గిరిజనుల రిజర్వేషన్లు పెంచాం

మొదటిపేజీ తరువాయి

జాతరకు రావడం సంతోషంగా ఉంది. ఈ ప్రాంతానికి రూ.8 కోట్లతో బ్రిడ్జి వేయించింది మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి. ఈ దేవాలయ అభివృద్ధికి, గిరిజనుల అభివృద్ధికి కేసీఆర్ ఎంతో చేశారు. మా తండాలో మా రాజ్యం అంటే ఎవ్వరూ పట్టించుకోలేదు. తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌ది. అన్ని రంగాల్లో కేసీఆర్ వారికి రిజర్వేషన్లు తెచ్చారు. గిరిజనులకు ఇప్పుడు కాంగ్రెస్ చేసింది గుండు సున్నా. ఎస్సీ, ఎస్టీలకు డిక్లరేషన్ ఇచ్చి వారు చేసిందేమీ లేదు. రూ.2,730 కోట్లు ఎస్టీలకు బ్జడెట్‌లో పెట్టి కేవలం రూ.50 కోట్లే ఖర్చు చేశారు. గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు.. ఒక్కరికీ ఇవ్వలేదు. పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యకు దూరం చేస్తున్నారు. ఎస్టీ కార్పొరేషన్ ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.వేల కోట్లు ఇచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కానీ, ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు కూడా ఇవ్వడం లేదని ఆక్షేపించారు. సంత్ సేవాలాల్ కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు ప్రకటించి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఎస్టీల ఓట్లు కావాలిగానీ, వాళ్ల సంక్షేమం పట్టించుకోరా?అని ప్రశ్నించారు. కేరళలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. తెలంగాణలో ఆరు గ్యారెంటీలను అమలు చేశామని బడాయి మాటలు చెబుతున్నారని విమర్శించారు. మా లంబాడీలను దగా చేశారు. సీఎం రేవంత్, ఆయన మనుమడు ఫుట్ బాల్ ఆడేందుకు డబ్బులు ఉంటాయి కానీ ఎస్టీలకు ఇచ్చేందుకు లేవా?. లగచర్లలో లంబాడీల భూములు గుంజుకుని సీఎం రేవంత్ రెడ్డి వారిని జైలులో పెట్టారు. ఇక్కడ చేసింది చాలదని కేరళకు పోయి గొప్పలు చెబుతున్నారు. ఇంట్లో ఈగల మోత అంటే కేరళపోయి పల్లకీల మోత అన్నట్లు ఉంది. కొడంగల్ నియోజకవర్గంలో ఏ గ్రామంలో రుణమాఫీ వంద శాతం జరిగిందో రేవంత్ చూపించాలని సవాల్ చేశారు. నేను కొడంగల్ వచ్చినా గ్రామసభల్లో మీ నాయకులను జనం నిలదీస్తున్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని నిర్లక్ష్యం చేశారు. ప్యాకేజ్-3లో కొంత పని మాత్రమే మిగిలి ఉంది. త్వరగా ఆ పని పూర్తి చేస్తే కేసీఆర్‌కు పేరొస్తుందని చేయల్లేదు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని పూర్తిస్థాయిలో చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. మీ నిర్లక్ష్యం వల్ల పాలమూరు ప్రజలకు అన్యాయం జరిగిందని అన్నారు.

## గ్రూప్-1 నియామకాలపై సుప్రీం తీర్పు

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం వచ్చీ రావడంతోనే నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలో నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ నియామకాలను అడ్డుకోవాలనుకున్న దుష్ట శక్తుల కుట్రలను కుతంత్రాలను ఛేదించి, రాష్ట్ర పునర్ నిర్మాణంలో తొలి గ్రూప్ -1 అధికారులుగా యువతను భాగస్వాములను చేశామని వెల్లడించారు. వారికి మరోసారి సీఎం అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వం ఆలోచనలు, సంకల్పానికి అనుగుణంగా టీజీపీఎస్సీ వ్యవస్థను ప్రక్షాళన చేసి, నిరుద్యోగ యువతకు వ్యవస్థ పట్ల విశ్వాసాన్ని పునరుద్ధరించి, అత్యంత పారదర్శకంగా ఈ నియామకాలను పూర్తి చేసిన టీజీపీఎస్సీ ఛైర్మన్, ఉద్యోగులు, సిబ్బందికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ ట్వీట్ చేశారు.

## సాండ్ మాఫియా చేతుల్లోకి ఇసుక ఆదాయం

మొదటిపేజీ తరువాయి

39 కోట్లే అని తెలిపారు. కానీ కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న సంస్కరణలతో ఇసుక ఆదాయం గణనీయంగా పెరిగిందని అన్నారు. ఒక్క సంవత్సరంలోనే రూ.886 కోట్లకు చేరిందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇసుక ధర టన్నుకు రూ.645 మాత్రమే ఉండేదని.. ప్రజలకు అందుబాటులో ఉండేదని క్రిశాంక్ తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో సాండ్ బజార్ పేరుతో ఇసుక ధరను రూ.1600కు పెంచి, అదనంగా రవాణా భారం కూడా ప్రజలపై మోపుతోందన్నారు. సర్వీస్ ఛార్జీలు టన్నుకు కాంగ్రెస్ ప్రభుత్వం ?3 నుంచి ?100కు పెంచబడినప్పటికీ, ఆదాయం మాత్రం పెరగకపోవడం అనుమానాస్పదమని పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకు మాత్రమే ఇసుక తవ్వకాలు జరగ్గా, ఇప్పుడు పర్యావరణ నిబంధనలు ఉల్లంఘించి ఉదయం 6 నుంచి రాత్రి 9 వరకు తవ్వకాలు, 24 గంటల రవాణా అనుమతించినప్పటికీ ఆదాయం రెట్టింపు కాలేదని మన్నె క్రిశాంక్ తెలిపారు. ఈ పరిస్థితి చూస్తే ఇసుక ఆదాయం సాండ్ మాఫియా చేతుల్లోకి వెళ్లిపోతుందనే అనుమానాలు బలపడుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా, ప్రస్తుత ముఖ్యమంత్రి కార్యాలయ సీపీఆర్వోగా ఉన్న గుర్రం మల్సూర్ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో టీఎస్ఎండీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేశారు. కాబట్టి, ఆయనకు వాస్తవ గణాంకాలు బాగా తెలుసని క్రిశాంక్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ విజయాలను వక్రీకరించి, తప్పుడు గణాంకాలతో ప్రజలను మోసం చేస్తోంది అనే విషయంపై సీపీఆర్వో మల్సూర్ వెంటనే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇసుక తవ్వకాల ఆదాయంపై పారదర్శకత కోసం పూర్తి వివరాలు ప్రజలకు వెల్లడించాలన్నారు. తెలంగాణ ప్రజలపై భారం మోపుతూ, వాస్తవాలను దాచిపెట్టి ప్రభుత్వాన్ని నడపడం సరికాదని హితవుపలికారు. నిజాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

## స్కూల్ ఫీజుల నియంత్రణ చట్టం చేయాలి

మొదటిపేజీ తరువాయి

చేయాలని రేవంత్ రెడ్డి పదే పదే మాట్లాడారని గుర్తుచేశారు. ఎవరెంత తిన్నారంటూ అసెంబ్లీలో చర్చ చేసుకున్నారే తప్ప ఫీజుల నియంత్రణపై మాట్లాడలేదని విమర్శించారు. ప్రత్యేక అసెంబ్లీ నిర్వహించి ఫీజు నియంత్రణ చట్టం వెంటనే తేవాలని కవిత డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు. ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ఫీజులను పెంచుతున్నాయే తప్ప టీచర్లకు మాత్రం జీతాలు పెంచరని విమర్శించారు. ప్రైవేట్ కాలేజీల్లో ఆహార నాణ్యతను ప్రభుత్వం పట్టించుకోదా అని ప్రశ్నించారు. ప్రైవేట్ పాఠశాలలు, ఆసుపత్రులను సీఎం ప్రారంభిస్తున్నారని... వాళ్ళ దోపిడిని ఎంకరేజ్ చేస్తున్నారా అంటూ నిలదీశారు. ప్రైవేట్ స్కూల్స్ దోపిడీని కంట్రోల్ చేయాలని ప్రభుత్వాన్ని కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే స్కూల్స్ ముందు ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. 'అన్ని శాఖలకు ముఖ్యమంత్రే మంత్రిగా ఉండటం మన కర్మ' అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో తనను నిజామాబాద్‌కు పరిమితం చేశారని అన్నారు. ఆంధ్రా, నార్త్ ఇండియా వాళ్ళు ఇక్కడ విద్యా సంస్థలు నెలకొల్పినా తెలంగాణ వాళ్ళకే అవకాశం ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు.అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్న స్కూల్ యాజమాన్యాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని.. అధిక ఫీజుల వసూళ్లను కట్టడి చేయాలని కోరారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాత పేరు, కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పేరు ఫ్రీ అయిందని.. ఇప్పుడు దాన్ని ఎవరైనా వాడుకోవచ్చన్నారు. ఆచార్య జయశంకర్ సిద్ధాంతాల ప్రకారమే తమ పార్టీ నడుస్తుందని చెప్పారు.

# కల్తీ మామిడి పండ్లతో జాగ్రత్త

మొదటిపేజీ తరువాయి

పొంచి ఉంటుందంటున్నారు నిపుణులు. ఈ విషయమై హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ.సజ్జనార్ ఎక్స్ వేదికగా స్పందించారు. వేసవి కాలం రాకతో మామిడి మార్కెట్‌లో సందడి చేస్తోందని సజ్జనార్ అన్నారు. అయితే.. నోరూరించే ఈ ఫలాల మాటున ప్రాణాంతకమైన విషకోరలు దాగున్నాయన్న నిజాన్ని ప్రజల మరవకూడదని హెచ్చరిస్తూ.. 'కల్తీ మామిడి పండ్లతో తస్మాత్ జాగ్రత్త!' అని ఎక్స్ వేదికగా వివరించారు. మార్కెట్లలో ఎక్కడైనా కల్తీ మామిడి పండ్లను విక్రయించినా, ఆ సమాచారం తెలిసినా వెంటనే డయల్ 100కి గానీ, హెచ్-ఫాస్ట్ ఫోన్ నంబర్ 8712661212కు కాల్ చేయాలని సజ్జనార్ సూచించారు.

## కేరళలో రేవంత్ అబద్దాల ప్రచారం

మొదటిపేజీ తరువాయి

పథకాలను అమలు చేసినట్టు చెప్పడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని మండిపడ్డారు. తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేశామని, కావాలంటే కేరళ ప్రజలు వచ్చి చూడాలని చెప్పడం విడ్డూరం ఉందని అన్నారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇది సాధారణ అబద్ధం కాదని.. ప్రజలను మోసం చేసే ప్రయత్నమని కిషన్ రెడ్డి ఆగ్రహించారు. సీఎం రేవంత్ రెడ్డివి మోసం చేసే రాజకీయాలు. గతంలో కేసీఆర్ ఎలా హామీలు ఇచ్చి అమలు చేయలేదో, ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే మార్గంలో నడుస్తున్నారు. అమలు చేయకపోయినా 'చేశామని అనుకోండి' అనే ధోరణి ప్రమాదకరం అని హెచ్చరించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పారు, ఇచ్చారా?. పెన్షన్లు రూ.2,000 నుంచి రూ.4,000 చేస్తామని, దివ్యాంగులకు రూ.3,000 నుంచి రూ.6,000 చేస్తామని చెప్పారు, అమలు చేశారా?. దళిత కుటుంబాలకు రూ.12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు.. ఇచ్చారా?. బీసీలకు రూ.లక్ష కోట్లు కేటాయిస్తామని చెప్పారు.. రెండు సంవత్సరాల పాలనలో ఒక్క ఏడాది కూడా రూ.20 వేల కోట్లు ఇవ్వలేకపోయారు. ఇవన్నీ కేరళ ప్రజలకు చెప్పగలరా?. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయకపోవడం మోసమైతే.. అమలు చేశామని చెప్పడం మరింత పెద్ద మోసం. తప్పుడు ప్రచారం, అబద్దాలు చెప్పడం ప్రజలను దగా చేయడమేనని అన్నారు. తెలంగాణలో పెళ్లయిన ఆడబిడ్డలకు తులం బంగారం ఎక్కడ?. ఉచిత ఎలక్ట్రిక్ స్కూటర్లు ఎక్కడ?. నిరుద్యోగ యువతకు 2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ?. నిరుద్యోగ భృతి ఎక్కడ?. ఈ హామీలన్నీ ఎక్కడికి పోయాయి?. ఇవన్నీ చేయకపోయినా.. గ్యారెంటీలు అమలు చేశామని కేరళంలో రేవంత్ రెడ్డి చెప్పడం ఎంత పెద్ద మోసమో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ మాటలను నమ్మకండి. ఇప్పటికే లెఫ్ట్ పార్టీలు కేరళం ప్రజలను మోసం చేశాయి. గత 10 సంవత్సరాలుగా అభివృద్ధిని అడ్డుకున్నాయి. ఇప్పుడు కాంగ్రెస్ వస్తే అవినీతి మరింత పెరుగుతుందన్నారు. రేవంత్ రెడ్డి మాటలకు కేరళంలో విలువ లేదు. ఆయన ఎందుకు అక్కడికి వెళ్లారో అందరికీ తెలుసు. తెలంగాణ నుంచి డబ్బులు పంపుతున్నారనే అనుమానాలు ప్రజల నుంచి వస్తున్నాయి. అందుకే ఆ పార్టీ నాయకులను అక్కడికి పిలుస్తున్నారు. ఉపన్యాసాలు ఇవ్వమని పిలుస్తున్నారు కానీ ఓట్లు మాత్రం పడవని అందరికీ తెలుసున్నారు. 2014కి ముందు బీఆర్ఎస్ మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం భద్రాచలం ముంపు ప్రాంతాలను అన్యాయంగా ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిందని పేర్కొన్నారు. విభజన చట్టంలో ఉన్న అంశాలు కాంగ్రెస్, యూపీఏ ప్రభుత్వ నిర్ణయాల వల్లే జరిగాయి. దీనికి బీజేపీ లేదా కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేదు. కాళేశ్వరం ప్రాజెక్టు స్కామ్ విషయంలో మేము పూర్తిస్థాయి దర్యాప్తు కోరుతున్నాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఒక మేడిగడ్డ లేదా కొన్ని పిల్లర్ల విషయంపై మాత్రమే మాట్లాడుతున్నారు. ప్రాజెక్టు మొత్తంగా సీబీఐ విచారణకు ఇవ్వాలి. ప్రస్తుతం ఈ అంశం హైకోర్టులో ఉంది. పూర్తి నిజాలు బయటకు రావాల్సి ఉందన్నారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అనేక ఆరోపణలు చేసింది. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాల కేసుల్లో ఆ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, కేసీఆర్ కుటుంబంపై కేసులు పెడతామన్నారు. జైలుకు పంపుతామని, రూ.లక్ష కోట్లు వసూలు చేస్తామని చెప్పారు. కానీ ఇప్పటివరకూ ఒక్క కేసులోనూ చర్యలు తీసుకోలేదు. మరి ఆ ఆరోపణలు ఏమయ్యాయి?, దర్యాప్తు ఎక్కడికి పోయింది?. ఇప్పుడు తమ అసమర్థతను దాచుకోవడానికి బీజేపీపై నెపం వేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన పార్టీగా బాధ్యత కాంగ్రెస్‌దే. వేరే వాళ్లపై నెట్టడం కాదు, తెలంగాణ ప్రజలకు హామీలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ.. అమలు చేయాల్సిన ప్రజాస్వామ్య బాధ్యతా ఆ ప్రభుత్వానిదే' అని కిషన్ రెడ్డి తెలిపారు.

## కాంగ్రెస్‌పై రెండేళ్లలోనే ప్రజల్లో వ్యతిరేకత

మొదటిపేజీ తరువాయి

ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనకు విసుగొచ్చిన రాష్ట్ర ప్రజలు మార్పు రావాలి.. రేవంత్ రెడ్డి పోవాలనే ఆలోచన వచ్చిందన్నారు. జగిత్యాలలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజల సంక్షేమంతో పాటు ప్రాజెక్టుల నిర్వహణ ప్రధాన అంశమని తెలిపారు. తెలంగాణకు జీవనాడి ప్రాణహిత జలాలను వాడుకోవడంలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని ఆయన తెలిపారు. అభిమానుల ఆలోచనలకు అనుగుణంగా ఏ పార్టీలో చేరాలనేదానిపై నిర్ణయం తీసుకుంటానని జీవన్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్‌ను వీడిన తర్వాత జగిత్యాలలో తొలిసారిగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేశారు. ప్రాణహిత నదీ జలాలను వినియోగించుకోకపోవడం, పునరుద్ధరించకపోవడం రేవంత్ నిర్లక్ష్య పాలనకు నిదర్శనమని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన రెండేళ్లలోనే మార్పు రావాలనే పరిస్థితి వచ్చిందన్నారు. భాజపా, బీఆర్ఎస్ నాయకులకు తనపై ఉన్న అభిమానానికి జీవన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అయితే మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు సమాచారం. త్వరలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగిత్యాలకు వెళ్లి జీవన్ రెడ్డిని ఆహ్వానించనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 13న జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఆ రోజు మంచి ముహూర్తం ఉండటంతో గులాబీ కండువా కప్పుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నెల 6న అమెరికా నుంచి తిరిగి వచ్చిన వెంటనే కేటీఆర్.. జీవన్ రెడ్డిని కలిసి పార్టీలోకి ఆహ్వానించనున్నట్లు సమాచారం. జగిత్యాల నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్‌ను బలోపేతం చేసేందుకు జీవన్ రెడ్డిని పార్టీలోకి తీసుకోవాలని కేటీఆర్ భావిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీకి, క్రియాశీల సభ్యత్వానికి జీవన్ రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేసిన ఆయన.. నిత్యం జనంలోనే ఉంటూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జగిత్యాల ప్రాంతంలో బలమైన నేతగా ఉన్న జీవన్ రెడ్డి.. గులాబీ పార్టీలో చేరితే స్థానికంగా బీఆర్ఎస్‌కు మంచి ప్రయోజనం కలుగుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

## బిఆర్ఎస్‌లో ఇంటి గొడవలు

మొదటిపేజీ తరువాయి

పరిమితమయ్యారు. ఆయన అసెంబ్లీకి కూడా రావడం లేదు. ఇలాంటి పరిస్థితిలో బిఆర్ఎస్ రోజురోజుకు దిగజారుతోందని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా బీజేపీ.. దేవుళ్ల పేరు చెప్పి ఓట్లు అడుగుతోంది. ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు.. అందుకే ఆ పార్టీని దూరం పెడుతున్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుంది. రాష్ట్రంలో 100 సీట్లు ఖాయం' అని అన్నారు. బీజేపీ కులం, మతం పేరుతో రాజకీయాం చేస్తోందని..ఆ పార్టీకి తెలంగాణలో స్థానం లేదని విమర్శించారు. రాముడేమైనా బీజేపీ జాగీరా....వాళ్ల పార్టీల సభ్యత్వం ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడా లేనట్టుగా తెలంగాణలో ప్రభుత్వ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు. సన్నబియ్యం పథకం దేశంలోనే చారిత్రాత్మకమన్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులు కాంగ్రెస్ కడుతోందన్నారు. బీఆర్ఎస్ హయాంలో నేతల జేబుల్లోకి డబ్బులు వెళ్లాయన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు స్కీం సక్సెస్‌గా నడుస్తోందన్నారు. బీజేపీ రాష్ట్రాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వట్లేదన్నారు. కేంద్రం లాభాల్లో ఉన్న సంస్థలను అమ్మేస్తోందని విమర్శించారు. 12 ఏండ్లలో కేంద్రం ప్రజలకు ఏం చేసిందో చెప్పాలని ప్రశ్నించారు మహేశ్ కుమార్ గౌడ్. ఇందిగాంధీ నుంచి రాహుల్ వరకు పేదల కోసం పనిచేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారని అన్నారు. దోచుకున్న సొత్తులో వాటాల గొడవలతో ఆ పార్టీ రోడ్డున పడిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కు 100 సీట్లు గ్యారంటీ అని ధీమా వ్యక్తం చేశారు. గ్లోబల్ సమ్మిట్ తో 5 లక్షల కోట్ల ఒప్పందాలు జరిగాయన్నారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని చెప్పారు మహేశ్ కుమార్ గౌడ్. ఈ కర్యాక్రమంలో మంత్రి వివేక్‌తో పాటు స్థానిక నేతలు పాల్గొన్నారు.


## టెక్స్‌టైల్‌రంగంలో తెలంగాణ అగ్రగామి

మొదటిపేజీ తరువాయి

అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన టెక్స్‌టైల్ రంగ ప్రముఖులకు స్వాగతం పలుకుతూ, తెలంగాణను ప్రపంచ వస్త్ర రంగ పటంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రభుత్వ దార్శనికతను పంచుకున్నారు.తెలంగాణకు వస్త్ర రంగంతో ఉన్న చారిత్రక అనుబంధాన్ని గుర్తుచేశారు. భారతదేశానికి అత్యుత్తమ వస్త్రాలను తయారు చేసిన గొప్ప చరిత్ర ఉంది. తెలంగాణ గర్వంగా చెబుతోంది.. టెక్స్‌టైల్ మన డిఎన్ఎలోనే ఉంది. నిజాం కాలంలోనే ప్రపంచ నలుమూలల నుండి వ్యాపారులు హైదరాబాద్ కు వచ్చి వస్త్రాలు, ముత్యాలు కొనుగోలు చేసేవారు అని ఆయన పేర్కొన్నారు. కేవలం పరిశ్రమగానే కాకుండా, ఇది లక్షలాది మందికి జీవనాధారమని.. పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ చీరలు, వరంగల్ దుర్రీస్ వంటివి మన సంస్కృతికి ప్రతీకలని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047' గురించి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధిపై స్పష్టమైన రోడ్ మ్యాప్‌ను వివరిస్తూ, 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను సీఎం ప్రకటించారు. ఇందులో భాగంగా 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే లక్ష్యం అని పేర్కొన్నారు. ఇంకా 2047 నాటికి తెలంగాణను దక్షిణ ఆసియాలోనే టెక్స్‌టైల్ రాజధానిగా మార్చడమే మా సంకల్పం అని అన్నారు. అలాగే వరంగల్‌లో ఏర్పాటు చేసిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ద్వారా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం పత్తి నాణ్యతకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని, పత్తి ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రగామిగా ఉందని సీఎం అన్నారు. ఈ సందర్భంగా పెట్టుబడిదారులకు ఆయన పిలుపునిస్తూ.. 'మీకు విజన్ ఉంటే, మేము మీకు సరైన భాగస్వాములం. మౌలిక సదుపాయాలు, భూమి, విద్యుత్, నీరు, వేగవంతమైన అనుమతులతో పాటు ప్రపంచ స్థాయి విధానాలను మా ప్రభుత్వం అందిస్తుంని అంటూ హామీ ఇచ్చారు. డీప్ టెక్, ఫార్మా, ఏరోస్పేస్ వంటి రంగాల్లో ఇప్పటికే ముందంజలో ఉన్న తెలంగాణ, ఇప్పుడు టెక్స్‌టైల్ ఎకోసిస్టమ్ ను మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. మరోవైపు హైదరాబాద్ ఇప్పుడు ప్రపంచ సినిమా నిర్మాణ కేంద్రంగా ఎదుగుతోందని, నెట్‌ఫ్లిక్స్ వంటి సంస్థలు ఇక్కడ స్టూడియోలను ప్రారంభించడాన్ని ఆయన ప్రస్తావించారు. టాలీవుడ్, బాలీవుడ్ మాత్రమే కాక హాలీవుడ్ కూడా హైదరాబాద్ ను కేంద్రంగా చేసుకుంటున్న తరుణంలో సినిమా రంగానికి అవసరమైన ఫ్యాషన్ ను కూడా తెలంగాణ నుంచే అందించేలా ప్రోత్సహిస్తామని చెప్పారు. అదే సమయంలో పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ 'గ్రీన్ టెక్స్‌టైల్ హబ్' లను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు.

# మట్టి మూలాల నుండి మనుగడ పోరాటం దాకా...

# తెలంగాణ అస్తిత్వంపై ఒక తాత్విక విశ్లేషణ



పిట్టల రవీందర్

తెలంగాణ అస్తిత్వం అనేది కేవలం ఒక భౌగోళిక సరిహద్దుకు సంబంధించిన అంశం కాదు; అది వేల ఏళ్ల మానవ పరిణామ క్రమంలో రాటుదేలిన ఒక విశిష్ట జీవన తత్వం. ఇది కేవలం గతాన్ని నెమరు వేసుకోవడం కాదు, వర్తమానం లోని సవాళ్లను ఎదుర్కొంటూ భవిష్యత్తును నిర్మించుకోవడానికి అవసరమైన ఒక దిశా నిర్దేశం. శాతవాహనుల కాలం నాటి స్వయం సమృద్ధి నుండి, ఆధునిక కాలపు మలిదశ ఉద్యమ ఆకాంక్షల వరకు తెలంగాణ ప్రయాణం ఒక అద్భుతమైన పోరాట గాథ.

ఈ నేపథ్యంలో, మన అస్తిత్వ మూలాలను, ఎదురైన విఘాతాలను మరియు భవిష్యత్ కర్తవ్యాలను లోతుగా విశ్లేషించుకోవాల్సిన చారిత్రక సందర్భం ఇది. తెలంగాణ విషయంలో ఈ అస్తిత్వం మట్టి నుంచి పుట్టి, పోరాటాల్లో రాటుదేలి, ఆత్మగౌరవ శిఖరంగా నిలిచింది. దక్కన్ పీఠభూమిలోని కఠినమైన నల్లరేగడి నేలలు, రాతి గుట్టలు ఇక్కడి మనుషుల మనస్తత్వాలను కూడా అంతే దృఢంగా మార్చాయి. తెలంగాణ అస్తిత్వం అనేది ఒక సామాజిక పరిణామ క్రమం.

తెలంగాణ అస్తిత్వాన్ని తాత్విక కోణంలో విశ్లేషిస్తే, అది 'సహనం' మరియు 'తిరుగుబాటు'ల అరుదైన మిశ్రమం. ఇక్కడి ప్రజలు ఎంతటి కష్టాన్నైనా ఓర్చుకుంటారు, కానీ ఆత్మగౌరవానికి భంగం కలిగితే సహించరు. తెలంగాణ అంటే గొలుసుకట్టు చెరువుల అనుబంధం, సమ్మక్క-సారలమ్మల పరాక్రమం, రజాకార్ల నెత్తురు చిందిన నేల, మరియు అభివృద్ధి కోసం పరితపించే ఆధునిక సమాజం. తెలంగాణ అస్తిత్వం అనేది నిరంతర ప్రవాహిని. అది మారుతున్న కాలానికి అనుగుణంగా తనను తాను పునర్నిర్మించు కుంటూనే, తన మూలాలను నిరంతరంగా మననం చేసుకుంటూ సాగుతున్నది.

## ప్రాచీన మూలాలు: అస్తిత్వానికి తొలి సంతకం

తెలంగాణ అస్తిత్వానికి పునాదులు క్రీస్తు పూర్వమే పడ్డాయి. కరీంనగర్ జిల్లాలోని కోటిలింగాల శాతవాహనుల తొలి రాజధానిగా విరాజిల్లిన కాలంలోనే ఇక్కడ ఒక వ్యవస్థీకృత రాజకీయ సామాజిక జీవనం మొదలైంది. రోమన్ సామ్రాజ్యంతో వాణిజ్యం సాగించిన ఈ నేల, అప్పట్లోనే ఆర్థికంగా స్వయం సమృద్ధిని సాధించింది. ఆ కాలంలో ప్రాకృతం రాజభాషగా ఉన్నప్పటికీ, సామాన్యులు మాట్లాడుకునే 'దేశి' (తెలుగు మూలాలు) భాషలోనే గుణాఢ్యుని 'బృహత్కథ' వంటి గొప్ప రచనలు ఉద్భవించాయి. అంటే, మన భాషా అస్తిత్వం మట్టి నుండే పుట్టిందని చెప్పడానికి ఇది బలమైన సాక్ష్యం. ఈ మట్టిలో ఒక విలక్షణమైన 'తత్వం' ఉంది. ఇక్కడి రైతులు కరువును ఎదుర్కోవడంలో సిద్ధహస్తులు. "దున్నేవాడిదే భూమి" అనే నినాదం ఈ మట్టి నుండే ఉద్భవించింది. ప్రకృతిని దైవంగా భావించే బతుకమ్మ, బోనాల పండుగలు ఇక్కడి మట్టి మూలాలకు ప్రతీకలు. మట్టి మీద ప్రేమ, శ్రమ మీద గౌరవం తెలంగాణ అస్తిత్వానికి మొదటి పునాది రాళ్లు.

తెలంగాణ భౌగోళిక అస్తిత్వానికి 'సాగునీటి' రూపురేఖలు దిద్దింది కాకతీయులే. మెట్ట భూములను సస్యశ్యామలం చేసేందుకు వారు నిర్మించిన రామప్ప, పాకాల, లఖ్నవరం వంటి గొలుసుకట్టు చెరువుల వ్యవస్థ ప్రపంచానికే ఒక పాఠం. ఇది కేవలం ఇంజనీరింగ్ అద్భుతం కాదు, వ్యవసాయాన్ని ఒక సామాజిక సంస్కృతిగా మార్చిన ప్రక్రియ. గొలుసుకట్టు చెరువులు కేవలం నీటి వనరులు మాత్రమే కావు; అవి తెలంగాణ సామాజిక ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. రామప్ప శిల్పకళా చాతుర్యం, వరంగల్ కోట గోడలు తెలంగాణ ఆత్మగౌరవానికి, స్వయంపాలన అనే భావనకు నిలువెత్తు సాక్ష్యాలు.

## సమ్మిళిత సంస్కృతి: గంగా-జమునా తహజీబ్

కుతుబ్ షాహీల పాలనలో తెలంగాణ ఒక విలక్షణమైన సమ్మిళిత సంస్కృతిని సంతరించుకుంది. ఇబ్రహీం కుతుబ్ షా (మల్కిభరాముడు) తెలుగు కవులను ఆదరించడం, ఉర్దూ మరియు తెలుగు భాషల సమ్మేళనంతో 'దక్కనీ' సంస్కృతి ఆవిర్భవించడం ఇక్కడి విశేషం. ఇది మత సామరస్యానికి ఒక ఉదాహరణగా నిలిచింది. తెలంగాణ చరిత్రలో కుతుబ్ షాహీలు, అసఫ్ జాహీల కాలం ఒక ప్రత్యేకమైన మలుపు. ఇక్కడ ఒకవైపు దేశీ సంస్కృతి, మరోవైపు పర్షియన్-ఇస్లామిక్ సంస్కృతుల కలయిక జరిగింది. దీనినే మనం 'గంగా-జమునా తెహజీబ్' అని పిలుచుకుంటాం. ఈ సాంస్కృతిక సమ్మేళనం వెనుక ఒక అస్తిత్వ ఘర్షణ కూడా దాగి ఉంది. నిజాం పాలనలో ఉర్దూ అధికార భాషగా చలామణి కావడంతో, స్థానిక తెలుగు భాష (తెలంగాణ మాండలికం) అణచివేతకు గురైంది. ఈ అణచివేతే తెలంగాణ మేధావుల్లో 'మనదైన భాష, మనదైన గుర్తింపు' అనే ఆలోచనకు బీజం వేసింది.

ఆ తదుపరి ఆసఫ్ జాహీల కాలంలో హైదరాబాద్ ఒక భౌగోళిక యూనిట్గా స్థిరపడింది. రైల్వేలు, ఉస్మానియా విశ్వవిద్యాలయం, నిజాం సాగర్ వంటి ప్రాజెక్టులతో ఆధునికీకరణ వైపు అడుగులు పడినా, మరోవైపు భూస్వామ్య అణచివేత (దొరల గడీలు) కూడా కొనసాగింది. ఈ వైరుధ్యమే తెలంగాణలో ప్రశ్నించే తత్వాన్ని మరింత పదును పెట్టింది. 1919లో వచ్చిన 'ముల్కీ ఫర్మానా' ద్వారా "స్థానికులకే ఉద్యోగాలు" అనే నినాదం పుట్టడం, నేటి తెలంగాణ ఉద్యమాలకు తొలి బీజం వేసింది.

## భౌగోళిక స్థితిగతులు: పోరాట పటిమకు ప్రేరణ

తెలంగాణ అస్తిత్వం కేవలం చరిత్రలో లేదు, అది ఇక్కడి నేల స్వభావంలో ఉంది. దక్కన్ పీఠభూమిలోని కఠినమైన రాతి నేలలు ఇక్కడి మనుషులను శ్రమజీవులుగా మార్చాయి. కృష్ణా, గోదావరి నదులు దిగువన ప్రవహించడం వల్ల, తెలంగాణ రైతు ఎప్పుడూ ఆకాశం వైపు చూడటం లేదా గట్టి రాతిని తవ్వి బావులను నిర్మించుకోవడం నేర్చుకున్నాడు. ఈ 'మెట్ట సాగు' పద్ధతి ఇక్కడి ప్రజలలో ఓర్పును, ఎంతటి కష్టాన్నైనా ఎదిరించే మొండితనాన్ని నూరిపోసింది. నీటి లభ్యత తక్కువగా ఉండటం వల్ల చిరుధాన్యాల సాగు పెరిగింది, ఇది శారీరక, మానసిక దృఢత్వానికి కారణమైంది. ఇక్కడి పండుగలు కూడా ప్రకృతికి అత్యంత దగ్గరగా ఉంటాయి. నదీ జలాలు అందని చోట చెరువులే జీవనాధారమయ్యాయి కాబట్టి, 'బతుకమ్మ' వంటి పండుగలు నీటిని, ప్రకృతిని పూజించేవిగా రూపుదిద్దుకున్నాయి. చెరువు నిండటం అనేది తెలంగాణ పల్లెలో ఒక పండుగ కాదు, అది ఒక జీవన ఉత్సవం. ఈ కాయకష్టం, ప్రకృతితో అనుబంధమే తెలంగాణ మనిషిని స్వతంత్ర భావజాలం వైపు నడిపించాయి. తెలంగాణ అస్తిత్వ ప్రయాణంలో 'సాయిధ పోరాటం' ఒక అద్వితీయ ఘట్టం. వెట్టిచాకిరి, దొరల గడీల అహంకారం, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సాగిన ఈ పోరాటం ప్రపంచ చరిత్రలోనే అరుదైనది. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య వంటి సామాన్యులు ఆయుధాలు పట్టింది కేవలం భూమి కోసం మాత్రమే కాదు, తమ అస్తిత్వం మరియు ఆత్మగౌరవం కోసం. "నా లాఠీకి రెండు వైపులా పదునే" అని గర్జించిన కాళోజీ నారాయణరావు వంటి కవులు ఈ పోరాటాలకు తాత్విక బలాన్ని ఇచ్చారు.

## మలిదశ ఉద్యమం: భావజాల విప్లవం

1948లో హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్లో విలీనమైనప్పటికీ, తెలంగాణ అస్తిత్వ సమస్య తీరలేదు. 1956లో ఆంధ్రప్రదేశ్గా భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు జరిగింది. భాష ఒక్కటే అయినప్పటికీ, భౌగోళిక, ఆర్థిక, సాంస్కృతిక వైవిధ్యాలను పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల తెలంగాణ ప్రజలు 'ద్వితీయ శ్రేణి పౌరులుగా' మిగిలిపోవాల్సి వచ్చింది. ఇక్కడే తెలంగాణ మనుగడ పోరాటం రెండో దశ ప్రారంభమైంది.

తెలంగాణ అస్తిత్వంపై జరిగిన అతిపెద్ద దాడి 'భాష' పరంగా జరిగింది. సినిమాల్లో తెలంగాణ భాషను హాస్యానికి, విలనీకి పరిమితం చేయడం, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ వీరుల చరిత్రను విస్మరించడం వంటివి ప్రజల్లో ఒక రకమైన 'అభద్రతా భావాన్ని' కలిగించాయి. మన భాషను మనం మాట్లాడుకోవడానికి సిగ్గుపడే పరిస్థితిని కల్పించడం అనేది ఒక జాతి అస్తిత్వాన్ని చంపేయడమే. ఈ అవమానాల నుండే "తెలంగాణ మాండలికం ఒక భాష కాదు, అది ఒక సంస్కృతి" అనే నినాదం బలంగా వినిపించింది. జయశంకర్ సార్ వంటి మేధావులు ఈ వివక్షను గణాంకాలతో సహా నిరూపించి, ప్రజల్లో చైతన్యాన్ని రగిలించారు. 2001లో ప్రారంభమైన మలిదశ ఉద్యమం కేవలం రాజకీయ ఉద్యమం కాదు, అది ఒక సామాజిక-సాంస్కృతిక పునరుజ్జీవనం. వంటా-వార్పు, సకల జనుల సమ్మె, సాగర హారం వంటి కార్యక్రమాలు తెలంగాణ ప్రజల ఐక్యతను చాటిచెప్పాయి. ఈ ఉద్యమంలో కవులు, కళాకారులు కీలక పాత్ర పోషించారు. "తెలంగాణ రావడం అంటే కేవలం భౌగోళిక విభజన కాదు, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం పునరుద్ధరించుకోవడం" అనే తాత్వికత ఈ ఉద్యమం వెనుక ఉంది.

## స్వయం పాలనలో దశాబ్ది కాలపు ప్రయాణం

రాష్ట్రం ఏర్పడిన గడచిన 12 ఏళ్ల (2014-2026) అనుభవాలను విశ్లేషిస్తే, తెలంగాణ అస్తిత్వ ప్రయాణం ఇప్పుడు మనుగడ కోసం సాగించే పోరాటం నుండి పునర్నిర్మాణం వైపు మళ్ళింది. గతంలో తెలంగాణ భాషను, యాసను తక్కువ చేసి చూపిన చోటే, నేడు మన సాహిత్యం మరియు కళారంగం ఒక గొప్ప పునరుజ్జీవనాన్ని చూస్తున్నాయి. రామప్ప దేవాలయానికి యునెస్కో ప్రపంచ వారసత్వ గుర్తింపు రావడం మన ప్రాచీన శిల్పకళా అస్తిత్వానికి దక్కిన అంతర్జాతీయ గౌరవంగా భావించాలి. సినిమాల్లోనూ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. గతంలో తెలంగాణ భాషను అవహేళన చేసిన పరిశ్రమలోనే, నేడు మన మట్టి కథలను, మన పల్లెటూరి చుట్టరికాన్ని ప్రతిబింబించే ('బలగం') చిత్రాలు ఘనవిజయం సాధిస్తున్నాయి. మన మాండలికం ఇప్పుడు కేవలం ఒక యాస కాదు, అది ఒక గర్వకారణమైన అస్తిత్వ చిహ్నంగా రూపాంతరం చెందింది. సామాజిక న్యాయం విషయంలో కూడా తెలంగాణ ఒక స్పష్టమైన తాత్వికతను అవలంబిస్తోంది. అస్తిత్వ పోరాటంలో అగ్రభాగాన నిలిచిన దళితులు, బహుజనులు, మైనారిటీల జీవితాల్లో మార్పు రానంతవరకు రాష్ట్ర సాధనకు పరిపూర్ణత ఉండదు. గత దశాబ్ద కాలంలో దళిత బంధు వంటి పథకాలు మరియు కుల వృత్తులకు ఇస్తున్న ప్రోత్సాహం ద్వారా అట్టడుగు వర్గాల ఆర్థిక స్వావలంబన కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే సామాజిక న్యాయం అంటే కేవలం సంక్షేమ పథకాలు మాత్రమే కావు, అది నిర్ణయాధికారంలోనూ, వనరుల పంపిణీలోనూ అందరికీ సమాన వాటా దక్కడం. ఈ దిశగా జరుగుతున్న ప్రయాణం తెలంగాణ అస్తిత్వానికి ఒక నైతిక బలాన్ని ఇస్తోంది.

## తెలంగాణ అస్తిత్వం - స్వయంపాలనలో సవాళ్లు

తెలంగాణ అభివృద్ధి నేడు ఒక ద్వంద్వ సవాళ్లను ఎదుర్కొంటోంది. ఒకవైపు హైదరాబాద్ అంతర్జాతీయ ఐటీ పటంలో అగ్రస్థానంలో నిలుస్తుండగా, మరోవైపు గ్రామీణ ప్రాంతాల స్వయం సమృద్ధిని కాపాడుకోవాల్సిన అవసరం పెరిగింది. మిషన్ కాకతీయ వంటి పథకాలు పల్లె అస్తిత్వానికి ఊరటనిచ్చినా, వేగవంతమైన నగరీకరణ పల్లెలకు భారంగా మారుతోంది. నిజమైన అస్తిత్వం అంటే కేవలం కాంక్రీటు కట్టడాలు కావు; అభివృద్ధి ఫలాలు ప్రతి గడపకూ చేరినప్పుడే మనుగడ పోరాటానికి సార్థకత లభిస్తుంది. అయితే, పన్నెండేళ్ల స్వయంపాలన తర్వాత 'విముక్తి' ఫలాలు అందరికీ సమానంగా అందాయా? లేదా కొత్త రూపాల్లో అణచివేత మొదలైందా? అనే ప్రశ్న నేడు అనివార్యమైంది. ఏ రాష్ట్రమైనా భౌతిక నిర్మాణాలతోనే ఆగిపోతే అది కేవలం 'రాజ్యం' అవుతుంది తప్ప 'ప్రజల ఆకాంక్ష' కాలేదు.

ప్రపంచీకరణ ప్రభావం తెలంగాణ అస్తిత్వ రాజకీయాలను ఒక రకమైన 'వ్యాపారీకరణ' వైపు నెట్టివేసింది. హైదరాబాద్ చుట్టూ కేంద్రీకృతమైన రియల్ ఎస్టేట్ రాజకీయాలు మట్టిని కేవలం ఒక 'వస్తువు'గా మార్చేశాయి తప్ప, ఆ మట్టిపై హక్కు ఉన్న సామాన్యుడి అస్తిత్వాన్ని గుర్తించలేకపోయాయి. స్వీయ అస్తిత్వ నినాదాలు ఎన్నికల జిమ్మిక్కులుగా మారి, ప్రజల భావోద్వేగాలను ఓట్లుగా మార్చుకునే క్రమంలో ఉద్యమ కాలపు అసలైన తాత్వికత అపహాస్యానికి గురైంది. 'గ్లోబల్ సిటీ' ముసుగులో స్థానిక సంస్కృతి కనుమరుగవుతూ, ఒక రకమైన 'కార్పొరేట్ అస్తిత్వం' బలపడుతోంది. దీనికి తోడు, పాలనలో ప్రజల భాగస్వామ్యం లోపించి, అధికారం కేవలం కొన్నిసామాజికవర్గాల చేతుల్లోనే కేంద్రీకృతమైందనే విమర్శ బలంగా ఉంది. నిర్ణయాధికారంలో సామాన్యుడి గొంతు వినిపించకపోవడం ఉద్యమ స్ఫూర్తికి విరుద్ధంగా పరిణమించాయి.

తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలర్పించిన ఉద్యమకారులకు, మేధావులకు తగిన గుర్తింపు లభించకపోవడం మరో విషాదం. అధికారం కోసం ఇతర పార్టీల నుండి వచ్చిన వారికి పెద్దపీట వేయడం వల్ల అసలైన అస్తిత్వ శక్తులు నైరాశ్యంలోకి జారిపోయాయి. 'నీళ్లు, నిధులు, నియామకాలు' అనే లక్ష్యం పూర్తిస్థాయిలో నెరవేరలేదు. భారీ ప్రాజెక్టుల వ్యయం, భూసేకరణ బాధలు రైతులను వేధిస్తుండగా, నియామకాల విషయంలో యువత ఎదుర్కొంటున్న నిరాశ లోతైన అసంతృప్తికి దారితీసింది. వనరుల పంపిణీలో ప్రాంతీయ అసమానతలు తొలగిపోవాల్సింది పోయి, కొత్తగా ఆర్థిక అసమానతలు పెరిగాయి. అధికారం, వనరులు కేవలం కొన్ని శక్తుల చేతుల్లోనే ఉండిపోవడం వల్ల తెలంగాణ అస్తిత్వం మళ్లీ ప్రమాదంలో పడిందనే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా గడచిన పన్నెండు సంవత్సరాలలో పాత ఆధిపత్య శక్తులు, భూస్వామ్య ధోరణులు మళ్లీ పాలనా యంత్రాంగంలోనో, ఆర్థిక సామ్రాజ్యాల్లోనో కీలకంగా మారడం ఆందోళనకరం. ఎవరికి వ్యతిరేకంగా అయితే మనం పోరాడామో, అవే శక్తులు మళ్లీ విజృంభించడం ఆత్మగౌరవానికి దెబ్బ. విద్య, వైద్య రంగాలు విపరీతంగా ప్రైవేటీకరించబడటం వల్ల సామాన్యుడు తన అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి నిరంతరం పోరాడాల్సి వస్తోంది. ప్రభుత్వ విద్యాలయాల నిర్వీర్యం, కార్పొరేట్ ఆసుపత్రుల దోపిడీ సామాజిక అస్తిత్వానికి పెద్ద సవాళ్లుగా మారాయి. తెలంగాణ అస్తిత్వం అనేది కేవలం గతాన్ని స్మరించుకునే భావోద్వేగం కాదు; అది వర్తమాన వైరుధ్యాలను ఎప్పటికప్పుడు ప్రశ్నించే ఒక సజీవ చైతన్యం. శాతవాహనుల స్వయం సమృద్ధి నుండి కాకతీయుల చెరువుల వ్యవస్థ దాకా, నిజాం వ్యతిరేక సాయుధ పోరాటం నుండి మలిదశ ఉద్యమ ఆకాంక్షల దాకా సాగిన ఈ సుదీర్ఘ ప్రయాణం మనకు నేర్పిన పాఠం ఒక్కటే... ప్రజల భాగస్వామ్యం లేని పాలన ఏనాటికైనా అస్తిత్వ సంక్షోభానికే దారితీస్తుంది. భౌతిక ప్రాజెక్టులు, ఐటీ సౌధాలు రాష్ట్రానికి దేహం అయితే, సామాజిక న్యాయం మరియు ప్రజాస్వామిక విలువలనేవి దాని ఆత్మ. నేడు ప్రపంచీకరణ ముసుగులో అస్తిత్వ రాజకీయాలు వ్యాపారీకరణకు గురవుతున్న వేళ, ఆధిపత్య శక్తులు మళ్లీ కొత్త రూపాల్లో విజృంభిస్తున్న తరుణంలో, మనం సాధించుకున్న 'విముక్తి' ఆశయాలు దారి తప్పకుండా చూసుకోవాల్సిన చారిత్రక బాధ్యత మనపై ఉంది. నియామకాల కోసం నిరీక్షిస్తున్న యువత కళ్లలో మెరిసే ఆశ, మట్టిని నమ్ముకున్న సామాన్యుడి ఆత్మగౌరవం, మరియు ఉద్యమకారుల త్యాగాలకు దక్కే సముచిత గౌరవమే ఈ రాష్ట్ర ఉనికికి అసలైన సార్థకత. తెలంగాణ అస్తిత్వం మళ్ళీ ఆధిపత్యశక్తుల నీడలోకి వెళ్ళకుండా, సామాన్యుడి గొంతుకగా విలసిల్లినప్పుడే 'మనుగడ పోరాటం' నుండి 'మహోన్నత నిర్మాణం' వైపు మన అడుగులు పడతాయి. మట్టి మూలాలను మర్చిపోకుండా, మారుతున్న కాలం విసిరే సవాళ్లను ఎదుర్కోవడమే నేటి తెలంగాణ అస్తిత్వానికి అసలైన తాత్విక బలం.

# యుఎస్ అటార్నీ జనరల్ పామ్ బోండీపై వేటు

### ఎప్‌స్టీన్ వ్యవహారంలో సరిగా వ్యవహరించలేదన్న ఆరోపణ

(ప్రజాలక్ష్యం న్యూస్ బ్యూరో)

వాషింగ్టన్, ఏప్రిల్ 3 :యుఎస్ అటార్నీ జనరల్ పామ్ బోండీని ఆ పదవి నుండి ట్రంప్ యంత్రాంగం గురువారం తొలగించినట్లు వైట్‌హౌస్ తెలిపింది. అంతర్జాతీయంగా వివాదాస్పదమైన లైంగిక నేరగాడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌కు సంబందించిన దర్యాప్తు పత్రాల నిర్వహణ సహా పలు అంశాలపై ట్రంప్ అసహనం వ్యక్తం చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ముఖ్యంగా తాను దర్యాప్తు ఎదుర్కోవాలని కోరుకున్న విమర్శకులు, ప్రత్యర్థులపై అభియోగాలు మోపడంలో బోండీ తగిన విధంగా వ్యవహరించకపోవడం ట్రంప్‌ను తీవ్ర అసహనానికి గురిచేసినట్లు తెలిపాయి.

పామ్ బోండీ పదవి నుండి తొలగింపబడిన రెండవ సీనియర్ అధికారి. మార్చి5న హోంల్యాండ్ సెక్యూరిటీ కార్యదర్శి క్రిస్టీ నోమ్‌ను ట్రంప్ పదవి నుండి తొలగించిన సంగతి తెలిసిందే. ఆ శాఖ నిర్వహణ తీరుపైనా, ట్రంప్ వలసవిధాన అజెండాపై వచ్చిన తీవ్ర విమర్శలతో క్రిస్టీ నోమ్‌ను పదవి నుండి తొలగించారు. యుఎస్ అటార్నీ జనరల్‌గా బోండీ తన పదవీ కాలంలో ట్రంప్ అజెండాకు గట్టి మద్దతుదారుగా నిలిచారు. న్యాయశాఖ తన దర్యాప్తులో వైట్‌హౌస్ నుండి స్వతంత్రంగా వ్యవహరించే సుదీర్ఘ సాంప్రదాయాన్ని ఇది నాశనం చేసింది. ట్రంప్ మిత్రులు, కొంతమంది రిపబ్లికన్ చట్టసభ్యులు సహా ఎప్‌స్టీన్ ఫైల్స్‌పై వచ్చిన విమర్శలు ఆమెను చుట్టుముట్టాయి. పలు రాజకీయ శక్తులు, కార్పోరేట్ అధిపతులు, ఆర్థిక సంస్థలు, పలుకుబడి కలిగిన వ్యక్తులు, కుబేరులతో ఎప్‌స్టీన్ సంబంధాలను అమెరికా న్యాయవ్యవస్థ డోజ్ జరిపిన దర్యాప్తు రికార్డులు వెల్లడికాకుండా అడ్డుకున్నారని, దుర్వినియోగం చేశారని ఆమెపై ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో ఈ అంశం ట్రంప్‌కు రాజకీయంగా తలనొప్పులు సృష్టించడంతో పాటు దశాబ్దాల క్రితం ముగిసిపోయిందని ఆయన ప్రకటించిన ఎప్‌స్టీన్‌తో సంబంధంపై తిరిగి నిశిత దర్యాప్తు చేపట్టేలా చేసింది. అయితే ఆమె తొలగింపు న్యాయశాఖలో భారీ మార్పులకు దారితీయవచ్చని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ట్రంప్‌ను లక్ష్యంగా చేసుకున్న వారిపై డోజ్‌ను ప్రయోగించే దిశగా నూతన యత్నాలు చేపట్టవచ్చని పేర్కొన్నారు.

# మరోమారు నోరు పారేసుకున్న ఖవాజా - భారత్ దాడులు చేస్తే బుద్ధి చెబుతామని హెచ్చరిక

(ప్రజాలక్ష్యం న్యూస్ బ్యూరో)

ఇస్లామాబాద్, ఏప్రిల్ 3 :పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మరోసారి భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. పహల్గాం దాడి జరిగి ఏడాది కావస్తున్న నేపథ్యంలో భారత్ తమపై బెదిరింపులకు పాల్పడు తోందని ఆరోపించారు. ఇవన్నీ చూస్తుంటే వారు తమపై దాడులకు ప్రణాళికలు రచిస్తూ..రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నట్లు అనిపిస్తోందన్నారు. మరోసారి తమతో ఘర్షణకు దిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. తమపై జరిగే దాడులను వేగవంతమైన, ప్రణాళికాబద్ధమైన ప్రతిస్పందనతో తిప్పికొడతామన్నారు. ఇరాన్ యుద్ధాన్ని అవకాశంగా తీసుకొని పొరుగుదేశం ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని ఇటీవల కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ పాక్‌ను హెచ్చరించారు. ఉరి సెక్టార్ దాడి తర్వాత జరిపిన సర్జికల్ స్ట్రైక్స్, పుల్వామా తర్వాత వైమానిక దాడులు, పహల్గాం దాడుల అనంతరం ఆపరేషన్ సిందూర్‌లను గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఖవాజా ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

# కువైట్ చమురుశుద్ధి కర్మాగారంపై దాడి

### - డ్రోన్లతో విరుచుకు పడ్డ ఇరాన్
### - పెద్ద ఎత్తున మంటలు చెలరేగినట్లు కువైట్ ప్రకటన

(ప్రజాలక్ష్యం న్యూస్ బ్యూరో)

కువైట్ సిటీ, ఏప్రిల్ 3 : పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. శుక్రవారం కువైట్ లోని ప్రధాన చమురుశుద్ధి కర్మాగారం మీనా అల్-అహ్మదిపై ఇరాన్ డ్రోన్లతో విరుచుకుపడింది. దీంతో ఆ ప్రాంతంలో భారీఎత్తున మంటలు చెలరేగినట్లు కువైట్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రకటించింది. మంటలు అదుపు చేయడానికి అగ్నిమాపక సిబ్బంది కృషి చేస్తున్నారని పేర్కొంది. ఈ దాడిలో ఎటువంటి ప్రాణనష్టం సంభవించలేదని తెలిపింది. ప్రపంచంలోని అతిపెద్ద చమురు శుద్ధి కర్మాగారాల్లో మీనా అల్-అహ్మది ఒకటి. కువైట్ చమురు ఉత్పత్తికి ఇది చాలా కీలకం. మీనా అల్-అహ్మది కర్మాగారం నుంచి రోజుకు 3,46,000 బ్యారెళ్ల చమురును ఉత్పత్తి చేస్తారు. దాదాపు లక్షల బ్యారెళ్ల మేర డీజిల్, ఇతర శుద్ధి చేసిన ఇంధనాలను ఆసియా, యూరప్‌లోని మార్కెట్లకు ఎగుమతి చేస్తూ.. ప్రభుత్వానికి కీలకమైన ఆదాయ వనరుగా నిలుస్తోంది. ఈ కర్మాగారం లేకపోతే అక్కడ ఉత్పత్తి అయ్యే చమురును శుద్ధి చేయలేక బావులను మూసివేయాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. ఇక్కడినుంచి భారత్‌తో సహా ఇతర ప్రపంచదేశాలు చమురు దిగుమతి చేసుకుంటాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రస్తుతం భారత్.. కువైట్ నుంచి చమురు దిగుమతులు నిలిపివేసింది. జాతీయ ఆయిల్ కంపెనీపై డ్రోన్ దాడి జరిగినట్లు కువైట్ న్యూస్ ఏజన్సీ శుక్రవారం పేర్కొంది. దీంతో పలు యూనిట్లలో మంటలు చెలరేగాయని తెలిపింది. ఉదయం మినా అల్-అహ్మదీ రిఫైనరీ లక్ష్యంగా డ్రోన్ దాడి జరిగిందని కువైట్ పెట్రోలియం కార్పోరేషన్ (కెపిసి) మీడియాకు తెలిపింది. ఫలితంగా పలు యూనిట్లలో మంటలు చెలరేగాయని, అత్యవసర బృందాలు సహాయక చర్యలు చేపడుతున్నాయని పేర్కొంది. గల్ఫ్ భూభాగంపైకి ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్‌లను వైమానిక రక్షణవ్యవస్థ సమర్థవంతంగా అడ్డుకుంటుందని కువైట్ సైన్యం ఒక ప్రకటనలో తెలిపింది. దేశవ్యాప్తంగా సైరన్‌లు మోగుతున్నాయని బహ్రెయిన్ అంతర్గత మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేసింది. మరిన్ని వివరాలు వెల్లడించేందుకు నిరాకరించింది.

Printed, Published and Owned by **KORUKANTI MANIDEEP PATEL,** Printed at SRI BALAJI PRINTING PRESS, H.No. 4-4-/85, Thilak Road, Karimnagar, Telangana - 505001 and Published at H.No.2-6-242, Ist Floor, Bus stand to Wesly Church Road, Mukarampura, Karimnagar, Karimnagar (Dist.), Telangana-505001, Editor: **GOLI SAMMI REDDY.** RNI.No.TELTEL/2010/35941. Cell: 9394322782, email: prajalakshyam@gmail.com